విశ్వవిద్యాలయాల్లో

తెలుగు పరిశోధన

పరిశోధకులకు,
పర్యవేక్షకులకు కరదీపిక



విశ్వవిద్యాలయాల్లో

తెలుగు పరిశోధన

పరిశోధకులకు, పర్యవేక్షకులకు కరదీపిక

డా॥ వెలుదండ నిత్యానందరావు

VISWA VIDYALAYALLO TELUGU PARISODHANA

(Research in Telugu - A Subjective Classified bibliography)

Compiled by **DR. V. NITHYANANDA RAO**
Lecturer Dept of Telugu
Nizam College Basheerbagh Hyderabad - 1

011.294827
వి ని ప్ర

First Published 1987

Revised Edition 1998

Price : **125/-**

For Copies and Correspondence :
Smt. V. Geeta Rani
Plot. No. 34,
Virat Nagar, Champapet,
Hyderabad - 500 060
Ph : 4026036

Type Setting
Sai Graphics
204 Kubera Towers,
Narayanaguda, Hyderabad-29.
Ph : 3221260

Printed at :
Padma Sri Graphics
Gandhi Nagar,
Hyderabad.

C.12516

AC No. 787

Published with the Financial Assistance of PS Telugu University Hyd

It is included in 29th Supplement (A) list of Telugu Books for compulsory purchasing to Libraries vide R C No. 1-E/88 31-1-1993 2433/S 3 000/3

నివేదన

1986-1987

అవి ఎం. ఏ. అయిపోయిన తొలిరోజులు. విజృంభించి పత్రికల్లో వ్యాసాలు రాస్తున్న దశ. ఎం.ఫిల్‌లో చేరాలి. ఎవరూ చేయని అంశంమీద పరిశోధన చేయాలని తపన పడుతున్న కాలంలో అనలు పరిశోధన చేసిన అంశాల జాబితా అంటూ ఒకటి ఉంటే చేయని అంశాలు స్ఫురిస్తాయన్న విచికిత్స విశ్వవిద్యాలయాల్లో తెలుగుపరిశోధన రచనకు దారి తీసింది. ఆచార్య జే.వి.సుబ్రహ్మణ్యంగారి సంపాదకత్వంలో వచ్చిన ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ రజతోత్సవ సంచికలోని సమాచారంతో, ఇతర విశ్వవిద్యాలయోపన్యాసకులు వాత్సల్యంతో అందించిన వివరాలతో 1136 సిద్ధాంత గ్రంథాల విషయానుగుణ సూచికను తెలువరించాను. ఆచార్య ఎం.కులశేఖరరావుగారు ఆశీర్వదించారు. ఆచార్య ఎన్.గోపి గారు సహకరించారు. ఇతర అధ్యాపకులు, సాహితీ వేత్తలు హర్షించారు. ఈ ప్రయత్నం అన్ని విశ్వవిద్యాలయాల్లోను నాకు మంచి గుర్తింపును తెచ్చిపెట్టింది. పరిశోధక విద్యార్థులకు నా పేరును సుపరిచితం చేసింది. పిహెచ్.డి., ఎం.ఫిల్., ప్రవేశ సమయంలో నా పుస్తకాన్ని తెప్పేయకుండా ఉండలేని స్థితి కల్పించింది. ప్రచురించిన ప్రతులన్నీ ఆరు నెలల్లోనే ఖర్చయిపోయాయి.

ఈ మధ్యలో నా ఎం.ఫిల్ చంద్రరేఖావిలాసం - తొలి వికట ప్రబంధం 1990లో నా డాక్టరేట్ గ్రంథం తెలుగుసాహిత్యంలో పేరడీ 1994లో ముద్రితమయ్యాయి. అధ్యాపకవృత్తి నేను చదువుకొన్న చోటనే ఉపన్యాసకునిగాకూడా నియమింపబడడంతో తెలుగుపరిశోధనకు నాకు వృత్తిపరమైన సంబంధమేర్పడింది. ఎందరో పెద్దలు, మిత్రులు కలిసినప్పుడల్లా పరిపర్తిత ప్రచురణను తెలువరించమని కోరడం, పోరడం మొదలుపెట్టారు. దాంతో ఒక సంవత్సరంగా విషయసేకరణ మొదలుపెట్టి ఇప్పటికి ముగించాను.

అయితే విషయసేకరణలో చాలా ఇబ్బంది పడ్డాను. నా ఉత్సాహానికి తగినంత వేగంగా ప్రతిస్పందన కొందరిలో రాలేదు. చాలా విశ్వవిద్యాలయాల్లో నూటికి మూడుశాతం అచ్చితమైన పరిశోధనల పట్టిక అందుబాటులో లేకపోవడం విచిత్రం అనిపించే వాస్తవం. 'మీ యూనివర్సిటీలో ఇవి వచ్చాయి చూసుకోండి-' అని కొన్ని అంశాలను నేనే కొందరికి తెలిపిన అనుభవంకూడా కల్గింది. అయినా అందరూ ఆప్యాయంతో సహకరించకపోతే ఈ పని పూర్తయ్యేదికాదు. ఒక్క హైదరాబాదు కేంద్రీయ విశ్వవిద్యాలయం వారుమాత్రం తమ శాఖలో

జరిగిన 'పరిశోధన'లను సూచిస్తూ ఒక చిరుపొత్తాన్ని ప్రచురించి అందుబాటులోకి తెచ్చారు. మిగిలిన విశ్వవిద్యాలయాల వారు కూడా తమ శాఖల్లో జరిగిన పరిశోధనల వివరాలను కాలక్రమంలో ఒక బుక్‌లెట్‌గా ప్రచురిస్తే పరిశోధక విద్యార్థులకు ప్రవేశ సమయంలో అవసరమున్నవారికి రిఫరెన్స్‌కు ఉపయోగపడగలదు. నిజంగా చేయాలని తపన ఉంటే కంప్యూటర్స్ వచ్చాక ఇదేమి పెద్ద పనికాదుకూడ.

ఆచార్య కె.మలయవాసిని (ఆంధ్ర) ఆచార్య వేటి అనంతరామశాస్త్రి (నాగార్జున) డా। ఎస్. రాజేశ్వరి (శ్రీవేంకటేశ్వర), ఆచార్య పి.యల్. శ్రీనివాసరెడ్డి (శ్రీకృష్ణదేవరాయ) డా బి.బలయ్య (కాకతీయ), జి.యస్. భాస్కరరావు, శ్రీ ఎన్. వెంకటయ్య (తెలుగు) డా ఎం.విజయలక్ష్మి (పద్మావతి), ఆచార్య సి.హేమలత (శ్రీ సత్యసాయి), ఆచార్య యల్. బి.శంకర్‌రావ్ (మదరాసు ప్రెసిడెన్సి), శ్రీమతి శ్రీలక్ష్మి (పరిశోధక విద్యార్థిని, మద్రాసు) ఆచార్య జి.యస్.మోహన్ (బెంగుళూరు) డా। ఆర్.వి. ఎస్.సుందరం (మైసూర్), ఆచార్య మహ్మద్ ఇక్బాల్ (హిందీశాఖ, ఆంధ్ర), ఆచార్య టి. ఆర్. శర్మ (హిందీశాఖ, శ్రీవేంకటేశ్వర) ఆచార్య పై.వెంకటరమణారావు (హిందీశాఖ, హైదరాబాదు), మొదలైనవారు తమ విశ్వవిద్యాలయాల్లో జరిగిన పరిశోధనల సమాచారమందించి ప్రోత్సహించారు. మరికొందరు శ్రేయోభిలాషులు వందేహాలను తీరుస్తూ, సవరణలను సూచిస్తూ చేయూతనిచ్చారు. వీరందరికి కృతజ్ఞతాపూర్వకనమోవాకాలు.

•••

ఆచార్య కేతవరపు రామకోటిశాస్త్రిగారు వాత్సల్యం మూర్తీభవించిన విద్వద్వరేణ్యులు. సీనియర్ ప్రొఫెసర్. అనూహ్యంగా 1991 అక్టోబర్ 28న కాలయవనిక వెనక్కువెళ్ళిపోయారు. 'తెలుగు పరిశోధన'ను గురించి వారు తెలుగుఅకాడమీ సెమినార్‌లో చేసిన ప్రసంగ వ్యాసాన్ని ఈ గ్రంథం మొదట్లో ప్రచురించి వారి మీద నాకున్న గౌరవాభిమానాలను చాటుకొంటున్నాము. నిరంతర సాహిత్య చైతన్యంతో జీవిస్తున్న ఆచార్య జి.వి.సుబ్రహ్మణ్యం గారు విశ్లేషణకు పరిశ్రమగాఢతకు పర్యాయపదం. సాహిత్య విద్యార్థులకు ఆదర్శప్రాయం. వారు ఈ పుస్తకానికి ముందుమాటలు రాయడం ఔచితీమంతం. అందుకు వారికి కృతజ్ఞతలు. ఆచార్య ఎం.కులశేఖరరావు గారు, ఆచార్య ఎన్. గోపి గారలు ప్రథమ ముద్రణకు రాసిన ముందుమాటలను ఈ ముద్రణలో కూడా చేర్చాను. అందుకు వారికి మరో మారు ధన్యవాదాలు.

•••

పుస్తకం రాయడం ఒక ఎత్తు. పుస్తక ప్రచురణం ఒక ఎత్తు. చేతి చమురు భాగోతం ప్రచురణవల్ల వెనుకముందాడుతున్న దశలో యు. జి. సి. వారు 'మైనర్ రిసెర్చ్ ప్రాజెక్ట్'గా గుర్తిస్తూ లేఖ రాశారు. లాంఛనాలు పూర్తయ్యేసరికి ఒక ఏడాది గడచిపోయింది. కలిగిన ఆనందంతో పోల్చే జరిగిన ఆలస్యం లెక్కలోది కాదు. అందుకు యు. జి. సి. కి సదా కృతజ్ఞుడను.

మరికొంత అదనపు ఆర్థిక సహకారానికి అవకాశం కల్పించిన ఉస్మానియా తెలుగు గౌరవాధ్యక్షులు ఆచార్య రఘుమన్న గారికీ, ఆచార్యవర్గానికీ, ఉస్మానియా యు. జి సి. యూనిట్ ఫిన్యాన్స్ ఆఫీసర్ కె. సుధాకరరావు గారికీ కృతజ్ఞతాంజలి.

పుస్తక ప్రకటనకు కొంత చేయూతనిచ్చిన తెలుగువిశ్వవిద్యాలయం అధికారులకు - ముఖ్యంగా తెలుగు విశ్వవిద్యాలయం వైస్ ఛాన్సలర్, ఎం. ఏలో మాకు పాఠాలు చెప్పిన గురువుగారు, అయిన ఆచార్య నాయినికృష్ణకుమారిగారికి వినమ్రపూర్వక ధన్యవాదాలు.

సాహిత్యప్రియులు, ఉదారశీలురు, విశేషించి నామీద వివరీతమైన వాత్సల్య అభిమానాలు కురిపించే ప్రియమిత్రులు శ్రీ యహోషువ (Superintendent Central Excise) గారందించిన ప్రోత్సాహం, కనబరచిన ఆసక్తి ఎప్పటికీ చెరగిపోనిది. వండువెన్నెలలాంటి ఆహ్లాదకరమైనది. వారు నమ్ముకొన్న దైవం వారిని ఎల్లవేళలా విజయపథంలో నడిపించాలనీ మరిన్ని మంచి పనులకు దోహదపడేలా చేయాలని ఆశిస్తున్నాను.

•••

నేను పెట్టిన బాధలను భరిస్తు ఓపిగ్గా ఈ పుస్తకాన్ని కంపోస్ చేసి 'జీవితంలోనే మరిచిపోలేని అనుభవం' గా పదిలపరుచుకొన్న సాయిగ్రాఫిక్స్ మిత్రులు వెంకట్, గోపీలకు అభినందనలు - సమరించిన వర్ణశ్రీ గ్రాఫిక్స్ వారికి కృతజ్ఞతలు. గ్రంథాంతంలోని నామసూచిని తయారుచేయడంలోను; ఆరోపాలు (Entries) సక్రమంగా ఉన్నదీ లేనిదీ సరిచూడడంలోను సహకరించిన తమ్ముడు వర్ధిష్ణువు వేంకటేశ్వరరావుకు, నా శ్రీమతి గీతారాణికి ఆశీస్సులు....

సుప్రసిద్ధ చరిత్ర పరిశోధకులు డా. బి.యన్. శాస్త్రి,ఆచార్య ఎస్వీరామారావు, డా కసిరెడ్డి వెంకటరెడ్డి, డా ఏ.సుమతీనరేంద్ర,డా॥ సిహెచ్.యాదయ్య, మా కళాశాల ప్రిన్సిపాల్ ఆచార్య పి.పానుమంతరావు, వైస్ ప్రిన్సిపాల్ శ్రీ ఎం.సత్యనారాయణ..... ఇత్యాదిగా ఎందరో శ్రేయోభిలాషులు మనసులో మెదలుతున్నారు. అందరికీ వందనాలు.

•••

పరిశోధకులకు మరింత శీఘ్రగతిలో పరిశోధనల వివరాలు అందడానికి కొన్ని శీర్షికలు మార్చాను. పెంచాను. గతంలో 'జామువా, దాశరథి, పినారె'ల మీద వచ్చిన పరిశోధనలన్నీ ఒకే పుటలో ఉంటే ఇప్పుడు విడివిడిగా ఐదు పుటలకు విస్తరించాయి. అల్లుగే 'గ్రామనామాలు - ఇళ్ళపేర్లు' విడివిడి శీర్షికలయ్యాయి. ఇతివృత్త పరిశీలన, క్షేత్రమాహాత్మ్యాలు, పినిమాపాటలు ఇత్యాదిగా శీర్షికలెన్నో పెరిగాయి. 'విశిష్ట వ్యక్తి పరంపర' అంశం కింద ప్రసిద్ధ సాహితీ మూర్తుల పేర్లమీద ఉపశీర్షికలు వచ్చాయి. ఈ శీర్షికలన్నింటి ప్రయోజనం త్వరగా కావలసిన అంశం అవసరమున్న వారికి అందడమే.

* గుర్తు గలవి ఎం.ఫిల్ వ్యాసాలుగా, తక్కినవి పిహెచ్.డిలుగా; ★ గుర్తుగలవి ప్రచురిత గ్రంథాలుగా నిర్దేశించడానికి హేతువు స్థలాన్ని పద్ధినియోగపరచడానికే. పర్యవేక్షకుల సంక్షిప్తనామాలకు బదులు పూర్తిపేర్లు ఇవ్వడమే సౌకర్యంగా ఉంటుందనిపించింది. గ్రంథాదినుండి గ్రంథాంతం దాక ఒకే క్రమసంఖ్య ఇచ్చాను. దీనివల్ల పరిశోధనాంశాల లెక్క తెలియడమే కాక ఎవరికైనా ఏ అంశాన్ని అయినా సూచించదలుచుకొన్నప్పుడు ఈ పుస్తకాన్ని చెప్పి ఆ సంఖ్య సూచిస్తే సరిపోతుంది. పుస్తకం చివర పరిశోధకుల నామసూచి అకారాది క్రమంలో ఇచ్చి వారి ప్రస్తావన ఉన్న సంబర్లు ఇచ్చాను. దీని వల్ల వారు పరిశోధించిన అంశాలు కానీ, పర్యవేక్షించిన అంశాలుకానీ దొరికించుకోవడం చిటికెలో పని.

కాలక్రమంలోను, అక్షరక్రమంలోను కాకుండా సాహిత్య చరిత్రకు అనుగుణమైన పద్ధతిలో విషయానుగుణంగా దీనిలోని ఆరోపాలు కూర్చబడ్డాయి. పరిశోధనాంశాల కూర్పులో ఒక అంతర్గత క్రమం పాటించబడిందనీ, నిర్హేతుకంగా కూర్చబడలేదనీ పరిశోధనాంశాలను పరిశీలిస్తే ఇట్టే తెలిసిపోతుంది. ఇంత పని చేస్తున్నప్పుడు ఏవో ఒకటి రెండు అంశాలు తప్పిపోవడమో, సంవత్సరాల్లో తేడా రావడమో, పొరపాట్లు దొర్లడమో జరిగి ఉండవని నేనేమీ తలపోయడంలేదు. అయితే ఆ జారుపాట్ల వల్ల గ్రంథప్రయోజనానికి విఘాతమేమీ కలగదు. వాటిని అక్కడ సవరించుకోవడమో చేర్చుకోవడమో చేస్తే సరిపోతుంది. అట్లాగే ప్రచురితగ్రంథాలను చాలమటుకు పేర్కొన్నా కొన్ని నా దృష్టికిరానివి కూడా ఉండడం సహజం. నామసూచిలో కొన్ని పేర్లు కనిపించకపోవడానికి కారణం నామసూచి తయారయ్యాక చేర్చినవి కావడమే. అవలోకనంలో తెలుగు పరిశోధన ఎదుర్కొంటున్న సమస్యలను, ప్రస్తుత కాలమాన పరిస్థితులను వాస్తవిక దృక్పథంతో చర్చించాను. ఉద్దేశ్యపూర్వకంగా ఏ వ్యక్తినీ విన్మరించడంకానీ; వ్యతిరేక వ్యాఖ్యలు చేయడం, కించపరచడానికి యత్నించడం కానీ చేయలేదని సవినయంగా మనవి చేస్తున్నాను.

నా దృష్టికి రాని దోషాలేమైనా కనిపిస్తే తెలియజేస్తారని కోరుతున్నాను. దీనిని ఉపయోగించుకొన్నవారు తమకేవిధంగా ఉపయోగపడిందో తెల్పితే సంతోషిస్తాను. ఇది కేవలం సంకలన గ్రంథమే కదా ఇందులో మౌలిక ప్రతిభ ఏముందని కొట్టిపారేయకుండా సహృదయతతో పుస్తకం కూర్పులో ఉండే సాధక బాధకాలను శ్రమను అర్థం చేసుకోగలరని ఆశిస్తున్నాను.

-నిత్యానందరావు

ఆశంసనము

ఆచార్య ఎం. కులశేఖరరావు
ఉస్మానియా విశ్వవిద్యాలయం

గడచిన శతాబ్దంలో ఆంగ్లేయులు తమ విద్యావిధానాన్ని మన దేశంలో క్రమబద్ధంగా ప్రవేశపెట్టిన తరువాత మంచి పరిణామాలు కొన్ని, దుష్పరిణామాలు కొన్ని విద్యారంగాన్ని ఆవరించినాయి. భారతీయభాషాధ్యయనం పట్ల నిరసన భావం, సనాతన శాస్త్రాధ్యయనం మీద నిర్లక్ష్యం, ఆంగ్ల సంస్కృతి మీద ఎనలేని వ్యామోహం వంటివి దుష్పరిణామాలే కాని, శాస్త్రబద్ధమైన ఉన్నత విద్యాభ్యాసంతో పాటు, క్రమపద్ధతితోచేసే వివేచన, హేతుబద్ధంగా చేసే పరిశోధన మంచి ఫలితాల్ని కొన్ని అని చెప్పవలె. సాంకేతిక శాస్త్రాల్లో ఇటీవల భారతీయులు సాధించిన విజయాలు, ఈ సత్పరిణామాన్ని సూచించగా, స్వాతంత్ర్యం వచ్చిన తరువాత కూడా పాశ్చాత్య నాగరికత పట్ల వ్యామోహం పెరగడం విపరిణామమనే చెప్పాలె. చారిత్రక క్రమంలో గడచిన మూట ఏబది సంవత్సరాలు మనకు మిశ్రఫలితాలనే అందించినాయి.

తెలుగు దేశంలోని విశ్వవిద్యాలయాలు పరిశోధన డిగ్రీలు ప్రదానం చేయడం మొదలు కొని విశ్వవిద్యాలయాలలో జరిగిన సాహిత్య పరిశోధనను పరిగణనం చేసినాడు వర్ధిష్ణువు వెలుదండ విత్తానందరావు విశ్వవిద్యాలయాల్లో తెలుగు పరిశోధన అనే తన గ్రంథంలో ఒక విషయాన్ని చెప్పవలసివస్తే, ఎక్కడనో ఒక చోట ప్రారంభం చేయాలె కాబట్టి ఈ పరిగణన బాగానే ఉన్నది. కాని దీనికి ముందు నేపథ్యప్రాయంగా చాల పని జరిగిన విషయాన్ని విస్మరించలేము. సనాతనగురుకులాలనుంచి, సాహిత్యాధ్యయనం విశ్వవిద్యాలయాల్లో ప్రవేశించిన తరువాత గురువులు శిష్యులకు చేసే పాఠప్రవచనాలకు కాలం తీరిపోయినట్లే అయింది. అందుచేత ఉన్నత విద్య సక్రమపద్ధతిలో ఏ విధంగా ఉండవలె? అనే ఆలోచన ప్రారంభం అయింది. సంస్కృత పంచ కావ్యాలు, తెలుగు పంచ కావ్యాలు, పాణినీయం వంటి వాటికి సామాజిక వ్యాప్తి పోయింది. అందుచేతనే పరవస్తుచిన్నయ పండితుడు బాల (అంటే విద్యార్థుల) వ్యాకరణం ప్రాయడం, దానికి లక్ష్యంగా నీతి చంద్రికను రూపొందించడం సంభవించింది. యథార్థానికి ఇది ఒక పరిశోధన దృష్టితో చేసిన పని. పైకి కేవలం రచనగానే కనబడినప్పటికి, బాల వ్యాకరణం కూర్చడంలో సూరి ఎంత శ్రమపడవలసి వచ్చిందో దాన్ని నిశిత దృష్టితో పరిశీలించిన వారికే తెలుస్తుంది. అనేక వ్యాకరణాలను పరిశీలించి, విశ్లేషించి, సమకాలీన విద్యార్థుల అవసరాన్ని గుర్తించి, భావి అధ్యయన శీలుర అంచన వేసి మిట్టను మహాశయుడు అన్నట్లుగా తన జీవరక్తాన్ని బాలవ్యాకరణంలో రంగరించినాడు చిన్నయసూరి. అయన పరిశీలనాసక్తి, విశ్లేషణాశక్తి ఈ వ్యాకరణంలో ఘనీభవించి గొప్ప పరిశోధనగ్రంథంగా అవతరించింది. ఇప్పటిలాగా అనాటి విశ్వవిద్యాలయాలు డాక్టరేటు డిగ్రీలను ఇవ్వలేదు. కాబట్టి పరవస్తు వారు డాక్టరు

ఇది 1987లో ప్రథమ ముద్రణకు రాసిన పీఠిక.

కాలేదు. ఉన్నత విద్య నభ్యసించే విద్యార్థులకు ప్రామాణిక భాషలో కథా కావ్యం వచనంలో వీతి చంద్రిక వ్రాయడానికి కూడ సూరి ఇంతటి పరిశ్రమ, పరిశీలన చేయవలసి వచ్చింది. చూడడానికి ఇది సృజనాత్మకంగా కనిపించినా పరిశోధనాత్మకత దీనిలో పుష్కలంగా ఉన్నదని నా విశ్వాసం.

నవయుగవైతాళికులు కందుకూరి వీరేశలింగం పంతులుగారు అచ్చ తెనుగు కావ్యాలు కూర్చినా, ద్వ్యర్థి కావ్యాలు రచన చేసినా, సాహిత్య పరిశోధన దృష్టి కొరవడినవారు కాదు. శృంగారనవీర్పుర కావ్యాలకు, అలంకారిక పరిపుష్టమైన గ్రంథాలకు కాలం చెల్లిపోయిందని గుర్తించిన పరిశీలనాదక్షులు వీరేశలింగం. భావం కంటి ముందు భాషను సంస్కరించాలని, సరళమైన భాషను ఉపయోగించి, చెప్పవలసిన విషయాన్ని నూటిగా వచనంలో చెప్పినప్పుడే దాని పరమార్థం వెరవేరుతుందని గుర్తించి,నూటికి నూరుపాళ్ళు అమలులో పెట్టిన ధీశాలి ఆయన. దీనికి ఎంతటి పరిశీలనాశక్తి అవసరమో నేను ప్రత్యేకంగా చెప్పవనిలేదు. సాహిత్యం కళాత్మకంగా ఉండే మాట యథార్థమే అయినా, దానికి సామాజిక ప్రయోజనం ఉండకపోతే విఫలమవుతుందని మొట్ట మొదట గుర్తించి, దానికి అనుగుణంగా సాహిత్యసృష్టి చేసిన రచయిత వీరేశలింగంగారు. గాసటబీసటగా ఉన్న ఆంధ్రకవుల పరిస్థితిని గుర్తించి శాస్త్రబద్ధంగా, చారిత్రక పద్ధతిలో ఆయన సంతరించిన ఆంధ్రకవుల చరిత్ర తరతరాలుగా సాహిత్యపరిశోధకులకు మార్గదర్శక మవుతూనే ఉన్నది. ఈ మహాగ్రంథం రచించడానికి ఆయన పరిశోధనాసక్తి ఎంతటిదో, ఆయన వ్రాసుకొన్న స్వీయచరిత్రలో చూచినా, స్వయంగా కవుల చరిత్ర చదివినా అవగతమవుతుంది ఆయనకు డాక్టరేటు లేక పోతే ఏమాయె?

పరిశోధనచేసి కొత్త విషయాన్ని కనుగొనవలె-అదే యథార్థమైన పరిశోధన అనే దృక్పథం కూడ ఒకటున్నది. దానిలోను మన వారేమీ తీసిపోలేదు. ఆంగ్ల విద్యావిధానం బాగా ప్రచారం చెందిన ఈ శతాబ్దంలో పాశ్చాత్య విద్యలతో గాఢంగా సంపర్కం లేని మహానుభావుడు వేటూరి ప్రభాకరశాస్త్రిగారు. కృష్ణమాచార్యులతో ప్రారంభమైన సంకీర్తన సాహిత్య పరంపరలో, పదకవితలు వ్రాసిన అన్నమాచార్యుల పదాలను ఆ్కడక్కడ వినడమే కాని, వాటి యథార్థస్వరూపాన్ని దర్శించిన వారు లేనేలేరు. ప్రభాకరశాస్త్రిగారి గవేషణాసక్తి ఎంతగొప్పదో కాని, అన్నమాచార్యుల కృతులను విని, ఆకర్షితులు కావడంతోనే తృప్తిపడక వీకటి అరల్లో దాగిన ఆ సంకీర్త నాచార్యుల పదాలను వెలికితీసి, వెలుగును చూపించినారు. శాస్త్రిగారు పూనుకోకపోతే అన్నమాచార్యులకు అజ్ఞాతవాసం ఇంకా ఎంతకాలం ఉండేదో ఎవరు చెప్పగలరు? ఈ విధిని మనకు అందించి, పద సాహిత్యంలో నూతన విశేషాలను ప్రదర్శించిన వేటూరి ప్రభాకరశాస్త్రి గారికి అసలు డాక్టరేటు లేకపోతే మాని, ఆనరరీ డాక్టరేటు అయినా ఇవ్వాలని మన వారికి తోచింది కాదు.

ఏజాతి చరిత్రలోనైనా రెండు రకాల చరిత్రలుంటాయి ఒకటి రాజకీయ చరిత్ర. రెండవది ప్రజల చరిత్ర,రాజులను గురించి వ్రాయడం మనవారు ఇప్పుడిప్పుడే నేర్చుకొన్నారు. కాని, ప్రజలను పట్టించుకొన్న వారేలేరు. వారి చరిత్ర వెదికేదెవ్వరు?

వ్రాసే దెవ్వరు? ఇటువంటి క్లిష్టపరిస్థితిలో నూరవరం ప్రతాపరెడ్డిగారు పట్టుదల వహించి 'ఆంధ్రుల సాంఘిక చరిత్ర'ను తీర్చిదిద్దినారు. వారు వృత్తిరీత్యా న్యాయవాదులు, పత్రికారచయిత, కొద్ది రాజకీయ జీవితం గడపినవారు. అయినా సరే, తెలుగు సాహిత్యంలోని మారుమూల్లోకి ప్రవేశించి అక్కడి తెలుగు వారి జీవిత విధానాలను వెదికి, తరతరాలుగా వారు ఏవిధంగా జీవించినారో వారి సాంఘికమర్యాద లేమిటో, సామాజిక విశేషాలేమిటో మనకు ప్రదర్శించినారు. ఏ విధంగా చూసినా, ప్రతాపరెడ్డి గారిది మొదటి ప్రయత్నమే. ఆంధ్రుల సాంఘిక చరిత్ర ఆ కోవలోని ప్రథీమ గ్రంథమే. రెడ్డిగారు ఏ డిగ్రీని ఆశించలేదు. అయినా ఈ విద్యావేత్తకు విద్యామంత్రిగా ఉండే అవకాశం ఉండినా అది రాలేదు. అది వేరే విషయం.

భారతదేశ చరిత్రలో కాకపోతే దక్షిణదేశ చరిత్రలో ఒక భాగంగా తెలుగు దేశ రాజకీయ చరిత్రను విద్యార్థులకు బోధిస్తారు. అంతేకాని, తెలుగువారికి ఒక ఉన్నత సంస్కృతి ఉన్నదనికాని దాని చరిత్రను కాని బోధించినట్లు కనిపించదు. సంస్కృతి క్రమ వికాసాన్ని గురించి చెప్పేగ్రంథం ఖండవల్లి సోదరుల 'ఆంధ్రుల చరిత్ర-సంస్కృతి' వెలువడేదాక, మనకు లేనేలేదు. అంనాటి అవస్తంబుడు మొదలుకొని ఈనాటివరకు తెలుగునాట సంస్కృతి తీరుతెన్నులను చెప్పే బృహద్గ్రంథమిది. విద్యార్థులకు, తెలుగు వారి జీవన విధానాల పట్ల ఆసక్తి కలిగినవారికి నిత్యవరనీయమిది. మనదేశంలోని విశ్వవిద్యాలయాల మీద ఆధారవడక జరిగిన పరిశోధనలో నేను సైన చెప్పిన పరిశోధన శతాంశమైనాకాదు. ఎందరో మహానుభావులు ఎంతో కృషి చేసినారు. ఈ కృషి అంతా మన ఉన్నత విద్యాసంస్థల్లో ఇప్పుడు జరుగుతున్న కృషికి భూమికగా గుర్తిస్తేచాలు.

వెలుదండ నిత్యానందరావు తన ఈ గ్రంథంలో ఇంతవరకు జరిగిన పరిశోధనను, విషయవిభజనచేసి, తారీఖులతో సహా పొందుపరచినాడు. ఈ రంగంలో ఎంత విస్తృతంగా పని జరుగుతున్నదో దీనివల్ల తెలియవస్తున్నది. ఇంకా జరగవలసిన కృషి గురించి కూడ ఈ గ్రంధకర్త సూచనలు చేసినాడు. ఇది భావి పరిశోధకులకు, మార్గం చూపిస్తుందనడంలో సందేహంలేదు. ఈ గ్రంథం చూచినప్పుడు సాహిత్య పరిశోధన ఇంత విస్తారంగా జరుగుతున్నది కాబట్టి, దాని ప్రమాణానికి ప్రమాదం కలుగుతుందేమో అనే సందేహం ఎవరికైనా కలుగువచ్చు. కాని, ఆ భయం అనవసర మనుకొంటాను సంస్థావరంగా కట్టుదిట్టాలు ఉండనే ఉన్నాయి. పైగా జరిగిన పరిశోధన ఒక మూల దాచిపెట్టేది కాదు. ప్రమరణ మూలంగా బహిర్గతం అవుతూనే ఉన్నది. బాగుంటే లోకం గ్రహిస్తుంది. లేకపోతే గర్హిస్తుంది. లోకమే దానికి న్యాయనిర్ణేత. ఏ అందోళన మనకు అక్కరలేదు.

పరిశోధన నిరంతరం కొనసాగే ఒక ఉద్యమం. సమాజంలో చైతన్యం ఉన్నంతవరకు ఇదికొనసాగుతూనే ఉంటుంది. ఆ చైతన్యాన్ని ఒక మాచికలాగా నిత్యానందరావు చక్కగా కూర్చినాడు. పరిశోధనపై ఆసక్తి ఉన్నవారికి ఇది చక్కని మార్గదర్శక గ్రంథంగా ఉపకరిస్తుంది. స్వల్పకాలంలో చక్కని కృషి చేసిన నిత్యానందరావును అభినందిస్తూ ఆశీర్వదిస్తున్నాను.

★

ప్రాతిపదిక

– డా.ఎన్.గోపి
ఉస్మానియా విశ్వవిద్యాలయం

'డిగ్రీలులేని పాండిత్యం వన్నెకురాని పాడుకాలం' ఒకటుండేది. దానివల్ల అప్పుడప్పుడు కించిన్నిర్వేదం కూడా వ్యక్తమయ్యేది. వైదుష్యానికి జీవనభృతికీ శ్రుతి కుదరకున్నా నిర్లిప్తులు కాని నిత్య చైతన్యవంతులు ఎందరో ఉండేవారు; ఉన్నారు, ఉంటారు. వారి నిరంతరసేవ వల్ల భాషాసాహిత్యాలు సజీవకాంతులతో ప్రకాశిస్తాయి. విశ్వ విద్యాలయాలు అనే బృహత్ సంస్థలు ఏర్పడకముందు జరిగిన విద్వద్వ్యాసంగాలకు 'పరిశోధన' అనే రూఢి ఏర్పడలేదుగానీ నేటి పరిశోధనలకు అవే ఆధారశిలలు.

తొలి రోజుల్లో కావ్యాదులకు చేసిన వ్యాఖ్యానాలే విమర్శలు. బ్రౌన్ కాలంలో తాళపత్ర గ్రంథ సేకరణ, పాఠాల తీర్పులు, గ్రంథముద్రణ రీతులతో తెలుగుసాహిత్యంలో పునరుజ్జీవన ప్రయత్నాలు మొదలైనాయి. కావలి సోదరుల సాయంతో కల్నల్ మెకంజీ సేకరించిన స్థానిక చరిత్రలు భావి పరిశోధనలకు చక్కటి ఆకరాల నేర్పరచాయి. కాల్డ్వెల్ రచించిన ద్రావిడ భాషల తులనాత్మక వ్యాకరణంవల్ల భాషా పరిశోధనలపైన కొత్త వెలుగులు ప్రసరించాయి. సాహితీ సామాజిక పార్శ్వభాముడు వీరేశలింగం చేసిన గ్రంథపరిష్కరణ, కవులచరిత్ర, విమర్శ, పరిశోధనలకు స్పష్టమైన ఆకృతిని సంతరించి పెట్టాయి. కవి జీవితాలు, శాబ్దిక చర్చలతో అనాటి పత్రికలు మారుమోగాయి.

విశ్వవిద్యాలయాల స్థాపనతో పరిశోధనకు సంస్థాపరమైన ప్రోత్సాహ సహకారాలు లభించాయి. మూలమూలల్లో ఉన్న బోలెడంత విషయసామగ్రి ఒకచోట కుప్పలు పడింది. సమీక్షాత్మకంగా, వివరణాత్మకంగా, విశ్లేషణాత్మకంగా పరిశీలనలు జరిగాయి. సర్వేక్షణలు మొదలైనాయి. కొన్ని సందర్భాల్లో రాశికీ వాసికీ తూకం కుదరకపోవచ్చుగాని మొత్తం మీద గణనీయమైన కృషి జరిగింది. ఈ కృషిని సమీక్షించుకుంటే జరగవలసిన పరిశోధనను మరింత సునంనం చేసుకోవడానికి వీలేర్పడుతుంది.

విశ్వవిద్యాలయాల్లోని పరిశోధనను గురించి రెండురకాల అభిప్రాయాలు వినవడుతుంటాయి. 1. యూనివర్సిటీలనుండి వెలువడే సిద్ధాంత వ్యాసాలు ఒకరకమైన తాటస్థ్యంతో రంగూ రుచీ వాసనా లేకుండా ఉంటున్నాయి. 2. ప్రమాణాల దృష్ట్యా సంతృప్తికరంగా ఉండటంలేదు.

1. అకడమిక్ వైఖరివట్ల కొంతమందికి ఉన్న విసుగును ఇది ప్రదర్శిస్తుంది. పరిశోధ అనేది బుద్ధి సంబంధి. అస్వీయదృష్టి దానికి ప్రధానం. స్వంత ఇష్టాయిష్టాలకూ అభిరుచులకూ దానిలో తావుండదు. పరిశోధనలో వెలువడే ఫలితాలు ఉంటాయి తప్ప

ఇది 1987లో ప్రథమ ముద్రణకు రాసిన పీఠిక.

ఆశించిన ఫలితాలు ఉండాలని లేదు. విమర్శలోనైతే కొంత స్వీయ ధోరణికి అవకాశముంది. కవులు అనుభూతుల ఆధారంగా చెప్పిన నిర్వచనాలున్నాయి. స్వీయాభిప్రాయాలను మాత్రప్రాయంగా చెప్పే వీలుంది. కాని పరిశోధనలో అన్వేషణ ముఖ్యం. మమతా రాహిత్యమైన నిరంతరయాత్ర పరిశోధన. ఈ కారణం వల్ల పరిశోధనకు విమర్శకన్న వేరైన ప్రత్యేకవ్యక్తిత్వం ఏర్పడుతున్నది. విమర్శ, పరిశోధనలు పరస్పరసహకారులు కావొచ్చు. అది వేరుసంగతి. అంతేకాక పరిశోధకుడికి తర్కసహంగా లేదా సోపపత్తికంగా నిరూపించవలసిన అగత్యం ఉంది. పరిశోధకుడు యథార్థతకు బద్ధుడు. సిద్ధాంత వ్యాసంలో దూషణ భూషణలకుగానీ వాడివేడి వివాదాలకుగానీ స్థానం లేదు. అయితే మాటికి మారుపాళ్ళు తాటస్థ్యం సాధ్యమా? కాకపోవచ్చు. అది ఒక ఆదర్శం. ఆ దిశనైపుకు పాగే ప్రయత్నం పరిశోధనరంగంలో వాంఛనీయం.

2. ప్రమాణాల పర్చి ఒక తెలుగు సాహిత్య పరిశోధనకు మాత్రమే సంబంధించింది కాదు. ఇప్పటిదాకా విశ్వవిద్యాలయాల్లో వచ్చిన సిద్ధాంత వ్యాసాలను చారిత్రక దృష్టితో సమీక్షించుకుంటేగానీ తేలేదికాదు. సిద్ధాంత వ్యాసాలన్నీ ఒకే రకమైన ఉన్నత ప్రమాణాల్లో ఉండటం సాధ్యం అనే భ్రమ నాకు లేదు. ప్రమాణాల పరిరక్షణకు ఒకరిద్దరు వ్యక్తులు వడుంబిగించాలనే పలుపాలు వినిపిస్తున్నాయి. కాని అవి ఆచరణసాధ్యాలు కావు. స్థానికంగా మనకున్న వనరులు, సాంస్కృతిక పరిస్థితులు, పరిశోధన వైఖరి ఏర్పడడానికి కావలసిన శిక్షణ మొదలైన వస్తి లెక్కలోకి తీసుకోవాలి. వీటన్నిటికి చారిత్రక కారణాలున్నాయి. అభివృద్ధి చెందిన దేశాల్లోని మాత్రాలన్నీ ఆకస్మాత్తుగా మనకు వట్టక పోవొచ్చు. కాబట్టి నిర్మాణాత్మకమైన సూచనల్తో పరిశోధనకు విద్యార్థి ప్రవేశార్హతను మరింత పకడ్బందిగా కొలిచే సాధనాలను నిర్మించాలి.

ఇటువంటి పర్చిలకు ప్రాతిపదికలను రూపొందించుకోవటానికి వట్టికల అవసరం ఉంది. పరిశోధన వికాసాన్ని, లోటుపాట్లను ఎప్పటి కప్పుడు సమీక్షించుకోవడానికి చేయవలసిన పనిని గుర్తించటానికి ఉన్న ప్రమాణాలను మెరుగుపర్చుకోవటానికి కొత్తమాత్రాలను అన్వేషించటానికి ఇండెక్స్‌లు ఎంతగానో తోడ్పడతాయి. అయితే వీటి కూర్పు పైకి కనిపించేంత సులభం కాదు. ఎక్కడెక్కడో చెదురు మదురుగా లభిస్తున్న సమాచారాన్ని ఒకచోట కుప్పపోయటం, వాటిని ఒక నిర్దిష్టమైన పద్ధతిలో కూర్చటంలో ఉన్న సాధకబాధకాలు దిగిలేకాని తెలిసేవి కావు. సంస్థలు మాత్రమే చెయ్యగలిగిన పని. కాని చెలుదండ విశ్వానందరావు యువకోత్సాహంతో ఒక్క చేతిమీదుగా దీనిని నెరవేర్చాడు. అందుకతనిని అభినందించక ఎట్లాగూ తప్పదు. అందరి అభిమానాన్ని కొల్లగొట్టేంత మంచిపని చేశాడు.

నాలుగైదు నెలల క్రితం అనుకుంటాను - ఏదో అరకొరగా కొన్ని లిస్టులు తయారుచేస్తూ కనిపిస్తుండేవాడు. అపురావురు మంటూ తిరుగుతూ వివరాలు పేకరిస్తుండేవాడు. మిత్రులు పంపిన సమాచారంతో మురిసిపోతుండేవాడు. కొన్ని చోట్లకు

తానేవెళ్ళి వివరాలు పట్టుకొచ్చేవాడు. ఇంత తొందరలో ఇంత విస్తృతమైన పట్టికతో ఒక గ్రంథంగా అవతరిస్తాడని అప్పుడనుకోలేదు.

ఇటువంటి ఇండెక్స్‌ల తయారీల్లో ఇది మొదటదికాదు. ఇంతకు ముందు ఒకటి రెండు ప్రయత్నాలు జరిగాయి. 1975, 86ల్లో తెలుగు అకాడమీ వారు రెండు సంపుటాలుగా 237(62+175) పట్టభద్రుల వివరాలు, సిద్ధాంత వ్యాసాల అబ్‌స్ట్రాక్ట్స్ ఇచ్చారు. అయితే ఆ వివరాలన్నీ 1980 వరకు ఆగిపోయాయి. అట్లాగే సాహిత్య అకాడమీవారు 1983లో 'పరిశోధన' అనే బృహత్సంచికలో 642 పరిశోధనల పట్టికనూ వివిధ ప్రక్రియలలో జరిగిన పరిశోధనను సమీక్షిస్తు ప్రముఖుల వ్యాసాలనూ ప్రచురించారు. అకాడమీవారి 'పరిశోధన' సంచిక అకడమిక్ పర్క్యల్స్‌లో మంచి ప్రచారాన్ని పొందింది.

ఇప్పుడు నిత్యానందరావు కూర్చిన పట్టిక 1136 ఆరోపాలతో వెలువడుతున్నది. సంఖ్య వల్లనే కాక, విషయ విభాగాల దృష్ట్యాకూడా దానికి ప్రత్యేకత ఏర్పడుతున్నది. దీనివలన అతడు ఆశిస్తున్న ప్రయోజనాన్ని నివేదికలో చెప్పాడు. అయితే విషయవిభాగ పద్ధతి అంత సులువుగా లొంగేదికాదు. కేవలం టైటిల్స్ మీద ఆధారపడితే కొంత గందరగోళం తప్పదు. ఫలానా పుస్తకాన్ని ఏ విభాగంలో చేర్చాలో స్పష్టంగా తెలియాలంటే ఆ పుస్తకాన్ని ప్రత్యక్షంగా చూసి ఉండాలి. ముద్రితాలను సంపాదించవచ్చుగానీ ఆయా విశ్వవిద్యాలయాల్లోని బీరువాల నలంకరించిన అముద్రిత సిద్ధాంత వ్యాసాలన్నింటిని చూడాలంటే వ్యయప్రయాసల్తో దీర్ఘకాల వ్యవధితో మాత్రమే సాధ్యమయ్యేపని. ఉదాహరణకు వై.రామకృష్ణారావు రచించిన 'ఆధునికాంధ్ర సాహిత్యంలో చైతన్య స్రవంతి' అనేది నవలల విభాగంలో చేరింది. నిజానికది 'వివిధాంశాల' కింద ఉండాలి. నవలల్తోపాటు కథలు, కవిత్వాల పరిశీలన కూడా దానిలో జరిగింది. పి.పి.యస్. జ్యోతిర్మయిగారి సిద్ధాంతవ్యాసం 'అడుమళయాళం ఒక పరిశీలన' నవలల్లో చేరింది. సంకలనకర్త ప్రణాళిక ప్రకారం 'వైతాళికులు'లో చేరాలి. కందుకూరి వారి 'సత్యరాజా పూర్వదేశయాత్రలు' ప్రథమభాగంపేరు 'అడుమళయాళం.' ద్వితీయభాగం 'లంకాద్వీపం.' గ్రంథాన్ని ప్రత్యక్షంగా చూసిఉంటే ఈ పొరపాటు జరిగిఉండేదికాదు. అట్లాగే కేతన 'మైరావణ చరిత్ర'ను (పుట34) పేర్కొన్నాడు. ఈ కేతన ఎవరు? మూలఘటిక కేతన కాదు. ఈయనకు కొంచెం పీనియరైన భాస్కరుని కేతనకూడా కాదు. మరి ఎవరు? సిద్ధాంత వ్యాసం చూసి ఉంటే తెలిసేది. తాను చూడలేదనే సంగతిని నిత్యానందరావు దాచలేదు. 'పుట్‌నోట్స్' లో 'సంస్థానాల కాలంలో ఉన్న కవేమో-అనుమానాస్పదం' అని ఇచ్చాడు. ఇది అతని పిన్సియారిటీకి నిదర్శనం. ఇదమిత్థంగా తెలియనిదానిని తెలిసినట్టు బుకాయించటం కంటే తెలియదని చెప్పుకోటానికి కించపడవలసిన పనిలేదు. పైగా అది ఆరోగ్యకరమైన లక్షణం కూడా.

కొర్లపాటి వారి 'ఈశ్వరార్చన కళాశీలుడు' డి.లిట్ పొందిన గ్రంథం (పుట.38) అచ్చుపొరపాటు వల్ల డి.లిట్ ఎగిరిపోయింది. చేకూరి రామారావుగారి సిద్ధాంత గ్రంథానికి కూడా పి.హెచ్.డి. ఎగిరిపోయింది. ముదిగొండ వీరభద్రయ్య గారి 'సామాజిక

దృక్పథం -శ్రీశ్రీ కవిత్వ పరిశీలన' అచ్చుకాలేదు. కాని ముద్రితం అని పడింది. ఒక్కచేతి మీదుగా చేస్తున్నప్పుడు ఇట్లాంటి స్లిప్పుని నివారించడం కష్టం.

తులనాత్మక పరిశోధనలకు సంబంధించి తెలుగు శాఖల్లోనే కాకుండా వివిధ విశ్వవిద్యాలయాల్లోని కన్నడ, తమిళ, మళయాళ శాఖల్లో జరిగిన పరిశోధనలను కూడా చేర్చవలసి ఉంది. ఆంగ్ల శాఖల్లో కూడా దేశీయ భాషాసాహిత్యాల్తో పోలుస్తూ కృషి జరుగుతున్నది. వాటిని కూడా చేర్చవచ్చు. నిత్యానందరావు హిందీ శాఖలో వచ్చిన సిద్ధాంత వ్యాసాలను చాలావరకు పేర్కొన్నాడు. భీమ్‌సేన్‌నిర్మల్, కర్ణ రాజశేషగిరిరావు గార్ల కొరవన్ల ఉస్మానియాలో 12, ఆంధ్రలో 27 హిందీ తెలుగు తులనాత్మక వ్యాసాలు వెలువడ్డాయి. వేంకటేశ్వరలో కూడా గణనీయ సంఖ్యలో 14 సిద్ధాంత వ్యాసాలు వచ్చాయి. మిగిలిన యూనివర్సిటీల్లో వెరసి మొత్తం ఇరవైనాలుగే. దక్షిణాదిలో ముఖ్యంగా తెలుగువారిలో తులనాత్మక కృషివట్ల కనిపిస్తున్న ఆసక్తి ఉత్తరాదిలో కనిపించటంలేదు. ఆగ్రా, మీరట్, నాగపూర్, సాగర్, బీహార్ విశ్వవిద్యాలయాల్లో తెలుగులో జరిగిన తులనాత్మక పరిశోధనలు కనిపిస్తున్నాయి. కాని ఇతర ప్రాంతాల్లో జరిగినట్టులేదు. దీనికి కారణాలను అన్వేషించవలసి ఉంది. హిందీ తెలుగు తులనాత్మక కృషి కూడా దక్షిణాది హిందీ శాఖల్లోనే ఎక్కువగా జరిగింది. తెలుగు శాఖల్లో జరిగినట్టులేదు. తెలుగు శాఖల్లో ఎక్కువగా కన్నడ తమిళాల్తో పోలుస్తూ జరిగాయి. మళయాళంతో జరగక పోవడానికి రెండు భాషలు వచ్చినవారు లేకపోవడం కావొచ్చు.

సంకలన కర్త ఓ చోట 'ముద్రణకు నోచుకున్నవి 300 కంటే ఎక్కువవుండవేమో' అని పేర్కొన్నాడు. అది పరికాదు. అతడిచ్చిన సమాచార ప్రకారమే అచ్చయిన వాటి సంఖ్య 194 మాత్రమే. డిగ్రిపొందిన సిద్ధాంత వ్యాసాల్లో కనీసం ఐదోవంతుకూడా అచ్చు కాలేదు. అచ్చుకాకపోవడానికి కారణాలు వెతకడానికి సంకలనకర్త ఇచ్చిన వివరాలు తోడ్పడతాయి. ప్రత్యేకంగా సర్వే చేయవలసినంత పెద్ద అంశమిది.

దాదాపు 23 విశ్వవిద్యాలయాల్లోని (ఇతర విద్యాసంస్థలు) తెలుగు, తెలుగుకు సంబంధించిన పరిశోధన వ్యాసాలను ఒక్కచోట కూర్చాడు నిత్యానందరావు. ఇంకా ఎక్కడెక్కడో ఆరాలు తీస్తూనేఉన్నాడు. స్థూలంగా భాషలో తెలుగుకు సంబంధించి కృషిని గురించి విని కాళ్లకు బలపాలు కట్టుకుని తిరుగుతున్నాడు. చివరి ఫారం అచ్చయ్యేవరకు అందుతున్న వివరాలను అనుబంధంలో చేర్చాడు.

పని అంటే ఇంత దాహంతో చెయ్యాలి అనడానికి నిత్యానందరావు కృషి నిదర్శనం. ప్రతిదానికీ లాభనష్టాలు బేరీజు వేసుకుంటున్న ఏటి వ్యాపారసంస్కృతిలో వలుగురికి ఉపయోగపడేట్టు ఒక వ్యక్తి పూనుకోవడం మెచ్చదగిన సంగతి. చిత్తశుద్ధితో చేసిన ఈ పనిని అందరు ఆదరిస్తారనే నమ్మకం నాకుంది. నిత్యానందరావు ఈ పరిశ్రమ శీలాన్ని చిరకాలం కాపాడు కోవాలని ఆకాంక్షిస్తున్నాను. ★

తెలుగు సాహిత్య పరిశోధన : దృక్పథం-విధానం

-ఆచార్య కేతవరపు రామకోటి శాస్త్రి
కాకతీయ విశ్వవిద్యాలయం, వరంగల్

"పిహెచ్.డి. బిరుదాలు పొందినవారు రచించిన ఏ సిద్ధాంత గ్రంథము కూడా సమగ్రమైనదికాదు" ఆంధ్రచరిత్రకు సంబంధించిన పరిశోధన గురించి శ్రీ దిగవల్లి వెంకటశివరావుగారు వెలిబుచ్చిన ఆ అభిప్రాయం ఆంధ్ర సాహిత్య పరిశోధనకు కూడా వర్తించగలదు. అసలు సృష్టిలో ఏదీ ఎప్పుడూ సమగ్రం కాదు గదా అన్న పారమార్థిక దృక్పథాన్ని అవలంబించకపోతే శ్రీ శివరావుగారి ఆ వాక్యాన్ని మనం సక్రమంగానే అర్థం చేసుకోగలం. మరొక రకంగా కూడా మనం మన సాహిత్య పరిశోధన కార్యక్రమాన్ని సమీక్షించవచ్చు సమగ్రం కాకపోయినా మన పరిశోధన సలక్షణంగానైనా వున్నదా అని. అంతా చెడిపోయింది. ఏమీ బాగాలేదు అని వీరు కాదిపోవటం మన కర్తవ్యం కాదు అన్న సంగతిని మనం విస్మరించరాదు. ఈ పరిమితులకు లోబడి మనం మన విశ్వవిద్యాలయాల్లో జరిగిన జరుగుతున్న తెలుగు సాహిత్య పరిశోధన కార్యక్రమాలను గురించి విచారిద్దాం.

1930 లో వీలుకూరి నారాయణరావుగారితోనూ, 1945లో కె.వి.ఆర్. నరసింహంగారితోనూ మొదలయిన తెలుగు పిహెచ్.డిలు 1960 దాకా తాబేలు నడక నడచి నడచి అప్పటినుండి కుందేలు నడకను అందుకొన్నాయి. 30-60 మధ్యకాలంలో వచ్చిన తెలుగు భాషా సాహిత్యాల పిహెచ్.డిలు 10-12 దాటలేదు. ఆ పదిమందిలో నేనొకణ్ణి చివరివాణ్ణి కూడా. నా తరువాత అంటే 1960 తర్వాత ఇప్పటిదాకా వచ్చిన ఎం.ఫిల్., పి.హెచ్.డిల సంఖ్య వన్నెండు వందల్లో ఉంది. శ్రీ నిత్యానందరావు లెక్క ప్రకారం 1987 నాటికి మొత్తం తెలుగు భాషా సాహిత్యాలలో వచ్చిన రీసర్చి డిగ్రీలు 1136. భారతదేశంలో 14 యూనివర్సిటీలు తెలుగు రీసర్చిని నిర్వహిస్తున్నాయి. ఇప్పుడు కొత్తగా ఓపెన్ యూనివర్సిటీ, తెలుగు యూనివర్సిటీలు కూడా రంగంలోకి దిగాయి. మహిళా విశ్వవిద్యాలయం, శ్రీ సత్యసాయి ఉన్నత విద్యాపీఠం కూడా తెలుగు పరిశోధనలకు దోహదం చేస్తాయి. విదేశాల్లో కూడా తెలుగు పరిశోధనలు జరుగుతున్నాయి. ఇదంతా చూస్తుంటే తెలుగు భాషా సాహిత్య పరిశోధన కార్యరంగం ముందు ముందు మరింత విస్తరిస్తుందన్న ఆశాభావం దృఢపడుతున్నది. ఇదొక విధంగా మనకు గర్వకారణమే.

శ్రీ నిత్యానందరావు పరిశోధన ఫలితంగా వచ్చిన "తెలుగు పరిశోధన" గ్రంథాన్ని మీరంతా చూచి ఉంటారు. చూడకపోతే చూస్తారు. అందులో ఆయన తెలుగు భాషా సాహిత్య పరిశోధన యొక్కచారిత్రక వికాసాన్ని సంగ్రహంగానూ స్పష్టంగానూ చెప్పారు. పరిశోధన జరుగవలసిన క్షేత్రాలను గురించి కూడా ఆయన పృశించారు. మిత్రులు కులశేఖరరావుగారు, గోపీగారు

పరిశోధన రంగంలో తమ అనుభవాన్ని బట్టి మంచి అభిప్రాయాలను వెల్లడించారు. ప్రాచీన-ఆధునిక సాహిత్యాల విషయంలో మన విశ్వవిద్యాలయాలన్ని సమదృష్టితోనే ప్రవర్తిస్తున్నాయి. అయితే కొన్ని విశ్వవిద్యాలయాలకు ఒక పేరు వచ్చింది. ఏమనంటే ఉస్మానియా అంతా ఫోక్-శ్రీవేంకటేశ్వర అంతా లాంగ్వేజి-నాగార్జున భాషావ్యాకరణం-ఇలాగా అన్నమాట. కాకతీయ అంతా ఆధునికమంటారు. మా విషయంలో మాత్రం ఇది నిజమే. దాదాపు అరవై థీసిసులు వస్తే అందులో 50 ఆధునిక సాహిత్య విషయాలకు సంబంధించినవే.

ఇంత కృషి జరుగుతున్నందుకు ఎంత సంతోషంగా వుందో జరుగుతున్న విధానం అంత సంతృప్తికరంగా లేదు. దీనికి ప్రధాన కారణాలు రెండు ఒకటి. మెథడాలజీ, అంటే పద్ధతి, సలక్షణంగ లేకపోవటం. రెండు అవుట్‌లుక్-పాయింట్ ఆఫ్ వ్యూ. అంటే దృక్పథం, లేకపోవటం, ఈ రెండు లోపాలను మనం గుర్తించాం. కాని వాటిని పరిదిద్దుకోలేకపోతున్నాం అందుకు కారణమేమిటంటే ఏమిటి చెప్పటం? మనమంతా మేధావులం కావటమే- అంటే వ్యాఖ్యానాలు చేసే వాళ్లం కావటమన్నమాట! ఆలోచనల్లో జీవిస్తాం కాదా! మన సాంస్కృతిక నేపథ్యం మనకున్నది కదా! ఈ మేరకు మనమంతా ఆత్మాశ్రయ ఆలోచనా విధానాన్నే అవలంబిస్తాం. ఇది అనివార్యంకూడా. అయితే దీనికున్న పరిమితుల విషయంలో మన పరిజ్ఞానం బలంగావుంటే- మనమొక కచ్చితమైన వస్త్వాశ్రయ ఆలోచనా విధానానికి కట్టుబడి పనిచెయ్యగలం. కొద్దిగా వివరిస్తాను.

మనం వర్తమానంలో వున్నాం. మన ం పరిశోధించే సాహిత్యరంగం భూతకాలానికి చెందినది. ఇది ఒక్క ప్రాచీన సాహిత్యానికే కాదు ఆధునిక సాహిత్యానికి కూడా వర్తిస్తుంది. మనమీనాడు పరిశోధనకు స్వీకరించిన విషయం తప్పనిసరిగా నిన్నటికైనా పూర్తి అయిఉంటుంది. ఈనాటికి రేపటికి కూడా పూర్తికాక కొనసాగుతున్న విషయాన్ని గురించి మనం పరిశోధించటంలేదు. అందువల్ల పరిశోధన అన్నది ఎప్పుడూ నిన్నటిని గురించే వుంటుంది. నిన్నటితో సమాప్తమైన విషయం నిన్నటిదాకా వున్న కొన్ని నిర్దిష్టమైన భౌతిక పరిస్థితుల ఒత్తిడులవల్ల ప్రభావాల వల్ల అందుకనుకూలంగానో ప్రతికూలంగానో అది రూపొందింది. ప్రతికూలంగా రూపొందింది అంటే అది ఆనాటి భౌతిక పరిస్థితుల మీద తన ప్రభావముద్ర వేయడానికి ప్రభావముద్రకు అంతర్యం ఆ పరిస్థితులను సంస్కరించటం కావచ్చు. లేక సమూలంగా మార్చిడం గురించి కావచ్చు. మనం గమనించవలసినదేమిటంటే మనమున్న పరిస్థితులకంటే భిన్నమైన పరిస్థితులలో రూపొందిన విషయం గురించి మనం పరిశోధించటా ికి దిగుతున్నాం అని. మన పరిస్థితులు మన ఆలోచనలను మన వ్యాఖ్యానాలను రూపొందించాయి. ఇది పరిశోధకులమైన మనం గుర్తుంచుకోవలసిన విషయం. అంటే ఈ మేరకు మనకొక సబ్జెక్టివిజం అనేది ఉంటుంది. ఇది తప్పదు. సాహిత్యం మానవ జీవిత సంబంధాలతోనూ అందువల్ల రూపొంది సంఘర్షించుకొనే భావజాలం తోనూ నిండి వుంటుంది. ఆ మొత్తాన్ని వస్తువుగా చేసి రచయిత అయినవాడు ఒక

సాహిత్య కళారూపాన్ని తయారుచేస్తున్నాడు. ఆ రచయితకు మనందరికి వున్నట్లే ఒక సబ్జెక్టివ్ యాటిట్యూడ్ వుంటుంది. అంటే సాహిత్య కళారూపాలన్నీ కూడా ఆయా రచయితల యొక్క ఆత్మాశ్రయ దృక్పథం నుండి రూపుదిద్దుకొన్నవే అన్నమాట. మనం పరిశోధించవలసింది అలా రూపుదిద్దుకున్న వస్తువుయొక్క వాస్తవికతనుగురించి, అందువల్ల పరిశోధనకు దృక్పథం అనేది అత్యంత ప్రధానమైన అంశం. మన దృక్పథం వస్త్వాశ్రయంగా వుండేటట్లు మనం జాగ్రత్త పడుతున్నకొద్ది మన పరిశోధనలో అబ్జెక్టివిజం- వస్తుతత్వం-వాస్తవికత ప్రధానమవుతుంది.-పరిశోధనకు కావలసింది భౌతిక వాస్తవిక దృక్పథం. ఈ దృక్పథాన్ని అవలంబించడంచేత సాహిత్య కళారూపాల విషయంలో మన పరిశోధనలు రీ అసెస్‌మెంటుగానూ-రీ డిస్కవరీగానూ వుండి మానవ జీవిత సంబంధాల ఉన్నత్యభివృద్ధులకు దోహదకారులుగా వుంటాయి.

సాహిత్య కళారూపాలు సమాజగతిని రికార్డు చేస్తాయి. కాని సాహిత్యం రికార్డు చేసిన విషయాలు మాత్రమే సమాజగతిని పూర్తిగా విరూపించవు. అందువల్ల సాహిత్యాన్ని సమాజశాస్త్ర విజ్ఞానాన్ని కలిపి తులనాత్మక పరిశోధన విధానాన్ని మనం రూపొందించుకోవాలి. సాహిత్య సమాజ సంబంధాల విషయంలో మనలో మనకే ఇంకా ఒక ఏకవాక్యత కుదరలేదు. కుదిరే రోజు దగ్గరకు వస్తున్నందుకు సంతోషంగా వుంది.

పరిశోధన పద్ధతి గురించి అంటే మెథడాలజీ గురించి అవలంబించదగిన నియతి సూత్రాలను రూపొందించుకోవడానికి ఇప్పటికి కాలాతీతమైందనిపిస్తున్నది కనుక-అవని ఇకనైనా ఎంత త్వరగా అయితే అంతమంచిది. ఈ విషయంలో మా యూనివర్సిటిలో మేమొక సెమినారు చేసి ఒక సంఘాన్ని కూడా ఏర్పాటు చేసుకొన్నాం. అందులో అందరూ ప్రొఫెసర్లే నాయనికృష్ణకుమారిగారు, చేకూరి రామారావుగారు, కేతు విశ్వనాథరెడ్డిగారు, జి.వి.సుబ్రహ్మణ్యంగారూ, సుప్రసన్నాచార్యులుగారూ నేనూ, మా ఉప సంఘం- పరిశోధన పద్ధతుల గురించి పరిశోధనపత్రిక గురించి పరిశోధన సమితి గురించి ఆలోచించి వాటి ఏర్పాటు విషయమై ఒక నివేదికను సిద్ధంచెయ్యాలని సంకల్పించిందేకాని తరువాత ఏమీ చెయ్యలేక పోయింది. తెలుగు అకాడమీ వారిని ఇప్పుడు నేను ఏమి కోరుతున్నానంటే మీరు పరిశోధన రంగంలో మంచి కార్యక్రమాలు చేపడుతున్నారు. గనుక-చేపట్టాలన్న ఉత్సాహం కూడా వున్నది గనుక-తెలుగు రీసర్చి విషయమై అవలంబించవలసిన విధానాలను, తీసుకోవలసిన జాగ్రత్తలను సూచించడానికి ఒక ఉపసంఘాన్ని నియమించండి.అందులో మా సంఘ సభ్యులు ఎవ్వరూ లేకుండా మాత్రం జాగ్రత్తపడండి.

యూనివర్సిటీలలో తెలుగు సాహిత్యపరిశోధన సజావుగా జరగటానికి అనుకూలమైన పరిస్థితులు రకరకాలుగా ఉన్నాయి. అన్నింటిని కలిపి ఒక మాట చెప్పాలంటే దరిద్రం అని చెప్పవచ్చు. దారిద్ర్యం యొక్క విశ్వరూపాన్ని మనం వర్ణించలేం కదా! ఆర్థిక దారిద్ర్యమే అన్ని

రకాల దారిద్ర్యాలకు మూలం. పరిశోధన విషయాలకు సంబంధించి పరిశోధన పర్యవేక్షకులకు సంబంధించి-పరిశోధక విద్యార్థులకు సంబంధించి స్థూలంగా ఈ మన రాజ్యాంగాన్ని మూడు రకాలుగా చూడవచ్చు. ఆర్థికంగా తోడ్పడగల అత్యవసర వస్తువుగా చూడబడుతున్నది ఈనాడు పిహెచ్.డి. డిగ్రీ. అలాగే ఎం.ఫిల్., అందువల్ల పరిశోధన ఫలితాల విలువల విషయంలో మనం భిన్నాభిప్రాయాలతో వున్నాం. ఆలోచనల్లో ఆదర్శాలు ఉన్నా ఆచరణలో అందుకు వ్యతిరేకంగా పోతున్నాం. ఆధునిక సాహిత్యం గురించిన పరిశోధనను ఎంత ముందు తరం పెద్దలు విరాకరించటంచేత మేము కాస్త ముందుకు వచ్చిన తరువాత దాన్ని అంగీకరించాం అప్పటి నుంచి ఆధునిక సాహిత్య విషయ పరిశోధన శరవేగాన్ని అందుకొని దూసుకొని పోతున్నది. ఈ గాలి వేగం ఎంతదాకా పోయిందంటే-మా తరువాతి తరంవాళ్ళు వచ్చి మరి మా సాహిత్యంమీద రివర్సి చేయించి కాస్త పుణ్యం కట్టుకోరాదా అనే దాకా పోయింది. అవని జరుగుతున్నది కూడా. ఈ పని మంచిది కాదయా అని నిలబడగల స్థితిలో కూడా మనం లేం. తెలుగులో పుస్తకం రాస్తే వాటి. దానిమీద యూనివర్సిటీ తెలుగు డిపార్టమెంట్‌లో పరిశోధన చెయ్యవచ్చు. అన్న అభిప్రాయం రూఢిపడటానికి మన దోపిడం ఎంత వున్నదో మనకు తెలుసు. ఆధునిక సాహిత్యంలో పరిశోధన అనేమాటకు అర్థం మన చేతులు దాటిపోతున్నది. మన సాహిత్యం మీద మనమే పరిశోధన కూడా చేయించుకొని కళ్ళారా చూసుకొని అనందించి పోవటం మంచిదన్న అభిప్రాయంగల వాతావరణంలో మనమున్నాం. దీన్ని తట్టుకోవటం అవసరం అనుకొంటే మనం ఏం చెయ్యాలో గట్టిగా ఆలోచించుకోవాలి. ఈ విధంగా తెలుగు సాహిత్య పరిశోధనకు విషయం తరుగులేకుండా వుండటం కూడా ఒకరకమైన దారిద్ర్యమే బుచ్చిబాబుగారు గనుక ఇప్పుడుండి వుంటే నన్ను గురించి పరిశోధన చేయవూ నన్నుగురించి పరిశోధన చేయించవూ? అని ఒకటి రెండు కథలు రాసి వుండేవారు. దాన్ని అలా వుంచుదాం.

ఇతర పబ్లిక్కులో కూడా ఈనాడు పరిశోధనలు ఉద్యోగావకాశాల దృష్ట్యాదే జరుగుతున్నా. అక్కడ విద్యావిషయకమైన ప్రమాణాలు ఎలా ఎందుకు పెరిగిపోతున్నాయో కూడా మనం తెలుసుకోవలసిన అవసరం వుంది. ప్రధానమైన కారణం నాకు ఏమి కనిపిస్తుందంటే-అయా పబ్లిక్కులోని విజ్ఞానం సామాజిక సమున్నతికి జీవితావసరాలకు ఉపయోగకారి అన్న అభిప్రాయం బలంగావుంది. అలాంటి అభిప్రాయం మన సాహిత్యం గురించి అంత బలంగా లేదు. మన సాంప్రదాయికాభిప్రాయంలో వ్యాకరణ పాండిత్యమే పాండిత్యం. ఇప్పుడు చూద్దామంటే భాషాశాస్త్రవిజ్ఞానం-లింగ్విస్టిక్సన్నమాట-ప్రభుత్వం చెయ్యటానికి మొగ్గుచూపుతున్నది. కనుక మోజు అటునైవున్నది. అంటే సాహిత్యానికి సమాజ సంబంధం ఉన్నదన్న సంగతి తెలుగులోకి రాకుండానే వ్యాకరణం, భాషాశాస్త్రం అధికారం చెయ్యటంవల్ల క్రమంగా సాహిత్యానికి సమాజంతో అసలు సంబంధం వుండదన్న తప్పుడు ఆలోచనా విధానం ఒకటి తెలామణిలోకి వచ్చింది.

తాద్బగ్ధకణలక్షితమైన చైతన్య పరిధికి లోబడి విశ్వవిద్యాలయాల్లో తెలుగు సాహిత్య పరిశోధనలు జరుగవలసి వచ్చిన కారణంగా అది పలచబడి చులకనై కథానికా రచయితలకు కథాశీర్షిక మాత్రప్రయోజనకారి దశాస్థితిని అందుకొన్నది అందువల్ల తెలుగు సాహిత్య పరిశోధన విలువలను పెంచాలన్నా విలబెట్టాలన్నా ముందుగా చేయవలసిన పని సాహిత్య సమాజ సంబంధ వివేకాన్ని విజ్ఞానంగా గట్టి పునాది మీద పెంపొందించాలి. అది ఎంత పెద్దపనో అంత ముఖ్యమైనపని. అక్కడ మనం సంప్రదాయభావజాలంతోనూ అత్యాధునిక భావజాలంతోనూ సంఘర్షణలోకి దిగక తప్పదు. సాహిత్య విద్యావిజ్ఞాన రంగంలో పనిచేయవలసిన మనం మన కర్తవ్యాన్ని నెరవేర్చాలంటే రంగంలోకి దిగక తప్పదు.సమాజానికి సాహిత్యం ఎంత నిత్యావసర వస్తువో మనం ముందుగా విరూపించాలి. అందుకు తప్పనిసరిగా ఆర్థిక రాజకీయ మత తాత్విక వ్యవస్థలకు మూలమైన ఉత్పత్తి సంబంధాల లోతుపాతుల వివేకం ఎంతైనా అవసరం. సాహిత్యం ఉపరితలాంశంగా కనిపిస్తుంది. కాని నిజానికి దాని పునాదులు సమాజం యొక్క పునాదిలోపొరల్లో ఉన్నాయి. సాహిత్య పరిశోధన అంటే అదుగో ఆ లోపొరలలోకి మూసి సమాజ పరిణామంలో జీరిగిన మానవజీవిత కథావిశేషాలను సాహిత్య కళారూపాలనుండి విశ్లేషించి మావటం. ఆవిధంగా చారిత్రకంగా సమాజం యొక్క పురోగమనాన్ని గమన వేగాన్ని తెలుగులోకి తీసుకొని రావటం ద్వారా వర్తమాన సమాజ గమనాన్ని సక్రమ మార్గంలోకి వేగవంతం చేయగలుగుతాం. సాహిత్య పరిశోధన ఆ విధంగా సమాజానికి అత్యవసరమైన ప్రయోజనవంతమైన పని.

సాహిత్య పరిశోధన విషయంలో అవలంబించవలసిన చారిత్రక భౌతిక వాస్తవిక దృక్పథాన్ని అవలంబించి పనిచేయడంవల్ల సాహిత్య పరిశోధనవల్ల ఊడేరవలసిన సామాజిక ప్రయోజనం ఊడేరుతుంది. సామాజిక ప్రయోజన దూరమైన ఏ పనికీ సమాజం విలువ కట్టదు. కట్టకపోతే పోని నాకీ లోకముతో పనేమి వినుమన్నా అంతర్ముఖీనులూ అనుభూతివాదులూ అయిన భావాత కవుల ధోరణిని సాహిత్య పరిశోధకులు అవలంభించి సమాజాన్ని అది తమ పరిశోధన విలువలను శిరసావహించడం లేదని విందిస్తూ బ్రతకటం నుండి ఎంత త్వరగా విముక్తిని సాధించుకొంటే అంతమంచింది.

సాహిత్య పరిశోధనకు కావలసిన శాస్త్రీయమైన దృక్పథాన్ని మెథడాలజీని మనం చిత్తశుద్ధితో అవలంబిద్దాం పెంపొందించుకొందాం.

(తెలుగు అకాడమీ వారి తెలుగు ద్విదశాబ్ది ఉత్సవ సంచిక (1988)నుండి స్వీకృతం... కృతజ్ఞతలతో).

పరిశోధన దిక్సూచి

– ఆచార్య జి.వి.సుబ్రహ్మణ్యం
హైదరాబాదు కేంద్రీయ విశ్వవిద్యాలయం

1957లో ఉస్మానియా విశ్వవిద్యాలయం తెలుగు ఎం.ఏ., విద్యార్థులలో ప్రథమశ్రేణిలో ప్రథముడిగా ఉత్తీర్ణుణ్ణైనాను. అప్పటి ఆంధ్రశాఖాధ్యక్షులు ఆచార్య ఖండవల్లి లక్ష్మీరంజనంగారి వద్దకు వెళ్ళి పరిశోధనకోసం పి.హెచ్.డి, కోర్సులో ప్రవేశం ఇప్పించండని కోరాను. అయన ఆశ్చర్యంగానూ అగ్రహంగానూ చూచారు నావైపు. 'ఎం.ఏ., అటు వదివారో లేదో ఇటు పరిశోధన చేయాలంటారు. మీరేదైనా రంగంలో బాగా వదివి అందులో ఏదైనా నూత్నాంశాన్ని ప్రతిపాదించే ప్రతిభావ్యుత్పత్తులను సంపాదించాలి, పత్రికలలో వ్యాసాలో ప్రామాణికగ్రంథాలో వ్రాయాలి. పిటిలో ఏవైనా చేసి పరిశోధనకు ఆర్హతను మొదట సంపాదించండి. అప్పుడు మీ రడగకుండానే నేను పిలిచి పరిశోధనకు అవకాశం కలిగిస్తాను' అని అన్నారు. అయినా యూనివర్సిటీ ఫస్టువచ్చానని వరంగల్ కళాశాలలో తాత్కాలిక ఉపన్యాసకుడిగా ఉద్యోగం ఇచ్చారు. ఒకటమకుంటే మరొకటి జరిగింది. కాని, ఖండవల్లివారి మాటలు నా చెవుల్లో రింగుమంటూ ఉండేవి. మొదటి నుంచి కాస్త పౌరుషమున్న ఘటాన్ని. అందువలన ఖండవల్లి వారి చేత పిలిపించుకొనే మార్గం కోసం అన్వేషిస్తూ ఉన్నాను. అంతలో ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ వారు పోటీ రచనలకోసం 'తెలుగు సాహిత్యంలో వీరరస పోషణం' మీద పిలుపునిచ్చారు. కన్నవడి ఒక గ్రంథం వ్రాసి, అకాడమీ బహుమతిని పొందాను. ఆ విజయవార్తవిని మొదట తంతిద్వారా అభినందించింది ఖండవల్లివారే. తరువాత వాగ్రంథానికి (వీరరసం)పీఠిక వ్రాస్తూ అది పిహెచ్.డి. పట్టం తంయదగిన పరిశోధన గ్రంథంగా ప్రశంసించిందీ వారే. ఆ తరువాత పరిశోధనకు అవకాశం ఇచ్చింది వారే. అయితే, పరిశోధనాంశాన్ని ఎన్నుకోవలసి వచ్చినప్పుడు 'నేను తెలుగుసాహిత్యంలో శాంతరస పోషణం మీద చేస్తా'నన్నాను. అప్పుడాచార్యులు మీరెన్నుకొన్న అంశం మీద పర్యవేక్షణ చేసే ప్రత్యయం ఉన్నవారు ప్రస్తుతం డిపార్ట్‌మెంట్‌లో లేరు. మరేదైనా అంశం మీద చేయండి. అని సూచించారు. అప్పుడు ఆచార్య దివాకర్ల వేంకటావధానిగారితో సంప్రదించి మారన మార్కండేయ పురాణం మీద అప్పటికి ఎవ్వరూ చేయలేదు కాబట్టి దాన్ని ఖరారు చేసుకొన్నాను. మొదట్లో ఇష్టం లేకపోయినా, విశ్వనాథ వారి ఉపన్యాసం వలన మ్నార్తిని పొంది, కన్నవడి పరిశోధన చేసి నలుగురూ మెచ్చుకున్న సిద్ధాంతవ్యాసాన్ని వ్రాసి పి.హెచ్.డి, పొందాను. ఇదంతా నా పాంతగోడుగా కనిపించ వచ్చు. కాని నేను విశ్వవిద్యాలయ వ్యవస్థలో పరిశోధన చేసి పి.హెచ్.డి పొందిన వాణ్ణి. నా చరిత్ర కూడా తెలుగులో సాగిన పరిశోధన వికాస చరిత్ర స్రవంతిలో ఒక తరంగం కాతుంది. నేను సైతం పరిశోధన శతపత్రానికి ఒక రేకునై పరిఢవించాను కాబట్టి.

ఇప్పుడెవరైనా పరిశోధనాంశాన్ని ఎన్నుకోవాలని ఏ పర్యవేక్షకుడిదగ్గరకు, వెళ్లినా

శాస్త్రీయ లక్షణలక్షితమైన చైతన్య పరిధికి లోబడి విశ్వవిద్యాలయాల్లో తెలుగు సాహిత్య పరిశోధనలు జరుగవలసి వచ్చిన కారణంగా అది పలువబడి చులకనై కథానికా రచయితలకు కథాశిల్పిక మాత్రప్రయోజనకారి దశాస్థితిని అందుకొన్నది అందువల్ల తెలుగు సాహిత్య పరిశోధన విలువలను పెంచాలన్నా నిలబెట్టాలన్నా ముందుగా చేయవలసిన పని సాహిత్య సమాజ సంబంధ వివేకాన్ని విజ్ఞానంగా గట్టి పునాది మీద పెంపొందించాలి. అది ఎంత పెద్దపనో అంత ముఖ్యమైనపని. అక్కడ మనం సంప్రదాయభావజాలంతోనూ అత్యాధునిక భావజాలంతోనూ సంఘర్షణలోకి దిగక తప్పదు. సాహిత్య విద్యావిజ్ఞాన రంగంలో పనిచేయవలసిన మనం మన కర్తవ్యాన్ని నెరవేర్చాలంటే రంగంలోకి దిగక తప్పదు.సమాజానికి సాహిత్యం ఎంత నిత్యావసర వస్తువో మనం ముందుగా నిరూపించాలి. అందుకు తప్పనిసరిగా ఆర్థిక రాజకీయ మత తాత్విక వ్యవస్థలకు మూలమైన ఉత్పత్తి సంబంధాల లోతుపాతుల వివేకం ఎంతైనా అవసరం. సాహిత్యం ఉపరితలాంశంగా కనిపిస్తుంది. కాని నిజానికి దాని పునాదులు సమాజం యొక్క పునాదిలోపొరల్లో ఉన్నాయి. సాహిత్య పరిశోధన అంటే అదుగో ఆ లోపొరలలోకి మానవ సమాజ పరిణామంలో జీరిగిన మానవజీవిత కథావిశేషాలను సాహిత్య కళారూపాలనుండి విశ్లేషించి మాపటం. ఆవిధంగా చారిత్రకంగా సమాజం యొక్క పురోగమనాన్ని గమన వేగాన్ని తెలుగులోకి తీసుకొని రావటం ద్వారా వర్తమాన సమాజ గమనాన్ని సక్రమ మార్గంలోకి వేగవంతం చేయగలుగుతాం. సాహిత్య పరిశోధన ఆ విధంగా సమాజానికి అత్యవసరమైన ప్రయోజనవంతమైన పని.

సాహిత్య పరిశోధన విషయంలో అవలంబించవలసిన చారిత్రక భౌతిక వాస్తవిక దృక్పథాన్ని అవలంబించి పనిచేయడంవల్ల సాహిత్య పరిశోధనవల్ల ఊడేరవలసిన సామాజిక ప్రయోజనం ఊడేరుతుంది. సామాజిక ప్రయోజన దూరమైన ఏ పనికీ సమాజం విలువ కట్టదు. కట్టకపోతే పోనీ నాకీ లోకముతో పనేమి వినుమన్నా అంతర్ముఖీనులూ అనుభూతివాదులూ అయిన భావాడ కవుల ధోరణిని సాహిత్య పరిశోధకులు అవలంభించి సమాజాన్ని అది తమ పరిశోధన విలువలను శిరసావహించడం లేదని నిందిస్తూ భ్రుతకటం నుండి ఎంత త్వరగా విముక్తిని సాధించుకొంటే అంతమంచింది.

సాహిత్య పరిశోధనకు కావలసిన శాస్త్రీయమైన దృక్పథాన్ని మెథడాలజీని మనం చిత్తశుద్ధితో అవలంబిద్దాం పెంపొందించుకొందాం.

(తెలుగు అకాడమీ వారి తెలుగు ద్విదశాబ్ది ఉత్సవ సందర్భ (1988)మండి స్వీకృతం... కృతజ్ఞతలతో).

పరిశోధన దిక్సూచి

– ఆచార్య జి.వి.సుబ్రహ్మణ్యం
హైదరాబాదు కేంద్రీయ విశ్వవిద్యాలయం

1957లో ఉస్మానియా విశ్వవిద్యాలయం తెలుగు ఎం.ఏ., విద్యార్థులలో ప్రథమశ్రేణిలో ప్రథముడిగా ఉత్తీర్ణుణ్ణైనాను. అప్పటి అంధ్రశాఖాధ్యక్షులు ఆచార్య ఖండవల్లి లక్ష్మీరంజనంగారి వద్దకు వెళ్ళి పరిశోధనకోసం పి.హెచ్.డి, కోర్సులో ప్రవేశం ఇప్పించండని కోరాను. అయన ఆశ్చర్యంగానూ అగ్రహంగానూ చూచారు నావైపు. 'ఎం.ఏ., అటు వదివారో లేదో ఇటు పరిశోధన చేయాలంటారు. మీరేదైనా రంగంలో బాగా వదివి అందులో ఏదైనా నూత్నాంశాన్ని ప్రతిపాదించే ప్రతిభావ్యుత్పత్తులను సంపాదించాలి, పత్రికలలో వ్యాసాలో ప్రామాణికగ్రంథాలో వ్రాయాలి. వీటిలో ఏవైనా చేసి పరిశోధనకు అర్హతను మొదట సంపాదించండి. అప్పుడు మీ రడగకుండానే నేను పిలిచి పరిశోధనకు అవకాశం కలిగిస్తాను' అని అన్నారు. అయినా యూనివర్సిటీ ఫస్టువచ్చానని వరంగల్ కళాశాలలో తాత్కాలిక ఉపన్యాసకుడిగా ఉద్యోగం ఇచ్చారు. ఒకటమకుంటే మరొకటి జరిగింది. కాని, ఖండవల్లినారి మాటలు నా చెవుల్లో రింగుమంటూ ఉండేవి. మొదటి నుంచీ కాస్త పొరుషమున్న ఘటాన్ని. అందువలన ఖండవల్లి వారి చేత పిలిపించుకొనే మార్గం కోసం అన్వేషిస్తూ ఉన్నాను. అంతలో ఆంధ్రప్రదేశ్ సాహిత్య అకాడమీ వారు పోటీ రచనలకోసం 'తెలుగు సాహిత్యంలో వీరరస పోషణం' మీద పిలుపునిచ్చారు. కష్టపడి ఒక గ్రంథం వ్రాసి, అకాడమీ బహుమతిని పొందాను. ఆ విజయవార్తనిని మొదట తంతిద్వారా అభినందించింది ఖండవల్లివారే. తరువాత నాగ్రంథానికి (వీరరసం)పీఠిక వ్రాస్తూ అది పిహెచ్.డి. పట్టం తుయదగిన పరిశోధన గ్రంథంగా ప్రశంసించింది వారే. ఆ తరువాత పరిశోధనకు అవకాశం ఇచ్చింది వారే. అయితే, పరిశోధనాంశాన్ని ఎన్నుకోవలసి వచ్చినప్పుడు 'నేను తెలుగుసాహిత్యంలో శాంతరస పోషణం మీద చేస్తా'వన్నాను. అప్పుడాచార్యులు మీరెన్నుకొన్న అంశం మీద పర్యవేక్షణ చేసే ప్రత్యయం ఉన్నవారు ప్రస్తుతం డిపార్ట్‌మెంట్‌లో లేరు. మరేదైనా అంశం మీద చేయండి. అని మాచించారు. అప్పుడు ఆచార్య దివాకర్ల వేంకటావధానిగారితో సంప్రదించి మారన మార్కండేయ పురాణం మీద అప్పటికి ఎవ్వరూ చేయలేదు కాబట్టి దాన్ని ఖరారు చేసుకొన్నాను. మొదట్లో ఇష్టం లేకపోయినా, విశ్వనాథ వారి ఉపన్యాసం వలన స్ఫూర్తిని పొంది, కష్టపడి పరిశోధన చేసి నలుగురూ మెచ్చుకున్న సిద్ధాంతవ్యాసాన్ని వ్రాసి పి.హెచ్.డి, పొందాను. ఇదంతా నా సొంతగోడుగా కనిపించ వచ్చు. కాని నేను విశ్వవిద్యాలయ వ్యవస్థలో పరిశోధన చేసి పి.హెచ్.డి పొందిన వాణ్ణి. నా చరిత్ర కూడా తెలుగులో సాగిన పరిశోధన వికాస చరిత్ర స్రవంతిలో ఒక తరంగం కాతుంది. నేను సైతం పరిశోధన శతపత్రానికి ఒక రేకునై పరిఢవించాను కాబట్టి.

ఇప్పుడెవరైనా పరిశోధనాంశాన్ని ఎన్నుకోవాలని ఏ పర్యవేక్షకుడిదగ్గరకు, వెళ్లినా

ముందుగా అడిగే ప్రశ్నలు రెండు. ఏరంగంలో పరిశోధన చేయబోతున్నారని మొదట అడుగుతారు. ఆ ప్రశ్నకు సమాధానం విన్న తరువాత ఆ రంగంలో ఏం జరిగిందో వెలుదండ నిత్యానందరావు గారి విశ్వవిద్యాలయాల్లో తెలుగు పరిశోధన గ్రంథం చూచారా? ఏమైనా మిగిలినట్లు, మీరు చేయదగింది ఉన్నట్లు భావిస్తున్నారా? అని ప్రశ్నిస్తారు. డాక్టర్ నిత్యానంద రావు ఒక ఆచార్యుడు కాడు (ఇంకా కాలేదని భావం); ఏ పరిశోధన సంస్థకు డైరెక్టరూ కాదు. ఒక అధ్యాపకుడు మాత్రమే అయినా తెలుగులో పరిశోధన ప్రవక్తి వచ్చినప్పుడెల్లా అతని పేరు స్మరిస్తున్నారు. ఎందుకు?

విశ్వవిద్యాలయాల్లో జరుగుతున్న పరిశోధనను గురించి, కవీనం పరిశోధనాంశాల పట్టిక గురించి తెలుసుకుందామంటే ఆ వ్యవస్థలు సమాచారాన్ని అందించకలిగే బులెటిన్లుకూడా తీసికొని రా(లే)ని స్థితిలో ఉన్నాయి. ఒకప్పుడు తెలుగు అకాడమి, మరొకసారి సాహిత్య అకాడమి ఈ పని చేసి బాటలు చూపించాయి. ఆ తరువాత ప్రతియేటా దాదాపు 200మంది పరిశోధకులు రంగంలో ప్రవేశిస్తున్నా వారికిగాని, వారిని గురించి కాని ఎటువంటి సమాచారం అందించే యత్నం జరుగలేదు. విశ్వవిద్యాలయాలకు పట్టని ఈ సామగ్రి సేకరణను చేపట్టి హాబీగా సాగిస్తూ పరిశోధకులకు ఊరట కలిగిస్తూన్నారు డాక్టర్ నిత్యానందరావుగారు. ఇటువంటి సూచిని తయారుచేసి కవీనం ఎం.ఫిల్. డిగ్రీపొందాలన్న దురాశ కూడా నిత్యానందరావుగారికి కలగనందుకు అభినందించాలి.

మరొక విశేషమేమంటే–నిత్యానందరావు ఎప్పటికప్పుడు సమగ్ర సమాచారంతో సూచిని పరిష్కరించి, ప్రమరిస్తుంటారు కాబట్టి అవని విశ్వవిద్యాలయాలు చేపట్టటం మానివేశాయి. అంటే వెలుదండ వారి కృషిని వ్యవస్థలు కూడా వ్యంగ్యంగా గుర్తించాయని సంతోషించాలో–వ్యవస్థలు కవీన ధర్మాన్ని సైతం నిర్వహించకుండా మొగం తప్పించుకొని తిరుగుతున్నాయని విచారించాలో తెలియదు. ఒకటి మాత్రం నిజం. నిత్యానందరావు అసలు ఇటువంటి పని వ్యక్తిగా ఎత్తుకోవడమే తప్పుకదా? ఎత్తుకున్నందుకు (పుణ్యానికో పాపానికో) జీవితాంతం ఈ సూచిని తయారుచేస్తూనే ఉండాలి. ఆయనే, ఏ తంటా లైనావడి ప్రమరింపుకుంటూ ఉండాలి. ఇది ఎంగిలి పడిపోయింది. ఏ విశ్వవిద్యాలయం ముట్టుకోదు.

హైదరాబాదు విశ్వవిద్యాలయంలో నేను ఆలోకన 1985ను ప్రమరించాను. ప్రతియేటా వెలువడుతున్న సాహిత్యాంశాల సూచి అది. మొదటి పంచిక వచ్చింది. ప్రభుత్వం చేయని పనిని ఒక తెలుగు శాఖ చేసిందని లోకమంతా హర్షించింది. 'అది మీరు చేయతగిన పనికాదు కాబట్టి మానేయండి' అని శాసించి, ప్రమరించిన గ్రంథాలన్నింటిని వినియోగానికి రాకుండా జప్తు చేయించి దాచి పెట్టించింది అప్పటి యాజమాన్యం. తెలుగు పరిశోధన సూచికే విశ్వవిద్యాలయాలకూ మొదటినుంచీ చుక్కెదురే. అయినా లోకంలో పాద్దుపాడవకమానుతుందా? విశ్వవిద్యాలయాల మీద ఈ నీడలు వడక మానతాయా? కడుపు తరుక్కుంటే కాళ్ళమీద వడుతుంది. ఎందుకులెండి!

తెలుగులో పరిశోధన ప్రధానంగా నాలుగు వ్యవస్థల నాశ్రయించిసాగుతోంది. 1.విశ్వవిద్యాలయాలలో డిగ్రీకోసం పరిశోధన విద్యార్థులు చేసే పరిశోధన. 2.యుజిసివారి

సహకారంతో పరిణత పరిశోధకవిద్వాంసులు చేపట్టే పరిశోధన. 3.పరిశోధన సంస్థలలో ఉద్యోగులైన పరిశోధకులు సాగించే వ్యష్టి, సమష్టి పరిశోధన 4 పరిశోధన ప్రవృత్తి సహజంగా ఉన్నవారు స్వయంకృషితో సాగించే పరిశోధన. ఈ నాలుగింట్లో ఉత్తరోత్తరాలు బలీయాలని ఘంటాపథంగా చెప్పవచ్చునేమో! ఎందువల్లనంటే విశ్వవిద్యాలయ విద్యార్థులు చేసే పరిశోధన ఆయాసంస్థల నియమాలకు లోబడి డిగ్రీలకోసం సాగేది. అచ్చమైన పరిశోధన ప్రమాణాలతో సమీక్షిస్తే మార్కులతో కొలిచేదీ, సగంశాతం మార్కులువస్తే పరిశోధనగా గుర్తించేదీ అయిన పరీక్షవ్యవస్థ పరిశోధనే యొక్క విలువను నిర్ధారించలేదు. డిగ్రీలు పుచ్చుకొన్నా ఆపైచదువులకోసం ప్రత్యేకంగా ప్రవేశపరీక్షలు వ్రాస్తేకాని ఆర్హత ఉండబోదని నిర్ణయించే నేటి పరీక్షావ్యవస్థలో డిగ్రీలకంటే ప్రవేశపరీక్షలకే ప్రామాణికత్వం ఏర్పడుతోంది కదా! అందువలన పరిశోధన డిగ్రీలుకూడా అసలు పరిశోధన చేయడానికి పూనుకునేవారికి ప్రవేశ పరీక్ష వ్రాసే ఆర్హత నిచ్చేవనే అభిప్రాయం లోకానికి కలిగించాయి విశ్వవిద్యాలయాలు. అందువల్లనే ఒకప్పుడు విశ్వవిద్యాలయ విద్వాంసులు చేసిన పరిశోధనల కున్న గౌరవం, ప్రమాణం ఇప్పుడు ప్రజలలో లేవు. దానికి విశ్వవిద్యాలయ వ్యవస్థా గత పరిశోధన విధానాలే కారణం. ఇది ఒక తెలుగునకు సంబంధించిన అంశమే కాదు ప్రపంచమంతా వ్యాపించి ఉన్న జాడ్యం. డిగ్రీలిచ్చే పరిశోధనలపై ఇటువంటి అభిప్రాయాలన్నీ పాక్షికాలనీ, కావాలని విశ్వవిద్యాలయాలపై బురద చల్లే మేధావుల కుహనా ప్రగల్భాలనీ త్రోసివేయవచ్చు. కాని, వాస్తవం మాత్రం మర్చిపోలేము. పరిశోధనకు పరీక్షవిధానం ప్రమాణం కాదు. ప్రమాణాన్ని వట్టి ప్రయోగానికి గౌరవం ఏర్పడుతుంది. అయితే మరొక సత్యం కూడా గుర్తుంచుకోవాలి. పరీక్షావిధానంలో కూడా ఉత్తమ పరిశోధన వెలువడవచ్చు. అది ఆ విద్యాగౌరవం వలన కాదు. పరిశోధకుని ప్రజ్ఞవలన. అతడు ప్రతిపాదించే వినూత్న సిద్ధాంతం వలన–లేదా– సమన్వయం వలన. డిగ్రీలు ఈనాడు జీవనోపాధికి ప్రమాణాలైనవే కాని ప్రతిభా పాండిత్యాలకు కావని అందరూ అనుకొంటున్న వాస్తవం. అందువలన విశ్వవిద్యాలయ వ్యవస్థ సృష్టించిన డిగ్రీలెన్ని అనికాదు అసలైన కొంత. ఎన్ని నిజమైన పరిశోధనలు ఆవ్యవస్థ కూడా ఆవిష్కరింప గలిగిందన్నదే కొలమానంగా పరిగణింపబడుతోంది.

పి.హెచ్.డి., డిగ్రీతో పరిశోధకుడు ఎక్కడికి వెళ్లినా అతడిని ఎదుర్కొంటున్న మరొక ప్రశ్న 'డాక్టరేట్ వచ్చిన తరువాత పరిశోధన ఎంత చేశారు?' అని. పోస్ట్ డాక్టరల్ రీసెర్చి చేయడమే పరిశోధన ప్రవృత్తికి ప్రమాణమని ఈ ప్రశ్న వెనుక ఉన్న అంతరార్థం. అంటే పరిశోధకుడికి డిగ్రీకాదు ముఖ్యం పరిశోధన ప్రవృత్తి. అది జీవితాంతం సాగవలసిన జిజ్ఞాస. ఆ పరిశోధనాగ్ని అంతరంగంలో జ్వలింపచేయగలిగిందే డిగ్రీ. డిగ్రీతో ఆరిపోయే పరిశోధన ప్రవృత్తి అగ్గిపుల్ల. ఆ తరువాత కూడా సాగేది పవనాగ్ని. యుజిసి వారు ఈ పరిశోధన ప్రవృత్తిని పరిరక్షిద్దామని ఎన్నో పథకాలు ప్రవేశ పెడుతున్నారు. పరిశోధకులకు మేజర్, మైనర్ రీసెర్చి ప్రాజెక్టుల ద్వారా ఉదారంగా అందిస్తున్నారు. అయినా, ప్రాజెక్టులన్నీ ప్రయోజనాత్మకాలైన పరిశోధన ఫలితాంశాలను అందించటం లేదు. ఎక్కువ శాతం ఈ పథకాలు బూడిదలో పోసిన పన్నీరుగానే మిగిలి పోతున్నాయి. పరిశోధన ప్రవృత్తితో పాటు

చిత్తశుద్ధి ఉంటేనే తప్ప, సామాజిక బాధ్యతను గుర్తిస్తే తప్ప ప్రభుత్వంవారిచ్చే ఇటువంటి పరిశోధన వేతనాలు సత్ఫలితాలు పొందలేవు.

ఇక పరిశోధన సంస్థల గురించి విశేషంగా చెప్పవలసింది అంతగా తెలుగులో కనపడడంలేదు. ఈ సంస్థలు సాధారణంగా సామూహిక పరిశోధన వ్యవస్థను పోషించడానికి కృషిచేస్తుంటాయి. విశ్వవిద్యాలయాలలోని తెలుగు శాఖలుకూడా ఇటువంటి కృషిని చేస్తే యుజిసి ఆర్థిక సహాయం అందిస్తోంది. అయితే ఆంధ్రమహాభారత సంశోధిత ప్రతి వంటి సామూహిక పరిశోధనలు ఎన్ని వచ్చాయి? నాకు తెలిసినంత వరకు పరిశోధన వ్యవస్థలు వ్యక్తుల పరిశోధకులకు దోహదం చేసేవిగానే సాగుతున్నాయి. కాని సంఘటిత పరిశోధన ప్రాజెక్టులకు ఫలవంతంగా వెలికి తీసికొని ఫలితాంశాలను సాహిత్యలోకానికి అందించలేకపోతున్నాయి. తెలుగుకు సంబంధించినంత వరకు ఏ పరిశోధనసంస్థ కూడా ఒక కొత్త దృక్పథాన్ని కాని, అన్వయాన్ని కాని, విశ్లేషణను కాని, చివరకు పనికివచ్చే సామాగ్రిని కాని అందించలేకపోయింది. కాగా తన లక్ష్యాల్లో పరిశోధన అనేది ప్రధానం కాకపోయినా, ఉన్నంతలో తెలుగు అకాడమీ ఈ రంగంలో ప్రయోజనాత్మక పరిశోధన సామాగ్రిని అందించడానికి యత్నించింది. ఆ సంస్థ పాత్ర అందుకు అభినందనీయం. ఈ వ్యవస్థలను దుయ్యబట్టడం కాదు ఇక్కడ ప్రస్తుతం. వ్యవస్థలు సాధించ వలసిన ప్రమాణాలను, లక్ష్యాలను అవి సాధించలేకపోయాయని చెప్పటమే తాత్పర్యం. అయితే, ఈ వ్యవస్థ లలోనుండి ఉత్తమ పరిశోధనలు అసలు రాలేదని చెప్పలేము. వచ్చాయి. అవి ప్రజల గుర్తింపు పొందాయి, పొందుతున్నాయి. అవి సంఖ్యలో పరిమితం అయినా అవి పరిశోధకుని ప్రతిభా వ్యుత్పత్తుల వలన ప్రకాశించాయే కాని వ్యవస్థలలో అతడు పొందిన శిక్షణవలన కాదని జగమెరిగిన సత్యం.

ఈ వ్యవస్థల అవస్థలను పొందకుండా, పొంతంగా పరిశోధనలు సాగించిన వ్యక్తులే సాహిత్యానికి ఎక్కువగా మూల్యాంశాలను, దృక్పథాలను, సమన్వయాలను, సిద్ధాంతాలను, పరిశోధన సామగ్రిని అందించారనటం అబద్ధంకాదు. కొమర్రాజు లక్ష్మణరావు, వేటూరి ప్రభాకరశాస్త్రి వంటి ఒకతరం మనకందించిన పరిశోధన సామగ్రి, సమన్వయ మాత్రాలు విశ్వవిద్యాలయాలకు బాటలు మాపాయి. నిడుదవోలు వెంకట్రావు, భద్రిరాజు కృష్ణమూర్తిలాంటివారు విశ్వవిద్యాలయాలయాల్లో ఉన్నా వ్యక్తులుగా వేసిన పరిశోధనల వల్లనే ప్రసిద్ధి కెక్కారు. ఆరుద్ర, బి.యన్.శాస్త్రి లాంటివారిని ప్రశంసించేటప్పుడు విశ్వవిద్యాలయాలు చేయని, చేయలేని కృషిని వారు వ్యక్తులుగా చేశారని పేర్కొంటూ ఉన్నాం. వీరందరిలాగే ఈనాడు వ్యక్తులుగా పరిశోధనరంగంలో, విమర్శరంగంలో గుర్తింపు పొందినవారు ఎందరో ఉన్నారు. వ్యవస్థాగతమైన పరిశోధనలు లాంఛనాలుగానూ, వ్యక్తిగతమైన పరిశోధనలు శక్తిమంతాలుగానూ సమాజంలో గుర్తింపు పొందుతున్న రోజులలో మనమున్నాం. వ్యక్తి పరిశోధనకు కలుగుతున్న గుర్తింపు విశ్వవిద్యాలయ వ్యవస్థాగతమైన పరిశోధనకు ఎందుకు రావటంలేదని విశ్లేషించుకొనే తరుణంలో మనం ఉన్నాం. అందుకు ఎన్నో కారణాలున్నాయి. వాటన్నింటిలో ప్రాథమికమైనది పరిశోధనకు

కింకమైనది అయిన పరిశోధనాంశ సూచిని కూడా తయారుచేసికొన లేని దయనీయమైన స్థితి మొదట లెక్కింపతగింది. డాక్టర్ వెలుదండ నిత్యానందరావుగారు ఆ కందకాలు త్రవ్వే పరిశోధక కార్మికుడుగా తెలుగువారికి స్నేహితుడుకావటం పరిగణనీయం.

★★★

ప్రతివనికీ కొన్ని పరిధులు, పరిమితులు, ప్రయోజనాలూ ఉంటాయి. నిత్యానంద రావుగారు సంకలనం చేసిన విశ్వవిద్యాలయాల్లో తెలుగు పరిశోధన అనే ఈ సూచికి కూడా దాని పరిధులు, పరిమితులు దానికి ఉన్నాయి. ఉదాహరణకు నేను పరిశోధనాత్మక గ్రంథ, వ్యాస రచనలు చేశాను. విమర్శాత్మక రచనలు చేశాను. విశ్వవిద్యాలయంలో పీహెచ్.డి. డిగ్రీ కోసం ఒక సిద్ధాంతవ్యాసం వ్రాశాను. తెలుగులో వెలువడిన పరిశోధన గ్రంథాదులకు సంబంధించిన విస్తృత విషయసూచిని తయారుచేయడం వెలుదండ వారి లక్ష్యం కాదుకాబట్టి ఈ సూచిలో నా సిద్ధాంతవ్యాసం మాత్రమే పేర్కొనబడి ఉంటుంది. నా వీరరసం, రపోల్లాసం, ఆంధ్రసాహిత్య విమర్శపై ఆంగ్లప్రభావం, సాహిత్య చరిత్రలో చర్చనీయాంశాలు మొదలైన రచనలు ఈ సూచిలో రావు. ఎందువల్ల? విశ్వ విద్యాలయాలలో ఎం.ఫిల్., పి.హెచ్.డి.,వట్టంకోసం వ్రాయబడిన సిద్ధాంతవ్యాసాలే ఈ సూచిలో చోటు చేసుకుంటాయి కాబట్టి. అంతేకాదు, ఇందులో సిద్ధాంతగ్రంథ శీర్షికలే ఉంటాయి కానీ, వాటి స్వరూపస్వభావాలూ, ప్రతిపాద్యాంశాలూ, మాత్మాంశాలూ పేర్కొనబడి ఉండవు. ఇవన్నీ ఉంటే అది సూచి కంటే విస్తృతమైన ప్రక్రియ అవుతుంది. కాని, వెలుదండవారు ఏర్పరుచుకున్న పరిధులు దానిని ప్రస్తుత రూపానికి పరిమితం చేశాయి. అయినా, ప్రస్తుత ప్రయత్నం తక్కువైనది కాదు. ఆర్థికంగా మధ్య తరగతికి చెందిన డా.వెలుదండ వారికున్న ఆర్థిక పరిమితులే ఈ రూపానికి కారణాలై ఉండవచ్చు. పిండికొద్ది రొట్టె.

ఈ సూచి పరిశోధకులకు ఉపయోగపడుతుంది–ముఖ్యంగా మూడు దశలలో మొదటిదశ – పరిశోధన రంగాన్ని (Area of research) ఎన్నిక చేసుకోవటంలోనూ, అందులో ఎన్ని అంశాలమీద పరిశోధన జరిగిందో మదింపు చేసికొనటంలోనూ, తనకేయే అంశాలపై పరిశోధన చేయడానికి వీలున్నదో అంచనా వేసికొనటంలోనూ ఎంతో తోడ్పడుతుంది. రెండవ దశ. ఎన్నుకున్న అంశంమీద సామగ్రి సేకరించవలసి వచ్చినప్పుడు తన ప్రత్యేకరంగంలోనూ, అనుబంధ రంగాల్లోనూ ఎటువంటి కృషి జరిగిందో తెలిసికొనడానికి తగిన సిద్ధాంత గ్రంథవివరాలు ఈ సూచినుండి గ్రహించవచ్చును. మూడవదశ :– ఒక రచయితను గురించి కాని, యుగాన్ని గురించి కాని, ఉద్యమాన్ని గురించి కాని, ఒక రచనను గురించికాని – లేదా అటువంటి విశిష్టాంశాలను గురించికాని పరిశోధనలు ఎన్ని దృక్కోణాలతో, ఎంత వైవిధ్యంతో జరగడానికి వీలుందో ఈ సూచిలో సంకలనకర్త చేసిన విశ్లేషణ వల్ల, వర్గీకరణ వల్ల తెలుసుకోడానికి వీలుంటుంది. అయా పరిశోధనలు ఏ కాలాల్లో వెలువడ్డాయో స్పష్టమౌతుంది. ఏయే రంగాలలో ఎవరు నిష్ణాతులో తేట పడుతుంది. సిద్ధాంతగ్రంథ ప్రపంచాన్ని చూడటానికి ఏర్పరచిన సాహితీగవాక్షం ఈ పరిశోధనాంశసూచి!

ఈ గ్రంథం వస్తు దృష్టితో వర్గీకరింపబడిన పరిశోధనాంశ సూచిగా చెప్పబడింది. అంటే వస్తుదృష్టితో వర్గీకరించటం ఈ గ్రంథ నిర్మాణ స్వభావం. సూచికలను తయారు చేయడంలో అయిదు పద్ధతులు ప్రచారంలో ఉన్నాయి. 1.అంశాలనన్నింటినీ అకారాదిక్రమంలో కూర్చటం. 2.కాలక్రమాన్ని బట్టి కూర్చటం. 3.ఎన్నుకున్న సూచికి ఏదైనా ప్రత్యేక ప్రయోజనముంటే దానికి అనుకూలంగా అమర్చటం. 4 భాషలకు, ప్రక్రియలకు, పద్ధతులకు, శైలులకు ప్రాధాన్యమిచ్చి వర్గీకరించి అమర్చటం. 5.ఏ పద్ధతిని ఎన్నుకొన్నా కొన్ని లాభనష్టాలు తప్పవు కాబట్టి ఎక్కువ ఉపయోగమున్న ఒక పద్ధతిని ఏర్పరుచుకొని దాని కనుగుణంగా అంశాలను వర్గీకరించి అమర్చటం. ఈ అయిదింటిలో డాక్టర్ వెలుదండ నిత్యానందరావుగారు చివరి పద్ధతిని పాటించినట్లున్నారు. ఈ పద్ధతిలో ఉపయోగ దృష్టి అధికంగా ఉంటుంది. శాస్త్రీయంగా ఉండికూడా ఉపయోగం తక్కువైన దానికంటే, శాస్త్రీయతను ఉపయోగ దృష్ట్యా వడలించుకొన్న పరిశోధనపద్ధతిగా అయిదవది అందరికీ అందుబాటులో ఉండేది. అదెలాగో గమనిద్దాం.

ఈ సూచిని అకారాది క్రమంలో అమర్చారనుకుందాం. సిద్ధాంతవ్యాసం పేరు తెలిస్తే తప్ప సూచిని వెంటనే ఉపయోగించలేము. ఒక అంశంమీద జరిగిన పరిశోధనలను తెలుసుకుందామని ఒక్కచోట వీలుపడదు. సూచి డిక్షనరీ లాంటిదికాదు. ఉపయుక్త గ్రంథ సూచి అకారాదిక్రమంలో ఉంటుంది సామాన్యంగా. అయినా అదికూడా ఏదైనా సౌకర్యంకోసం భాష, ప్రక్రియ, మొదలైన వాటితో వర్గీకరింపబడినా అది పరిణామంలో పరిమితంగా ఉంటుంది కాబట్టి ఇబ్బంది ఎక్కువగా ఉండదు. వేల సంఖ్యమీద ఉన్న ఈ సూచికి అకారాదిక్రమ పద్ధతిలో ఉంటే అయోమయం కలిగిస్తుంది పరిశోధకుడికి. అందువల్ల డా॥వెలుదండ ఆ పద్ధతిని స్వీకరించలేదనుకుంటాను.

కాలక్రమాన్ని పట్టి మొత్తం సూచిని తయారుచేశారని అనుకుందాం. ఒక్కొక్క సంవత్సరంలో ఎన్ని సిద్ధాంతవ్యాసాలొచ్చాయో తెలుస్తుంది. కాని, పరిశోధనకు అది చాలదు. ప్రతి సంవత్సరంలో వచ్చిన సిద్ధాంతవ్యాసాలను వస్తుదృష్ట్యా విభజించినప్పుడే అది ఎక్కువగా ఉపయోగపడుతుంది. కాబట్టి, ప్రతియేటా వచ్చే సిద్ధాంతవ్యాసాలను వర్గీకరించిన దానికంటే మొత్తం సిద్ధాంతవ్యాసాలనే వర్గీకరించి చూపించటం మేల్తరమౌతుంది.

ఈ సూచికి ఏదైనా ప్రత్యేక ప్రయోజనమున్నదా? అన్నది ఒక ప్రశ్న. ప్రత్యేక ప్రయోజనంకంటే ప్రధాన ప్రయోజనాన్ని పేర్కొనటం సులభమేమో! సైన చెప్పినట్లు ఈ సూచి మొదటి దశకు సంబంధించిన పరిశోధకులకు ఎక్కువగా ఉపయోగపడుతుంది. పరిశోధన అంశాన్ని ఎన్నుకొనేవారికి మార్గదర్శిగా ఉండే సామగ్రి ఇందులో లభ్యం అవుతుంది. అది పరిశోధన ప్రాథమిక దశ. ఆ దశలో పరిశోధకుడికి పండు ఒలిచి చేతిలో పెట్టేటట్లు ఉండాలి సూచి. ఈ ప్రధాన ప్రయోజనమే ఈ సూచి లక్ష్యం. వర్గీకరణమంతా దీనిమీద ఆధారపడి ఉన్నట్లు స్పష్టం! భాషలకూ, ప్రక్రియాదులకూ ప్రాధాన్యమిచ్చే పద్ధతికూడా పాక్షికంగా ఈ గ్రంథ వర్గీకరణంలో ఇమిడి పోయింది. అన్నీ కలుపుకుంటూ సౌకర్యానికి సంబంధించిన వర్గీకరణాన్ని పాటించటం ఇందులోని నిర్మాణ మర్మం.

తెలుగుసాహిత్యంలోపరిశోధన చేయతలచుకొన్న విశ్వవిద్యాలయ పండితుడు పరిశోధన రంగాన్ని ఎన్నుకునే యత్నంలో మొట్టమొదట ప్రాచీన సాహిత్య చరిత్ర యుగాలను స్మరణకు తెచ్చుకుంటారు. అటువంటి వారికి ఈ సూచిలోమొదటి ఎనిమిది అంశాలూ తోడ్పడుతాయి. చారిత్రక, సామాజిక, పదకవితా దృక్పథాలతో గమనించే వారికి వాగ్గేయకారులు, వేమన, వీరబ్రహ్మం ఆకర్షించటం గమనించవచ్చు. అందువలన ఆ ముగ్గురికీ మూడు శీర్షికలు సూచిలో ఏర్పడ్డాయి.

ఆధునిక సాహిత్య చరిత్రలో యుగ విభజనం స్థిరపడలేదు. ఎవరికి తోచినట్లు వారు చరిత్రను విభజిస్తున్నారు. అందువలన ఆధునిక సాహిత్యంలో జరిగిన పరిశోధనను ప్రాచీన సాహిత్య పరిశోధనలాగా యుగ దృష్టితో వర్గీకరించటం సాధ్యపడదు. వీరేశలింగం వంతులు గారి నుండి సాగిన సాహిత్య చరిత్రలో వ్యక్తులకూ, ఉద్యమాలకూ, ప్రక్రియలకూ, పద్యవచన గేయ రచనా ధోరణులకూ పరిశోధన రంగంలో ప్రాధాన్యం కలిగింది. ఈ సూచిలో విశ్లేషకవ్యక్తి పరంపర, సామూహిక కవి పరంపర, నవల, కథానిక, నాటకం, వచన కవితా సంకలనాలు, వివిధాంశాలు, తెలుగు వెలుగులు అనే శీర్షికలతో సామగ్రిని వర్గీకరించటం ఆధునిక సాహిత్య పరిశోధకులకు అన్వేషణలో సౌలభ్యం కలిగించటానికే.

జానపద విజ్ఞానాన్ని ఒక ప్రత్యేక శాఖగా అంతర్విభాగాలతో విశ్లేషించటం సూచికకు ఒక వన్నె తెచ్చింది. 21నుండి39దాకా ఉన్న అంశాలు పరిశోధకులకు ఆ రంగాలలో ఉన్న విశ్లేషకోణాలను పరిచయం చేస్తున్నాయి. ఇవి సాహిత్య స్పృహకంటే కొంత ప్రత్యేకంగా గమనింపతగినవి. అందువల్ల ఆ వర్గీకరణం సౌలభ్యం తెలిసి చేసిన వివేకంగా వ్యక్తమౌతున్నది.

తులనాత్మకపరిశోధనలను, భాషాశాస్త్ర పరిశోధనలను చేర్చటం కూడా సౌలభ్యం కోసమే. ఇవి సంఖ్యలో మిగిలినవాటికంటే పరిమితంగా ఉండటం చేత వస్తు దృష్ట్యా కాకుండా పరిశోధన సంస్థల దృష్ట్యా వర్గీకరించవడ్డాయి. పద్ధతి మారినా ప్రయోజనం చెడలేదు. బంగారానికి తావి అబ్బినట్లు ఈ సూచికి నామసూచి ఒక అలంకారం. 2960 పరిశోధనాంశాలకు నామసూచి లేకపోతే సామగ్రిని పేకరించుకోవటం కష్టమౌతుంది. ఉదాహరణకు నేను ఎంతమంది విద్యార్థులకు పర్యవేక్షణనందించానో తెలుసుకోవాలనుకున్నానుకోండి – నామసూచిలో నా పేరుకు ఎదురుగ్గా ఉన్న సంఖ్యలు ఆ వివరాలన్ని అందజేస్తాయి. ఉపయోగంకోసం, సౌకర్యంకోసం వర్గీకరణమంటే ఇలా ఉంటుంది.

ఈ పద్ధతిలో అసలు లోపాలుండవని చెప్పలేం. అసలు ఏ పద్ధతీ నిర్దుష్టం కాదు. అయినప్పుడు నిర్దుష్టాలు కాని పద్ధతులలో ఎక్కువ నిర్దుష్టమైన పద్ధతిని నిత్యానందరావుగారెన్నుకున్నారు. సూచిని గమనిస్తున్నప్పుడు కొన్నిచోట్ల అశాస్త్రీయంగా ఉన్నదేమో అనిపిస్తుంది. ఉదాహరణకు "ఆధునికాంధ్ర కవిత్వంలో వివిధాంశాలు" అనే విభాగంలో దాదాపు ఒక మూరు అంశాలున్నాయి. అవి ఆ క్రమంలోనే ఉండటం శాస్త్రీయమా? అనే అంశం మీద అభిప్రాయ బేధాలుండవచ్చు. కాలక్రమపద్ధతిలో అమరిస్తే వస్తుదృష్టితో పరిశోధనాంశం కోసం సూచిని ఉపయోగించుకునేవాడికి ముక్కును గుండ్రంగా తిప్పి మూసినట్టౌతుంది. కాబట్టి వస్తు దృష్టితో సూచిని తయారుచేయటం సంకలనకర్త కర్తవ్యంగా

భావించారు. సాధ్యమైనంతవరకు వస్తుసామ్యం ఉన్న శీర్షికలను ఒకచోట ప్రాధాన్యవిషయతో చేర్చి అమర్చినట్లు కనపడుతుంది. సౌకర్యాన్ని కలిగించే ఈ పద్ధతి అశాస్త్రీయం అనలేము. సిద్ధాంతవ్యాసానికి లాగానే సూచికి కూడా బాహిరనిర్మాణంతోపాటు అంతర్నిర్మాణం కూడా ఉంటుందని భావిస్తే ఈ సమస్య పరిష్కారమౌతుంది. మొత్తానికి చెప్పదలచుకున్నదేమంటే - ఈ సూచి పరిశోధనాంశం కోరుకొనే ప్రాథమికులకు పారిజాత వృక్షం!

★★★

ఈ సూచి 'పరిశోధకులకు, పర్యవేక్షకులకు కరదీపిక' అని డాక్టర్ వెలుదండ నిత్యానందరావు గారే పేర్కొన్నారు. అది ఎలా ఔతుందో తమ 'అవలోకనం' లో వివరించుకొన్నారు. నేనింక ఆ బోలికి పోను. మన విశ్వవిద్యాలయ పరిశోధన వ్యవస్థలో విద్యార్థికి పర్యవేక్షకులే సమస్యలను సూచించటం. పర్యవేక్షకుల స్పెషలైజేషన్స్‌కు సంబంధించిన సమస్యలెన్నుకొనే విద్యార్థులకే ప్రవేశార్హత కల్పించటం. ఒక వేళ ఒక అంశంమీద విద్యార్థి చేస్తానని చెప్పినా అంశాన్ని పర్యవేక్షణం చేసేవారు లేరని సమస్యనే మార్చివేయడం (మొదటి పేరాలో నేను చెప్పదలచుకొన్న నా గొడవలో వేవెదుర్కొన్న ఇబ్బంది అదే), కొని సమస్యలు తెలుగుశాఖలే నిర్ణయించి విద్యార్థులకు పంచిపెట్టడం, కొన్ని అంశాలు తీసుకొంటే భవిష్యత్తు ఉండదనీ, కొన్ని రంగాలలో పరిశోధన సులభమనీ, కొందరి పర్యవేక్షకుల వర్గాలు వేరని, స్వీయవర్గంలో ఉంటే రక్షణ ఎక్కువనీ -ఇలా ఎన్నో సాహిత్య రాజకీయాలు పరిశోధనలో ప్రవేశపెట్టి మేధావులందరూ పరిశోధనచేసేవాడిది కాదు పరిశోధనాంశ నిర్ణయం, పరిశోధన చేయించే వ్యవస్థది - అంటే కొన్ని చోట్ల పర్యవేక్షకుడనే వ్యక్తిది అని చిత్రిస్తున్న కాలం ఇది. ఇటువంటి వ్యవస్థను ఈ సూచి మార్చిగలగుతుందని నేను చెప్పలేను కాని కొంతకాలం గడచిన తరువాత 'సాహితీ భాషారంగాలలో పరిశోధన - విద్యారాజకీయాలు' అనే సిద్ధాంత వ్యాసం వ్రాయడానికి కూడా ఈ సూచి తోడ్పడవచ్చు. అందులో పరిశోధకులపై సమీక్షలకంటే పర్యవేక్షకులపై వచ్చే సమీక్షలే ఎక్కువగా ఉండవచ్చునేమో! కాల పులినం మీది కాలిగుర్తుల్లాగా కనపడే ఈ సూచిలోని సామగ్రి భవిష్యత్తులో ఎన్ని గతులకు పద్ధతులను సూచిస్తుందో చెప్పలేం ! అది తలచుకుంటే నిత్యానందరావు అనే పేరు ఎంత సార్థకమో!

★★★

ఈ గ్రంథంలో వివర్ణ గల నామసూచికి ఎంత ప్రాధాన్యం ఉందో ముందున్న కూర్పరి నేర్పరితనం ప్రదర్శించే అవలోకనం అంత ప్రాముఖ్యాన్ని వహిస్తుంది. ఈ సూచిని వాడుకొనే పరిశోధకులకు పరిశోధన స్వరూప స్వభావాలు కూడా తెలియజెప్పాలన్న డా.నిత్యానందరావు గారి సత్సంకల్పానికి ఈ పూర్వరంగం ఒక పర్వరంగం.

వేటి సాహిత్య పరిశోధకులలో కొందరు సిద్ధాంత వ్యాసనిర్మాణంలో తగినంత పరిజ్ఞానం ప్రకటించటంలేదు. ఒక సిద్ధాంతరూపకల్పనకు సంబంధించిన శాస్త్రపద్ధతిని వ్యాసంలో వెలార్చటం లేదు. అందువలన కొన్ని పరిశోధనలు సాంకేతికంగానూ,

విషయవరంగానూ, ప్రమాణదృష్టితోనూ అందుకోవలసిన స్థాయికి చేరుకోలేక పోతున్నాయి. ఆటువంటివి ప్రతియేటా సంఖ్యలో పెరిగిపోతున్నాయని అందరూ ఆందోళన పడటం నేడు గమనిస్తున్నాం. వీటికి బలమైన కారణాలు ఎన్నో ఉన్నాయి. ఒకటి రెండు మాత్రం మచ్చుకు గమనిద్దాం.

పరిశోధనకు ముందు మెథడాలజీని చదువుతారు విద్యార్థులు. అది కూడా పరీక్ష దృష్టితోనే చదవటం పరిపాటైపోయింది. ముఖ్యాంశాలమీదనే శ్రద్ధను, సమాహితాన్ని ప్రకటిస్తారు. పరీక్షతో దాని పని తీరిందనుకుంటారు. ఈ తీరును మార్చటానికి థియరీ అండ్ ప్రాక్టీస్ అని ఒక ప్రత్యేకమైన కోర్సును హైదరాబాదు విశ్వవిద్యాలయంలో ప్రవేశపెట్టి నేను నిర్వహించాను. మెథడాలజీ సిద్ధాంతగ్రంథ భౌతిక నిర్మాణాన్ని గురించి చెప్పేది; థియరీ అండ్ ప్రాక్టీస్ (సిద్ధాంతం . అనుశీలనం) అనేది సిద్ధాంతగ్రంథంలోని అంతర్గత నిర్మాణాన్ని గురించి చెప్పేది. ఈ రెండింట్లో అభ్యాసాలు చేయించే తరగతులుకూడా కొన్ని ఉండాలి. కాని, విద్యా, బోధన ప్రణాళికలలో వాటికి చోటుండటం లేదు. దానికి సమయాభావం ముఖ్యకారణంగా చెపుతారు. ఏమైనా సిద్ధాంత వ్యాస నిర్మాణ పరిజ్ఞానం అనుకున్నంతగా ఆచరణంలో అక్కరకి రాకపోవడం లేదన్నది చాలామంది ఆవేదన. ఆ ఆవేదనకు అనుస్పందనే ఈ మాటలోని ముందు మాటలు.

పాహిత్య పరిశోధన చేసే విద్యార్థులకు మన విశ్వవిద్యాలయాలలో సాధారణంగా సోషల్ సైన్సెస్‌లో బోధించే మెథడాలజీనే ఎన్నుకొని బోధిస్తున్నాం. పాహిత్య పరిశోధనకు ప్రత్యేకమైన మెథడాలజీ అవసరమన్న సత్యాని ఇంకా మనందరం గుర్తించి బోధించటం లేదు. పాహిత్యంలో ఒక్కొక్క ప్రక్రియకు ఒక్కొక్క మెథడాలజీ రూపొందుతున్న ఈ కాలంలో మనం భౌతిక, రసాయనిక, సామాజికాది శాస్త్రాల విద్యార్థులకు చెప్పే పరిశోధన పద్ధతులనే కొలమానాలుగా తీసుకొని వివక్షణారహితంగా మన పాహిత్య పరిశోధకులకు మారి పోస్తున్నాం. భాషాశాస్త్రంలోకాని, వ్యాకరణశాస్త్రంలోకాని, జానపద విజ్ఞానంలో కాని, మరే పాహితీ, పాహిత్యేతర రంగాలలో కాని వాటికి తగిన మెథడాలజీ వాటికుంటాయన్న స్పృహను కూడా పరిశోధకులకు కలిగించకుండా సిద్ధాంతవ్యాసాలు వ్రాయమంటున్నాం. సగం తెలివితో వారు రచనకు పూనుకుంటున్నారు. తాము వేర్చుకొన్న మెథడాలజీ తమకు అక్కరకు రానందువల్ల దాని మీద ప్రామాణిక భావాన్ని పాగొట్టుకుంటున్నారు.

కొందరి వాదం ఏమిటంటే – ఏ శాఖలోనైనా సిద్ధాంత వ్యాస నిర్మాణం ఒకటే కదా! అందువల్ల ఏ మెథడాలజీ చదివినా సిద్ధాంతవ్యాసం వ్రాయవచ్చునని. ఇది భ్రమమూలకం. సిద్ధాంతవ్యాసానికి బాహిరనిర్మాణమని, అంతర్గత నిర్మాణమని రెండు పొరలుంటాయి. బాహిరనిర్మాణాంశాలు, వాటి వినియోగవిధానం కొన్నింటిలో ఉన్నా, బాహిరనిర్మాణాన్ని శాసించే శక్తి అంతర్గత నిర్మాణమే. అంటే, ఎలా వ్రాయాలో నిర్దేశించేది అంతర్గతమైన సిద్ధాంత వ్యక్తీకరణ విధానం.

పాహిత్య పరిశోధకులకు మెథడాలజీ పేరుతో బాహిర నిర్మాణ విధానాన్ని చెప్పి వదలి పెడుతున్నామే కాని, ఒక క్రొత్త సిద్ధాంతాన్ని ఎలా దర్శించాలి, దానిని ఎలా స్థాపించాలి?

దానిని ఎలా అనుశీలనంలో అనువర్తింప చేయాలి? అన్యసిద్ధాంతాలను ఎలా ఖండించాలి? అనే అంతర్గత నిర్మాణ మర్మాలను వారికి జాగ్రత్తగా పరిచయం చేయటం లేదు. దానివలన సిద్ధాంతాలు లేని సిద్ధాంతవ్యాసాలు ఎన్నో రంగంమీద సిద్ధమౌతున్నాయి. పేరు నిలువబెట్టుకోలేకపోతే పరువుపోయే ప్రమాదం ఎప్పుడూ ఉంది.

సిద్ధాంత దర్శనానికి తోడ్పడేది పరిశోధకుడు రూపొందించుకునే 'సినాప్సిస్' - రచనా ప్రణాళిక. చాలామంది పరిశోధక విద్యార్థులు పరిశోధనాంశంతోపాటు, రచనా ప్రణాళికను కూడా ఇతరుల దగ్గరినుంచో, పర్యవేక్షకుడినుంచో అరువు తెచ్చుకుంటారు. అంతటితో ఆగక అదే శిలాక్షరమనుకొంటారు. ఇది ఒక మహాప్రమాదం. ఇప్పటి మన యువకుల సాహిత్య పరిశోధనకు గొడ్డలిపెట్టు ఈ అసమర్థ పద్ధతి; అశాస్త్రీయ విధానం.

రచనాప్రణాళిక నియతమైనది కాదు. అది స్థూలంగా రెండు దశలలో రూపొందుతుంది. మొదటి రచనాప్రణాళిక పరిశోధకుడు సిద్ధాంత దర్శనం చేయటానికి తోడ్పడేది. సిద్ధాంతాన్ని పట్టి ప్రతిపాదన పద్ధతి ఏర్పడుతుంది. సిద్ధాంత రూపకల్పనలో సిద్ధహస్తుడైన వాడే ప్రసిద్ధుడైన పరిశోధకుడు కాగలుగుతాడు. ఈనాటి ప్రసిద్ధ సాహిత్య పరిశోధకులు కూడా సిద్ధాంత దర్శకులే.

శాస్త్రరంగంలోకాని, సాహిత్యరంగంలోకాని ఒక్కొక్కకాలంలో అందరిచేతా ఆమోదింపబడిన కొన్ని అంశాలుంటాయి. పరిశోధకులు వాటిని యథాతథంగా ఆమోదించేముందు సత్యాసత్యాలను గురించి పునఃపరిశీలనం చేస్తారు. అది వారి ధర్మంకూడా. కొన్ని సందర్భాలలో బహుజనామోదం పొందిన అంశాలు కూడా శాస్త్రీయం కావని పరిశోధకులు విజయవంతంగా విరూపించి తిరుగుబాటు చేయవచ్చు. వాటిలోని అసంబద్ధతను ఋజువు చేయవచ్చు. అటువంటి తరుణాల్లో వినూత్న సిద్ధాంతాలు తలయెత్తుతుంటాయి. విశ్వ సమన్వయాల కవి త్రోవలు వేస్తుంటాయి. అవి జనామోదాన్ని పొందుతుంటాయి. విజ్ఞానికి పరిశోధనలు ఫలవంతమయ్యేది కూడా అప్పుడే.

పరిశోధనకు నిరంతరం సత్యాన్వేషణయే జీవితం. అన్వేషణకు తార్కిక అనుమానం (హైపోథిసిస్) మూలం. 'యత్ర ధూమస్తత్ర అగ్నిః' అన్నది తార్కికానుమానం. అనుమానం ఎంత అల్పమైనదైనా ఒక్కొకసారి అపూర్వమైన అన్వేషణకు, తత్ఫలమైన నవ్య సిద్ధాంతానికీ ఆమోఘమైన బీజం కావచ్చు. భూమ్యాకర్షణ సిద్ధాంతంలాంటి మౌలికమైన శాస్త్ర సిద్ధాంతాలకు సైతం మామూలు సంఘటనలే మూలమైనవన్న సత్యం విస్మరించరానిది. సాహిత్యరంగంలోకూడా క్రొత్త క్రొత్తవైన సిద్ధాంతాలకు పరిశోధకుల తార్కిక బుద్ధిలోదయించే చిన్న చిన్న ప్రశ్నలు మూలకందాలై పరికొత్త సమన్వయాలకు దారితీయటం మనం గమనిస్తాం. పరిశోధకుల జీవిత చరిత్రలను పరిశీలిస్తే ఇటువంటి సత్యాలెన్నో బయటపడి మనకు ఆశ్చర్యం కలిగిస్తూ ఉంటాయి. మచ్చుకు నా పరిశోధనలోనుంచే ఒక ఉదాహరణం. 'బసవపురాణం పురాణమైనా కావ్యంగా తీర్చిదిద్దాడు పాల్కురికి సోమనాథుడు' అనే ఒక వాక్యం చదివినప్పుడు అది అసంబద్ధమైనదని నాకు తోచింది. వంచలక్షణ విశిష్టమైన పురాణం కాని ఆ బసవపురాణం ఎటువంటి పురాణమో

తెలుసుకుందామన్న అన్వేషణమొదలైంది. 'జైనపురాణ నిర్మాణ ప్రభావంతో వెలసిన దేశిపురాణ'మనే పరిశోధన ఫలితాంశాన్ని నాచేత ఆ తార్కిక అనుమానం అన్వేషింప చేసింది. తార్కిక అనుమానం (హైపోథిసిస్) నుండి సిద్ధాంతం (థియరీ) వరకు పాగే సత్యాన్వేషణ యాత్రా చరిత్ర సిద్ధాంత వ్యాసం (థీసిస్).

సాహిత్య పరిశోధనలో అన్ని వేళలా వినూత్న సిద్ధాంతాలే వెలువడకపోవచ్చు. కొన్ని వినూత్న లేదా విశిష్ట సమన్వయాలూ, విశ్లేషణలూ, వివేచనలూ, అనుశీలన పద్ధతులూ, వివరణలు, సామాగ్రి సేకరణలు కూడా జరుగవచ్చు. ఆయాదశలలో అవి కూడా పరిశోధన పరిధిలో జీవిస్తుంటాయి కాబట్టి అంగాన్ని కూడా అంగిగా పిలిచినట్లు వాటిని కూడా పరిశోధనలుగా పరిగణిస్తుంటాం. అందువలన ఏ.హెచ్.డి, సిద్ధాంత వ్యాసాన్నీ సిద్ధాంత ప్రతిపాదనలతో ముగియటంలేదు. వాటి వాటి స్వభావాలను బట్టి వాటి స్థితిగతులు పరిగణింపబడుతుంటాయి.

సిద్ధాంత ప్రదిపాదన లక్ష్యంతో పాగే సిద్ధాంత వ్యాసాల స్వరూప స్వభావాలను గమనిస్తే వాటిని నాలుగురకాలుగా వర్గీకరించవచ్చునని తోస్తుంది. 1. నిక్షిత సాహిత్య సిద్ధాంత నిరూపణం చేసే పరిశోధనలు. 2. అనుమాన సిద్ధాంత స్థిరీకరణం చేసే పరిశోధనలు. 3. వినూత్న సాహిత్య సిద్ధాంతాన్వేషణం చేసే పరిశోధనలు.

వీటిలో నిక్షిత సాహిత్య సిద్ధాంత నిరూపణం చేసే పరిశోధనలు పూర్వప్రతిపాదిత సిద్ధాంత ప్రమాణాలనే తీసికొని లక్ష్యలక్షణ సమన్వయం చేసే ప్రవృత్తిని ప్రకటిస్తుంటాయి. అవి ఎంత విలువైనా అధునికుల దృష్టిలో అంతగా ఆదరగౌరవాలను పొందటం లేదు. దానికి కారణం అధునికులు పరిశోధనలోకూడా సృజనాత్మకతను కోరుతున్నారు. పరిశోధనలో సృజనాత్మకత అంటే నూత్న దృక్పథంతో సాహిత్యాన్ని చూచే చూపును ప్రసాదించటం. సృజనాత్మకత లోపించిన పరిశోధనను లక్షణ విమర్శ క్రింద జమ కడుతున్నారు. తార్కిక అనుమాన స్థాయిలో ఉన్న సిద్ధాంతం పరిశోధకుని ప్రతిభా బలం మీద ఆధారపడి ఉంటుంది. ఒక వినూత్న ప్రక్రియను అనుశీలించే విలక్షణమైన అనుశీలన మార్గాన్ని అతడు మొదట దర్శించి నిర్మయించుకుంటాడు. దాని నా ప్రక్రియకు అంతర్నిహితమైన ప్రమాణపద్ధతిగా స్థాపించి ప్రతిపాదిస్తాడు. లేదా సమకాలీన సాహితీ జగత్తులో వివిధ పరిశోధకులచేత అసమగ్రంగా, అంచెలంచెలుగా, వివిధ స్థాయిలలో భావింపబడుతున్న ప్రమాణాలను సమీకరించి,వాటికొక నిర్దిష్టమైన ఆకృతిని కల్పిస్తాడు. ఈ ప్రకృతికి వేటి పరిశోధనలో గౌరవం బాగా లభిస్తోంది. వినూత్న సిద్ధాంత ప్రతిపాదనం అన్నివేళలా అందరిచేతా సృజనాత్మక విమర్శకు ప్రధానలక్షణంగా భావింపబడుతోంది. సిద్ధాంత సాహిత్యాంశాల సమన్వయానికే కాక, వినూత్న సాహిత్య ప్రక్రియాసృజన వ్యాపారానికి కూడా దోహదం చేస్తుంది. ఇటువంటి ప్రతిపత్తి కలిగిన సిద్ధాంతవ్యాసాలు తెలుగు వేళ్లమీద లెక్కించదగినన్ని మాత్రమే ఉన్నాయి. ఐనను అనుశీలనాత్మక వివేచనం చేసే పరిశోధనలు సాహిత్య విమర్శస్థాయికి మించి ఉండవు. కావ్యాంగ సమన్వయం ఇందులోని ప్రధాన లక్షణం. వేటి సాహిత్య పరిశోధనలో వెలువడుతోన్న సిద్ధాంతవ్యాసాలలో నూటికి 95పాళ్లు అనుశీలనాత్మక

విచేచనతో సాగుతున్నవే. అందుకే, పరిమాణంలో అవి పెద్దగా కనబడుతున్నాయి. వ్యాస మంతా చదివితే కావ్యస్వరూప స్వభావాలు తెలిసినంతగా కావ్యతత్వం తెలియదు సీటిలో.

నేటి తెలుగు సాహిత్య పరిశోధన తులనాత్మక అధ్యయనానికి ఎంతో ప్రాధాన్యాన్ని ఇస్తున్నది. దేశీ ప్రక్రియల. విలువల విచేచనానికీ, లక్షణ సమన్వయానికీ, వ్యక్తిత్వ విరూపణకూ, ఈ పద్ధతి అవశ్య విధానంగా భావించబడుతోంది. కొన్ని విశ్వవిద్యాలయాలు ఈ పద్ధతిని స్నాతకోత్తర-తరగతుల పార్శ్వ ప్రణాళికలో భాగంగా చేర్చి ప్రమాణ పరిజ్ఞానాన్ని విద్యార్థుల కందిస్తున్నారు. ఎం.ఫిల్., కోర్సులలో ఒక అవశ్య పాఠ్యాంశంగా రూపొందించుకొంటున్నారు.

ఆధునిక యుగంలో సాహిత్యం వివిధ శాస్త్ర విజ్ఞానాన్ని తనలో ప్రతిఫలింప చేసుకొంటున్నది. మానసిక జన్యుశాస్త్రాలు, సామాజిక, ఆర్థిక, రాజకీయ తత్వశాస్త్రాలు, మొదలైనవి ఆయా శాస్త్రాలలోని పరిభాషను, టెక్నిక్కును కూడా వాడుకొంటుంది. అందువలన పరిశోధనలో సాహిత్యాన్ని సాహిత్యేతర ప్రమాణాలతో విలువకట్టి విచేచన విధానం ఆయా శాస్త్రమర్యాదలననుసరించి చేసే పరిశోధనలలో ప్రతిఫలిస్తోంది. అయితే, టెక్నిక్స్ విషయంలో అభిప్రాయ భేదాలు తక్కువగా ఉన్నా సాహిత్యాన్ని సాహిత్యేతర ప్రమాణాలతో విలువకట్టి దాని అస్తిత్వాన్ని, తత్వాన్ని నిరూపించటంలో తీవ్రమైన అభిప్రాయ బేధాలు పరిశోధకులలో ఉన్నాయి.

డాక్టర్ నిత్యానందరావు గారి సూచినిర్మాణోద్యమం ఇకముందు విశ్వవిద్యాలయ పరిశోధనలకే పరిమితం కాకుండా తెలుగులో జరిగిన పరిశోధన గ్రంథాల, వ్యాసాల వివరాలను తెలిపేది గానే కాకుండా వాటి విలువలను విశ్లేషణాత్మకంగా అవిష్కరించే పీఠికతో వెలువడాలని ఆశిస్తున్నాను. విశ్వవిద్యాలయాలలో జరిగిన పరిశోధన - బైట సాగిన పరిశోధన - వీటి యొక్క పరస్పర ప్రభావం - పరిణామ దశలు - విలువల విచేచన మొదలైన అంశాలను సాధికారికంగా సమీక్షించాలంటే పలక్షణమైన, శాస్త్రీయమైన సూచి కావాలి. అందుకు పరిశోధన సూచీ పరమేశ్వరుడు డాక్టర్ నిత్యానందరావు గారే పూనుకోవాలి. అది పరిశోధన ప్రవృత్తికే దిక్సూచి కావాలి! తథాస్తు!

పరిశోధనజీవితంలో అన్వేషణ ఆగనిది; తార్కిక అనుమానం ఆగనివ్వనిది. విమర్శలాగానే పరిశోధన కూడా ఒక ప్రత్యేక ప్రక్రియగా గుర్తింపబడింది. పరిశోధన ఒక కల్పవృక్షం. దానికి తార్కిక అనుమానం మూలం. అన్వేషణ స్కంధం. ప్రయోగాలు శాఖలు. సమన్వయాలు ఆకులు దృక్పథాలు కుసుమాలు సిద్ధాంతాలు ఫలాలు. సూచులు పాదులు సామగ్రులు ఎరువులు చిత్తశుద్ధి నీరు. పరిశోధన సంస్థలు నందనోద్యానాలు. వండ్లు వండించే వాడు ఎంత ముఖ్యమో పరిశోధన కల్పవృక్షానికి పాదులుచేసి, ఎరువులు వేసి, నీరుపట్టేవాడు అంత ముఖ్యం. తాజ్‌మహల్‌కు రాళ్లెత్తేవాళ్లెంత తోడ్పడ్డారో పరిశోధనకు సామగ్రులసూచులను తయారు చేసే వారంత తోడ్పడగలరని చరిత్ర చెప్పే సత్యం! ఆ సత్యాన్ని స్మరిస్తూ డా॥ వెలుదండ నిత్యానందరావు గారిని మనఃపూర్వకంగా అభినందిస్తున్నాను. ★

అవలోకనం

ఉపోద్ఘాతం

ఉన్నవానిని ఉన్నట్లుగా విచారించుట వేఱు. అట్లెందుకున్నావని విచారించుట వేఱు. అట్లెందుకున్నావని విచారించుట తత్త్వవిచారణ.[1] సత్యాన్వేషణశీలంతో తార్కిక బుద్ధితో శాస్త్రీయ పద్ధతులతో చేసే సాహిత్య వ్యాసంగమే పరిశోధన. 'అపూర్వ'మైన 'అనిర్ధారిత'మైన సాహిత్యాంశాలను వెల్లడి చేయడం, నిర్మాణసూత్రాలను విశ్లేషించడం, కొత్త సమన్వయాలను ప్రతిపాదించడం 'పరిశోధన' ప్రయోజనం. శ్రద్ధ, ఆసక్తి, నైపథ్యపరిజ్ఞానం, అన్వయ సామర్థ్యం, వ్యుత్పన్నశీలత పరిశోధనకు ఉండవలసిన ఆర్హతలు. దానికి సంబంధించిన అవసరమైన ఆకరాలు కావలసిన సామగ్రి.

Research అన్న ఆంగ్లపదానికి సమానార్థకంగా పరిశోధన అన్న పదం స్థిరపడింది. ఇది భావార్థకమైన అనువాదమే. లేకపోతే పునశ్శోధనం, పున రన్వేషణం అని అనవలసి వస్తుంది. మనకు Research చేయడం ఆంగ్లేయ సమాజ సంస్పర్శనం వల్ల పిద్దించిందేమో కానీ 'పరిశోధన' చేయడం మాత్రం లేకపోలేదు. 'పరిశోధించు' అంటే వెతుకుట అన్న అర్థంలో మొదటినుండి వాడుతున్నదే. 'శోధించు' క్రియమీద 'పరి' ఉపసర్గగా చేరింది. మామిడి వేంకటార్యుని నిఘంటువులో శోధన పదానికి రెండు అర్థాలున్నాయి. 1. ధాతూనామ్ నిర్దోషీకరణే తామ్రాది ధాతువుల్ని శుద్ధి చేయడం అని ఉంది. ఈ అర్థం మన రంగానికి సంబంధించింది కాదు. ఆయుర్వేదసంబంధి. 2. లిఖితపత్రాదేః ప్రమాణీకరణే అంటే ప్రాతలోని తప్పుల్ని సవరించటం, పరిష్కరించటం అన్నమాట. ఇది Research లో ఒక ముఖ్య భాగమైన Textual Criticism ను ప్రతిఫలిస్తుంది.

మోనియర్ విలియమ్స్‌లో 'శోధ' 'శోధన'లకు వైద్యానికి సంబంధించిన Purification తో పాటు Correction, Setting right అని అర్థాలు ఉన్నాయి. 'శోధన' అన్న నామవాచకం కన్నా శోధించు అన్న క్రియ ఎక్కువగా కవుల వాడుకలో ఉన్నట్లు బొడ్డువల్లి పురుషోత్తంగారి క్రోడీకరణంలో తేలుతుంది.

ఎ) మానుగ శోధించె వలయు మానవపతికిన్ (భారతం, ఆదివర్వం VI-108)

బి) దాని నిమ్ముగ శోధించి యిటింగి యుండునంత (ఆదివర్వం VI-158)

సి) గణాధీశ్వరుల నెల్ల కడలను శోధించి (నన్నె చోడుని కుమార సంభవం 11-76)

---

1 పద్యవిద్య, ఆదివర్వపీఠిక విశ్వనాథ సత్యనారాయణ - 1970పుటలు XXVI

డి) బహుళ క్రియ శోధించిరి (శ్రీనాథుని శివరాత్రి మాహాత్మ్యం 1-10)

ఇక్కడ అంతా వెతికి అన్న అర్థంలో ప్రయుక్తమయింది.

శోధించి యేమేమి సంవేద్యాంశంబులు చెప్పిరో (భాగవతం 8-163)

శోధింపబడి సర్వ శాస్త్రములు (భాగవతం 7-183)

శాస్త్ర అధ్యయన శీలతను, పాండిత్యాన్ని ఈ భాగవత ప్రయోగద్వయం తెలుపుతుంది.[1]

పశ్చిమ దిగ్భాగంబు పరిశోధించు అని సూర్యారాయాంధ్ర నిఘంటువు ఒక ప్రయోగాన్ని ఇచ్చింది. ఇక్కడ పరి ఉపసర్గపూర్వకమైన శోధించు ప్రయోగాన్ని గమనించవచ్చు.

గాథలు త్రవ్వక మిక్కిలి

మాధురిగఁ బూర్వ సుకవి మతములు చెక్కుల్

శోధించి తెలియజెప్పి

సాధనముగ సకలయతులు సంజ్ఞలు కృష్ణా.

'లక్షణశిరోమణి' లో పాత్తపి వెంకటరమణకవి (క్రీ.శ. 1700) అన్నమాటల్లో పరిశోధకుని కర్తవ్యం బోధపడుతుంది గదా! పరిశోధక విద్యార్థులకు స్వీకృత అంశానికి సంబంధించిన పూర్వకృషి వివరాలను సేకరించమని పర్యవేక్షకులు పురమాయిస్తుంటారు. విద్యార్థులు వెళ్ళి పాత భారతి పత్రికలు గాలిస్తుంటారు. ఇదంతా 'పూర్వ సుకవి మతముల్ చెక్కుల్ శోధించడమే'. తర్క అలంకారశాస్త్రాదుల్లో కనిపించే 'పూర్వ పక్షంచేయడం, స్వమతస్థాపనం చేయడం లాంటివి విమర్శ నైజాన్ని ప్రకటించేవే.

ఆంధ్ర గీర్వాణ కావ్యంబు లందు నధిక శోధకుండవు సకలార్థ సాధకుడవు

నీవు చెప్పెడి భల్లాణ నృపుని కథ మ హేశ్వరాంకి తముగ రచియింపవలయు

ఏని భల్లాణచరిత్రను రాసిన పోచిరాజు వీరన (1770-1840) ము అతని మిత్రుడన్నట్లు నిడుదవోలు వెంకటరావుగారు రాశారు. అంటే పోచిరాజు వీరన ప్రప్రథమ అధికశోధకుడు అన్నమాట. ఈ విశేషణం కవులకు మృగ్యం. నిడుదవోలు వారింకా ఎలా వివరించారో చూడండి.

[1]అధిక శోధన యనగా పరిశోధన. ఇదియే ఈనాడు విశ్వవిద్యాలయములో రిసెర్చి. తొలుత తెలుగు వారిలో (ప్రథమ) చారిత్రక పరిశోధకుడు కావలి వెంకటబ్రహ్మయ్య కాగా,

---

1. పరిశోధన – ప్రామాణిక నిర్వచనం – ముదివేడు ప్రభాకరరావు
తెలుగు పరిశోధన 6. ఫిబ్రవరి – ఏప్రిల్ 1989
(ఈ వ్యాసంలోని కొన్ని అంశాలు అనివార్యంగా పునరుక్తం చేయక తప్పనందుకు ప్రభాకరరావు గారికి కృతజ్ఞతలు)

వీరన ప్రథమ సాహిత్య పరిశోధకుడు అని చెప్పవచ్చును. వీరిరువురు సమకాలీనులే[1] అధికశోధకుడు అంటే బహుగ్రంథ పరుషీలుడు, వ్రాయసగాడు, కావ్యాల ప్రతులు రాసి ఇచ్చినవాడు అనే అర్థంలోనే కవి ప్రయోగించినట్లుగా తోస్తుంది. నిడుదవోలువారు అవసరాన్ని మించి ఊహలు చేసి 'విశ్వవిద్యాలయములలో రిసెర్చి' కి ముడిపెట్టారనిపిస్తుంది.

'పరిశోధన' తదంతర్భాగమైన 'శోధ' శబ్దం తెలుగులోనేకాదు హిందీలో 'శోధ్‌ప్రబంధ్' అనీ కన్నడంలో 'సంశోధన' అనీ వాడుతున్నారు. సంస్కృతగ్రంథాల మీద 'పరిశోధితమ్' అని ఉంటే తమిళగ్రంథాలమీద 'పరిశోధిత్తు', 'పరిశోధిక్కప్పట్టు' అని గోచరిస్తుంది.

ఇది చదివిన పిమ్మట మఱి
యెది యేనియుఁ జదువు బుద్ధి యేలా కొడమిన్
బదవడి గ్రంథములన్నియు
వెదకి వెదకి సారమెల్ల వివరింపంగన్

అని శపథం చేసిన కాకునూరు అప్పకవి 'అప్పకవీయం' (1656)లో పరిశోధనలక్షణాలు పుష్కలంగా ఉన్నాయి. ఉపయుక్త గ్రంథసూచికతో పని. పోతనలాంటి ప్రసిద్ధకవినే తిరస్కరించాడు.

సంపత్కుమారాచార్యుల మాటల్లోనే చెప్పాలంటే[2] అప్పకవి అనేక గ్రంథాలనుంచి అనేకాంశాలను ఉటంకించాడు. ఉదాహరించాడు. తన అభిప్రాయాలకు ప్రమాణాలను ప్రదర్శించాడు. పూర్వుల అభిప్రాయాలను స్వీకరించాడు. కొన్నింటిని హేతు బద్ధంగా నిరాకరించాడు. విషయాన్ని శాస్త్రీయంగా విశ్లేషించాడు. వివిధాంశాలను వర్గీకరించాడు. మూలగ్రంథానికి సంబంధించిన మూలాలను తన ఆధారాలతో ప్రదర్శించాడు వర్చులు నిర్వహించాడు. అయితే అయన అభిప్రాయాలు మొదలయిన వాటితో అనంతర లాక్షణికులు గానీ ఈనాడు మనం గానీ అన్ని సందర్భాల్లోను ఏకీభవించలేకపోవచ్చు ఎవరి యుక్తులు వారికి ఉండవచ్చు. అయినా అయన పరిశోధన విధానాన్ని కాదనలేరే పరిశోధనలో జరిగే తతంగమంతా అప్పకవి సమర్థంగా నిర్వహించినట్లేగదా!

జ్ఞానము కేవల కృవ న జ్ఞానికి నుపదేశ విధి బ్రకాశము సేయం
గానది సకల ధరిత్రీ దానంబున కంటె నధిక తర ఫలదమగున్

అని తిక్కన శాంతి పర్వంలో (4-255) ఒకే ఒక వోట చేసిన యతి ప్రయోగాన్ని

---

1. భారతి , డిసెంబర్, 1963
2. తెలుగు పరిశోధన : ఆత్మావలోకనం- తెలుగు ద్విదశాబ్ది ఉత్సవ ప్రత్యేక సంచిక (1988)

అవ్వకేవి ఉదాహరించడం గమనిస్తే అయన మహాభారతాన్ని ఎంత నిశితంగా పరిశీలించి ప్రయోగాలు గుర్తుంచుకొన్నాడో తెలుస్తుంది అయన పరిశోధన దక్షతకు తార్కాణం ఈ ఉదాహరణ తాళపత్రగ్రంధాలు పోయి ప్రమరణ గ్రంథాలు ఇంటింటికీ వచ్చిన ఈరోజుల్లో తెలుగు లెక్చరర్లుగా జీతభత్యాలు తీసుకొంటున్న వారు పదవీ విరమణ చేసేలోగా ఒక్కసారైనా మహాభారతాన్ని ఆమూలాగ్రం చదువుతారా అన్నది సంశయమే.

ఇక చిన్నయసూరి బాలవ్యాకరణం కావ్యభాషకు ఉద్దేశించిన అద్భుతమైన వర్ణనాత్మకవ్యాకరణం. బాలవ్యాకరణానికి పూరణగా వచ్చిన బహుజనపల్లి వారి ప్రౌఢవ్యాకరణం, ఆల్లూరి సుబ్బారాం ప్రతాపరెడ్డి ఆంధ్రుల సాంఘిక చరిత్ర, ఖండవల్లి సోదరుల ఆంధ్రుల చరిత్ర సంస్కృతి. కె.వి రమణారెడ్డి మహోదయంలాంటివెన్నో విశ్వవిద్యాలయాలకు వెలువల వచ్చి ఉత్తమపరిశోధన గ్రంధాలుగా మన్ననలు అందుకున్నాయి.

పరిశోధన స్వరూపం

'పరిశోధన తత్వం' అనేది మనకు ఉన్నప్పటికీ పరిశోధన ఒక ప్రక్రియగా ఆకృతి దాల్చి తెలుగులోకి ప్రవేశించడం ఆధునిక కాలంలోనే అంటే విశ్వవిద్యాలయాల ఆవిర్భావంతోనే జరిగింది. కొందరు విద్యార్థులకు కేవలం ఒక డిగ్రీరావడంతో పరిశోధన ముగియవచ్చు యూనివర్శిటీ లెక్చరర్లకు జీవనోపాధిమార్గంగా, పదోన్నతికి నిచ్చెనగా ఉపయోగపడవచ్చు కానీ సాహితీవేత్తలకు ఆలోచనాపరులకు, మేధావులకు వస్తుతత్వ విశేషాలను వెలికితీసేసాధనంగా, నూత్నసిద్ధాంతాలను సూత్రీకరణలను ప్రతిపాదించే సాధనంగా పరిశోధన గోచరిస్తుంది. మానవల్లి రామకృష్ణకవి, వేటూరి ప్రభాకరశాస్త్రి, రాళ్ళపల్లి అనంతకృష్ణశర్మ, నిడుదవోలు వెంకటరావు ప్రభృతులు గ్రంధపరిష్కరణం, పరిశోధనం జీవన వ్యసనంగా—అది తప్ప అన్యంలేదు—అన్నంత స్థాయిలో జీవించారు. ఇప్పుడు మేధావులుగా, పరిశోధకులుగా గణుతికెక్కినవారు అధ్యాపకత్వాన్ని జీవనంగా చేసుకుని సాహిత్యాన్ని గురించి ఆలోచిస్తున్నారు. పత్రికల్లో తరచు వ్యాసాలు రాస్తున్నారు. ఇతర పుస్తకాలు ప్రచురిస్తున్నారు. ఈ గ్రంధంలో రెండున్నర వేల మంది పరిశోధకులుగా రికార్డ్ చేయబడితే వారిలో ముప్పావుశాతం మంది కేవలం డిగ్రీరావడంతో పరిశోధన జీవితానికి, సాహిత్యవ్యాసంగానికి స్వస్తిచెప్పినవారే.

తెలిసిన స్వల్ప ఆధారాలతో తెలియని దాన్ని అంతర్భహిస్తత్వాలను అన్వేషిస్తు క్రమవద్ధతిలో సాగడమే పరిశోధన అని స్థూలంగా సూత్రీకరించుకొంటే ఆ చిన్ని సూత్రంలో అతి విస్తృతకార్యకలాపాలు అంతర్భూతంగా ఉన్నాయని చెప్పవచ్చు. మనమనుకున్నది మనం తెలుసుకొనేది ఒక స్పష్టమైన రీతిలో దేశకాల పరిస్థితుల్ని దృష్టిలో ఉంచుకొని లింగవయో విజ్ఞాన విచక్షణా జ్ఞానాన్ని దృష్టిలో ఉంచుకొని ఒక క్రమ పరిధిలో ఏవి? ఏమిటి? ఎందుకు

అన్న ప్రశ్నలకు తర్కసహంగా శాస్త్రీయంగా సమాధానాలు వెతకడమే పరిశోధన పరమార్థం పరిశోధన ఒక విమర్శ దృష్టితో చేసే (సాహితీ) బౌద్ధికప్రక్రియ తప్ప సమాజంలో ఉన్న సమస్యలను పరిష్కరించడం గమ్యమైందికాదు పరిశోధన సముద్రంలో గజ ఈతగాళ్ళుగా దూసుకొని పోవడానికి ఆణిముత్యాల్లాంటి నూతనాంశాల్ని వెలికి తీయడానికి పి హెచ్ డి బాగా శిక్షణనిచ్చే సోపానం. ఆ ప్రత్యేకాంశాన్ని గురించి అవసరం వస్తే మరింత విస్తారంగా పరిశోధనలు జరపడానికి తగిన తెలివితేటలు సామర్థ్యం ఉన్నాయని గుర్తింపు తెచ్చుకోవడానికి పి హెచ్డి ముద్ర ఉపయోగపడుతుంది.

పరిశోధన, విమర్శ, సమీక్ష

పరిశోధన, విమర్శ, సమీక్ష ఒక్కోదశలో విడదీయరానంత సన్నిహితంగా ఉన్నట్లు కనిపిస్తాయి. కలిసిపోతాయికూడా. ఒక సిద్ధాంతగ్రంథంలోనే పరిశోధకత్వం, విశ్లేషకత్వం, సమీక్షకత్వం చోటు చేసుకోవచ్చు. సత్యనిష్ఠ, తాటస్థ్యం, లభ్య ఉపపత్తుల సహాయంతో సిద్ధాంతప్రతిపాదనం చేసుకుంటూ పరిశోధన వస్తునిష్ఠంగా సాగిపోతుంది తర్వాతి సోపానం విమర్శ. పరిశోధితాంశం లేదా ఒక అంశం పఠితలో కలిగించే అనుభూతి విశేషాన్ని గుర్తించడం, గుణాగుణ వివేచనం చేయడం విమర్శలో ప్రధానంగా జరిగే వ్యాపారం శాస్త్రీయతతో పాటు విమర్శకుని అభిరుచి కూడా కావ్య విశ్లేషణలో ప్రధానపాత్ర వహిస్తుంది పరిశోధనలో పలువురి దృష్టివడని 'అంశాన్ని' దొరికించుకోగలిగే నిశితత్వానికి ప్రాముఖ్యం ఉంటే, విమర్శలో పారలు పారలుగా విప్పి చెప్పగలిగే సామర్థ్యానికి అగ్రతాంబూలం ఉంటుంది

"పరిశోధనకాధారము సత్యాన్వేషణమే. ఇందువక్షపాతమున కినుమంతయు తావు లేదు విమర్శకుడు వకీలు వలె వక్షపాతము మాపెట్టవచ్చును. కాని పరిశోధకుడు న్యాయనిర్ణేతవలె సత్యాన్వేషణమునకు ప్రాధాన్యమిచ్చునే[1] అని ప్రముఖ హిందీ విద్వాంసుడు ఆచార్య కర్ణరాజశేఖరిరావు గారి మాటలు స్మరణీయాలు.

Research may be defined as the systematic and objective analysis and recording of controlled observations that may lead to the development of generalizations, principles or theories, resulting in prediction and possible ultimate control of events అని చెప్పిన John W Best మాటలు కూడా[2]

సమీక్షావరిధి మరింత చిన్నది. గ్రంథస్థ విషయ నివేదనమాత్రమైంది గ్రంథపరిచయం పరమావధిగా కొనసాగేది.

---

1 ఆచార్య కొర్లపాటి శ్రీరామమూర్తి గారి 'నాథ యోగి మన వేమన'(1987)కు రాసిన పీఠికలో

2. రిసర్చి మెథడాలజీ- డా.యస్. జయప్రకాశ్'(1992) పుట 41

ఒక సిద్ధాంత గ్రంధంలో పరిశోధనాత్మకత, విమర్శనాత్మకత సమపాళ్ళలో ఉంటే పాఠకులు విజ్ఞులు ఆదరిస్తారు విషయాన్ని బట్టి ఆవశ్యకతను బట్టి కొన్నింట్లో పరిశోధనాత్మకత ఎక్కువగా ఉంటే మరికొన్నింట్లో విమర్శకు అధికస్థానం లభిస్తుంది. సాధారణంగా ప్రాచీనసాహిత్యాన్ని పరిశీలిస్తున్నప్పుడు ప్రథమాధ్యాయంలో పరిశోధనాత్మకత అధికంగా గోచరిస్తే తక్కిన అధ్యాయాల్లో విశ్లేషణ రూపంలో విమర్శ ఎక్కువగా కనిపిస్తుంది. ఈ రెంటిని వదిలేసి కేవలం సమీక్షమాత్రంగానో గ్రంధసారాంశ లేఖనంగా ఉంటే ఆ సిద్ధాంతగ్రంధం తేలిపోతుంది

1 మూల్న సిద్ధాంతాలను గాని, వాదాలనుగాని రూపొందించటానికి తోడ్పడటం. 2 పూర్వ సిద్ధాంతాలను గాని వాదాలను గాని నవరించి పరిష్కరించి అభినవదృక్పథంతో సాహిత్యాన్నిగాని, ప్రక్రియలనుగాని అనుశీలించడానికి మార్గాలను ఏర్పరచటం 3 కావ్యాల విలువలను విమర్శనదృక్కోణాలతో నిర్ధారించే పద్ధతులను ప్రతిపాదించడం, 4. సాహిత్యంలోని ప్రయోగాలను ప్రక్రియలను వివిధ సాహిత్యాంశాలను విశ్లేషణాత్మకంగా వివేచించడానికి వివరించటానికి సహాయకారి కావటం, 5 పరిశోధనలో వివిధశాఖలను ఆవిష్కరించటం[1] అని జి వి. సుబ్రహ్మణ్యంగారు పరిశోధకు పాదించే ప్రయోజనాలను సోదాహరణంగా వింగడించి చూపారు

సంయమనం

సిద్ధాంతవ్యాసం రాసేటప్పుడు విద్యార్థులు సత్యాన్వేషణ దృష్టితో అకడమిక్ తాటస్థ్యంతో రాయాలే కాని సంచలనాలు సృష్టించడానికి రాగద్వేషాలు విపరీతంగా వ్యక్తీకరించడానికి యత్నించకూడదు. రచనంలో భాషలో, భావంలో సర్వత్ర సంయమనం, క్షుణ్ణత, సూటిదనం ప్రదర్శించాలి కుడి ఎడమల పక్షాల ఉద్యమకారులు, దళిత వాదులు, స్త్రీవాదులు తమ ఉనికికోసం తమ ఉద్యమ లక్ష్యాల కోసం తమ సిద్ధాంతాలకనుగుణంగా విషయాలను చెబ్తుంటారు వక్రీకరిస్తుంటారు. నగం నగం దాచిపెడ్తారు. పరిశోధన ఎవరిమెప్పుకోసమో ఎవరి ఆనందంకోసమో చేయడంకాదు పరిశోధనలో దాపరికాలు అర్ధసత్యాలు ఉండకూడదు ఎలాంటి సంచలనాత్మక వాఖ్యలు లేకుండా ఆధారసహితంగా సంయమనంతోతాటస్థ్యంతో రాసేవికావడంవల్ల సిద్ధాంతగ్రంధాలు చప్పగా అనిపించవచ్చు పత్రికల వారికి విషయపరిజ్ఞానం కన్నా వాడి వేడి చర్చలు, వాదోపవాదాలు ఆకర్షించడం లక్ష్యాలు. ఈ లక్ష్యాలు అకడమిక్ వ్యాసాల వల్ల నెరవేరవు అంటే డాక్టరేట్ గ్రంధం రాసినంత మాత్రాన పరిశోధకుడు తన రాజకీయ సామాజిక విశ్వాసాలను అణచివేసుకోవాలని కాదు పత్రికల్లో స్వేచ్ఛగా తన దృక్పథానికనుగుణంగా ఆవేశపూరితంగా రాసుకోవచ్చు

---

1 తెలుగులో పరిశోధన · తీరుతెన్నులు-తెలుగులో పరిశోధన రజితోత్సవ సంచిక పుట. XX

పరిశోధకులు

పూర్వపరిశోధకులు అంటే కనీసం రెండు దశాబ్దాల పూర్వందాక ఎం ఫిల్ ప్రవేశపెట్టకముందు వరకు బోధనానుభవం, సాహిత్యపరిచయం, రచనావ్యాసంగం కలిగి ఉండేవారు. పి.హెచ్ డిలో ప్రవేశం కోరుతున్న వాటికి కొంత పూర్వకృషి చేసి, ఆ అంశం మీద పూర్వీకుల కృషి కొంతైనా తెలుసుకొని వచ్చేవారు. అంతేగాక అతిస్వల్ప వ్యవధిలో సిద్ధాంతగ్రంథ రచనం ముగించాలన్న తపన ఉండేది కాదు. అప్పటికే ఉద్యోగస్థులు అయి వుండడం మూలాన డాక్టరేటు ద్వారా కొత్త ఉద్యోగం ఏదీ వచ్చేస్థితి లేకపోవడంతో ప్రశాంతంగా విషయాసక్తితో పరిశ్రమించేవారు. అందువల్ల వాటికి మంచిపేరు వచ్చింది.

ఇప్పటి పరిశోధక విద్యార్థి స్థితివేరు. అతని ఆందోళనలు, మానసికసమస్యలు వేరు. ఈ రోజు పరిశోధక విద్యార్థి ప్రధానంగా రెండు సమస్యలు ఎదుర్కొంటున్నాడు. 1) పరిశోధనాంశానికి సంబంధించిన నేపథ్యపరిజ్ఞానరాహిత్యం. 2) జీవితానికి సంబంధించిన ఉద్యోగరాహిత్యం. నేపధ్యరాహిత్యం (Back ground know edge) అంటే ఎం ఫిల్‌లో చేరేనాటికి ఏ అంశం ఎందుకుతీసుకోవాలో, ఆ అంశం మీద ఎంతవరకు కృషి జరిగిందో ఏ మాత్రం అవగాహన లేకపోవడం. దీనికి కారణం ఉంది. ఎం.ఏ లో చదివే వద్దతికి రొసెర్చిలో అధ్యయనం చేసే వద్దతికి పూర్తి వ్యత్యాసం ఉంటుంది. ఏం.ఏ దాకా ఒక ప్రత్యేకమైన పాఠ్యప్రణాలిక ఉండడం. అందులో నగం సిలబస్‌ను చదివితే చాలు ఉత్తీర్ణులయ్యే అవకాశ ముండడం. ప్రశ్నలకు జవాబులుగా పుస్తకాలమండి యథాతథంగా ఎత్తిరాసుకొని కంఠస్థంచేసుకొని కానీ గుర్తుంచుకొని కానీ పరీక్షల్లో రాస్తేచాలు కృతార్థులవుతారు ఎం ఏ లో సామూహిక కృషితో ఫలితాలు సాధించవచ్చు. తరగతి మొత్తంలో ఇద్దరు ముగ్గురు విద్యార్థులు శ్రమిస్తారు. నోట్స్‌రాస్తారు. తక్కినవారు వాటిని ఎత్తిరాసుకొంటారు. పరీక్షహాలునుండి బయటికి వచ్చేవరకు జ్ఞాపకముంటే పరి. కాని పరిశోధక విద్యార్థి అలాకాదు. అతని కృషి సామూహికంగా ఉండదు వ్యష్టిగా ఉంటుంది బాధ్యత తీసుకోవల్సి ఉంటుంది. పర్యవేక్షకునితోనేగాదు, ఇతర ఉపన్యాసకులతోను,మిత్రులతోను చర్చించాల్సి ఉంటుంది. తనకు కావల్సిన సమాచారం తానే రాబట్టుకోవాల్సి ఉంటుంది. ఎం. ఏ. పరీక్షలో విషయం తెలుసా లేదా అనే చూస్తారు. అలాగే చూడాలి కూడ. ఎం.ఏ. లో విద్యార్థిమౌలికంగా సొంత వ్యాఖ్యానాలు చేయడానికి వీల్లేదు. కాని పిహెచ్.డీలో మౌలికత కే ప్రాధాన్యముంటుంది. పొరపడితే పరీక్షకులు మాత్రమే కాదు. లోకంలో ఎవరైనా ఎప్పుడైనా వాటిని తప్పు అని నిరూపిస్తూ కొత్తని ప్రతిపాదించే అవకాశం ఉంటుంది.

ఇలా ఎం.ఏ. లో సిలబస్ మాత్రులై కంఠస్థమే గమ్యం కావడం ఒకటి కాగా జీవితంలో స్థిరపడాల్సిన దశకావడంతో విద్యార్థులు తమ దృష్టిని పోటీ పరీక్షం మీద ఉద్యోగాన్వేషణమీద

కేంద్రీకరించక తప్పదు పత్రికల్లో సాహిత్యానుబంధాలపేజీమీద కన్నా ఉద్యోగప్రకటనల పేజీమీద దృష్టి ఉంటుంది తాము పుట్టిన గ్రామాల్లోకన్నా నగరాల్లో ఉంటే 'ఉద్యోగార్జన' ఉద్యమంలో కృతకృత్యులు కాగలరు కనుక వారు ఎదుర్కొనే సమస్య వసతి. కష్టమో నష్టమో ఎం.ఫిల్ పి.హెచ్.డీల్లో సీట్లు తెచ్చుకుంటే కొంతకాలం హాస్టల్లో ఉండవచ్చు తినడానికి తిండి, ఉండడానికి గది లభిస్తాయి నిశ్చింత గా పోటీ పరీక్షలు రాసుకొని అదృష్టదేవత కరుణిస్తే ఏదో చిన్నదో పెద్దదో ఉద్యోగం దొరికించుకొని వెళ్ళిపోవచ్చు ఈ విధంగా 'లక్ష్యమే' వేరయిన విద్యార్థులనుండి మంచి పరిశోధనలు రావాలని ఎలా ఆశించగలం? తమకు తిండిపెట్టని పరిశోధన వైపు కాకుండా జీవనోపాధి చూపించే అవకాశాలున్న కోర్సులవైపు దృష్టి ప్రసరించడం సహజం

అట్లాగే ఎం ఫిల్ విద్యార్థులకు విషయావగాహన చదివితే వస్తుంది. కాని రచనాపరమైన అభ్యాసం లేకపోవడం ఒకలోపం ఎలా మొదలు పెట్టాలి? ఎలా ముగించాలి? వాక్యనిర్మాణాలు ఎలా ఉన్నాయి? కంటిన్యుటీ ఉందా? లేదా? ఆకస్మాత్తుగా మరో విషయం మీదికి వెళ్ళిపోతున్నామా? మొవిషయాలలో వారు ఇంకా శక్తి సమన్వితులు కావలసిన అవసరం కనిపిస్తుంది కొందరు పర్యవేక్షకులు కూడా ఇందుకు మినహాయింపుకాదు. ఈ దశను ఎం ఏ వరకే దాటిన వారికి ఎం.ఫిల్‌లో రాయడం సులువవుతుంది విషయ విశ్లేషణను, విషయప్రతిపాదనలను పర్యవేక్షకుడు చూడడం సముచితం. కాని రాతదోషాలను కూడా సవరించుకొంటూ కూర్చునే తీరిక పర్యవేక్షకునకుండదు. ఒక్కోసారి పర్యవేక్షకుడు విద్యార్థికి ఎంత చెప్పినా అర్థంకాని స్థితి అశక్తత ఉంటాయి. అటువంటప్పుడు విషయం మీది కన్నా శీర్షికలు అధ్యాయాలపేర్లు సరిచేసి వదిలేయడం జరగుతుంది. అంతే తప్ప పర్యవేక్షకుడు స్వయంగా రాసివ్వలేడు. అసలు పరిశోధకులు రాసుకొచ్చిన దానిని దిద్దడం కన్నా రాసివ్వడమే సులభం అని వాపోతున్న పర్యవేక్షకులు లేకపోలేదు.

అనితర సాధ్యమైన విశ్లేషణమూ నూతన అన్వయాలనూ చేయగలిగిన శక్తి లేకపోయినా చెప్పేది సూటిగా కర్త,కర్మ,క్రియ సరిగ్గా ఉన్నాయాలేదా అని పరిశీలించుకోవడం, అక్షర వాక్య నిర్మాణ దోషాలను సవరించుక్కోవాలన్న పట్టుదల ఉండడం ఉత్తమ పరిశోధకుని లక్షణం. నిర్లక్ష్యంతో ఏం రాసినా ఎలా రాసినా వెళ్లిపోతుందన్న ధీమాతో రాస్తే పర్యవేక్షకుడు వాత్సల్యంతో ఔదార్యంతో ఓపికలేనితనంతో ఆమోదించవచ్చు. కాని ఆ దోషాలు పరీక్షకుల దృష్టిలో పడతాయి.

ఒక అంశాన్ని గురించి విశ్లేషణపద్ధతి, తార్కికత, అనుశీలించే విధానం తెలిసి ఉండడమే స్థూలంగా డాక్టరేటు ఉద్దేశ్యం విశ్వవిద్యాలయ స్థాయిలో పి.హెచ్.డీ అనేది అత్యున్నతస్థాయి డిగ్రీ. ఇక ఆపైన చదువు వుండదు ఈ మధ్య డి లిట్. ఇస్తున్నారు. కొర్లపాటిశ్రీరామమూర్తి,

ఆర్వీయస్ సుందరం, టి. దొణప్ప, బాడాలరామయ్యగారు మరొక ప్రత్యేక సిద్ధాంతగ్రంథం రాసి డి.లిట్. తెచ్చుకొన్నారు. కాని ఇది అంత వ్యాప్తిలో లేదు. అంటే ఆ ప్రత్యేకాంశం పైన ఇక అతడే ఎంతో అవగాహన కలిగిన వ్యక్తిగా ముద్రపడతాడు. అతనయితేనే సప్రమాణంగా చెప్పగలడు అని ప్రజలు విశ్వసిస్తారు! అందుకుగాను పరిశోధకుడు పి హెచ్ డీలో చేరాలనుకొనేనాటికి ఆ ప్రత్యేక రంగంలో వచ్చిన మూడు నాలుగు పి హెచ్ డీ గ్రంథాలనైనా అవసరమున్న పేజీలు కాక మొదటి పుటనుండి చివరిపుటదాకా ప్రత్యక్షరం నిశితంగా చదవాలి కనీసం చేరిన కొత్తల్లోనైనా చదివితీరాలి. ఉదాహరణకు జానపదరంగంలో పరిశోధించాలనుకొంటే బి రామరాజు, నాయనికృష్ణకుమారి ,తంగిరాల సుబ్బారావు, ఆర్ వి ఎస్, రావిప్రేమలత, కసిరెడ్డి ప్రభృతుల గ్రంథాలను చదవకుండానే ఆ రంగాన్ని ఎన్నుకుంటే ఎట్లాగు? ఆధునిక కవిత్వం మీద చేసేవాడు. పి.నారాయణరెడ్డి, ముదిగొండ శివప్రసాద్, వేల్చేరునారాయణరావు, వెన్నకేశవరెడ్డిగారల రచనలు విధిగా చదవాలి. ఇంచుమించు ఆధునిక కవిత్వమంతా వివిధ ఉద్యమాలతో మమేకమై సాగింది. కనుక ఆ ఉద్యమాల పరిణామవికాసాలు సిద్ధాంతాలపట్ల అవగాహన పెంచుకోవాలి. అట్లాగే ఏ రంగాన్ని తీసుకొన్నా ఆ రంగానికి చెందిన ప్రామాణిక రచనలు చదవాలి. వీటిలో సగం పుస్తకాలు ఎం. ఏ స్థాయిలో పాఠ్యగ్రంథాలుగా ఉండడంతో చదివే అవకాశం సిద్ధిస్తుంది. ఎం ఏలో ప్రశ్నలకు జవాబులకోసం ఈ పుస్తకాల్లో ఏ పుటల్లో దొరుకుతుందో చదువుతారు. ఇప్పుడు అలాకాదు. వారి వారి ప్రణాళికలు ఎలా ఉన్నాయి? విషయ వివరణకు అవి ఎంతవరకు సరిపోయాయి? రచనా విన్యాసం, విషయవ్యక్తీకరణ విధానం ఎలా ఉంది? మొదలైన విషయాలను జీర్ణంచేసుకోవడానికి చదవాలి. తర్వాత పి.హెచ్.డీలో చేరాక పరిశోధనలో తాదాత్మ్యం పెరుగుతున్న కొద్దీ పుస్తకాలు చదివే పద్ధతి మారుతుంది. ఈ సమయంలో మనకు కావలసిన సమాచారం, వ్యాఖ్యలు ఏ పేజీలలో దొరుకుతాయో, వాటిని మాత్రం శ్రద్ధగా చదువుతూ తక్కిన పుటలు గమనిస్తు వెళ్ళిపోతుండాలి కనిపించిన ప్రతిపుస్తకం చదువుతూపోతే జ్ఞానపరిధి విస్తృతమే అవుతుంది నిజమే.కానీ పరిశోధన కుంటు పడుతుంది. ఇలా పేజీలు తోప్పస్తూ గమనిస్తు పోతూనే గ్రహించే శక్తి ఓ వందగ్రంథాలనయినా క్షుణ్ణంగా అధ్యయనం చేస్తేనే సిద్ధిస్తుంది.

తన పరిశోధనాంశంతో పోలిన అంశాలమీద పరిశోధన చేసినవారు ఎలా ప్రణాళిక వేసుకొన్నారు. ఉపపత్తికలెలా ఉన్నాయి? ఏ ఏ అంశాలను ఎలా చర్చించారు. అన్నది పరిశీలించుకొని తన పరిశోధనాంశానికి అనువైన చట్రాన్ని తయారు చేసుకోవచ్చు. తర్వాత పర్యవేక్షకునితో చర్చించి మరింత విగ్గదేల్చుకోవచ్చు

పర్యవేక్షణ

ఈ వ్యవస్థలో పర్యవేక్షకుని పాత్ర తప్పనిసరి. ఒక్క శ్రీవేంకటేశ్వర, మద్రాసు విశ్వవిద్యాలయాల్లో మాత్రం వయసులోను అనుభవంలోను పెద్దవారు పరిశోధనకు పూనుకొంటే పర్యవేక్షకుడు లేకుండా స్వతంత్రంగా పరిశోధించడానికి అనుమతిస్తారు. సాధారణంగా పర్యవేక్షకుడు తపుదు తీసుకొన్న అంశాన్ని గురించి విద్యార్థి పరిశ్రమిస్తే తేనెటీగ పూపుపూపు తిరిగి మధువును సేకరించిన తీరుగా పరిశోధకుడు సమాచారాన్ని సేకరిస్తాడు. రాస్తాడు. పర్యవేక్షకుడు తన అనుభవం ద్వారా దానినంతా ఒక ప్రత్యేకపద్ధతిలో వచ్చేలా సూచనలు చేస్తు స్పష్టతకోసం సవరణలు చేస్తు తీర్చిదిద్దుతాడు. పరిశోధక విద్యార్థి పరిశ్రమ, పర్యవేక్షకుని అనుభవం ఏకీకృతమై ఒక చక్కని గ్రంథం వెలువడాలని ఈ విబంధన అంతర్యం. విద్యార్థి ఒక అంశంపై నిర్దుష్టమైన అభిప్రాయాలు ఉంటే వాటిని పర్యవేక్షకునితో చెప్పి ఒప్పించగలగాలి. పర్యవేక్షకుడు కూడా ఆ అభిప్రాయాలను కావాలని మార్చాలనుకోకుండా వాటిని మరింత విశితంగా వ్యక్తీకరించేలా తోడ్పడాలి. సమాచారం తెచ్చుకోవడం దానికై తిరగడం, మార్చడం, రాయడం వగైరా అంతా పరిశోధకుని పనే తప్ప పర్యవేక్షకునిది కాదు. పర్యవేక్షకుడు టార్చిలైటు లాంటివాడు. ఆ వెలుగులో వెళ్ళాల్సింది విద్యార్థియే. పరిశ్రమ చేసేది అంతా విద్యార్థే కనుక విద్యార్థి స్వతంత్రంగా ఎదగాలి. అంతేకాని పర్యవేక్షకుని మీద పూర్తిగా ఆధారపడకూడదు. పర్యవేక్షకుని దైనందిన కార్యభారం అందుకు సమ్మతించదు. పర్యవేక్షకత్వం ఎప్పుడూ కపి కిశోర న్యాయమే తప్ప మార్జాలకిశోర న్యాయంకాదు.

విద్యార్థులు పర్యవేక్షకుని మీద ఎంతో విశ్వాసంతో ఉంటారు. వారి విశ్వాసాన్ని వమ్ము చేయ కుండా బాధ్యతతో పర్యవేక్షకులు వ్యవహరించాలి. విడివిడి అధ్యాయాల మీదనే కాకుండా సిద్ధాంత గ్రంథం సమగ్ర స్వరూపం మీద కూడా ఎప్పుడూ పర్యవేక్షకుడు దృష్టిపెట్టి ఉంచాలి. తెలుగు సిద్ధాంతగ్రంధాలు కొన్నింటిల్లో ఉండే పునరుక్తులు, స్వవచోవ్యాఘాతాలు, పూర్వాపర సమన్వయ రాహిత్యం, అనవసరమైన ద్వైర్ఘ్యం - వీటన్నింటికి కారణం పర్యవేక్షకుల ఔదార్యం, శిష్యవాత్సల్యం, ఓపికలేనితనం. పర్యవేక్షకుడు ఆ సబ్జెక్టుకు కొత్తవాడుకాకుండా ఉంటే విషయావగాహన పరిశోధకునికన్నా పర్యవేక్షకునికే త్వరగా కలుగుతుందనడం విస్పందేహం. ఆ పరిశోధనాంశానికి తాను పర్యవేక్షకుడు కావడం వల్లనే తెలుసుకొనే అవకాశం సిద్ధించిందనుకొని ఓపికతో చదివి మార్గదర్శనం చేయాలి. అలాచేస్తేనే విద్యార్థిమీద పరిశోధనాంశంమీద పర్యవేక్షకునకు శ్రద్ధ, ఆసక్తి, సముచిత పరిజ్ఞానం ఉన్నాయన్న భావం

విద్యార్థిలో కలుగుతుంది. ఆ అంశంమీద ఉన్న కొత్త సమాచారాన్ని సూచించగలగాలి. ఆ ప్రత్యేకరంగంలో పనిచేసిన విమర్శకులను తాను సంప్రదించాలి. విద్యార్థికి వారిని పరిచయం చేయాలి. సెమినార్లలో ఆ అంశంపై మాట్లాడే అవకాశాన్ని విద్యార్థికి కలిగించాలి. అప్పుడు జరిగే చర్చలు విద్యార్థికి మరింత ఉపయోగకరంకావచ్చు. పరిశోధకుడు తనకు పరిగ్గా అర్థంకాని విషయాలను, సమన్వయాలూ కుదరని అంశాలను స్పష్టంగా గుర్తుపెట్టుకొని, వాటిని ప్రత్యేకించి పర్యవేక్షకుని వద్ద చర్చిస్తే ఇరువురికీ సుకరమవుతుంది.

పరిశోధక విద్యార్థి తన పరిశోధనకు సంబంధించి ఎందరెందరినో కలవాల్సివస్తుంది విశ్వవిద్యాలయంలో ఎం. ఏ. చేస్తున్న కాలంలో ఆ శాఖలోని అందరికీ విద్యార్థి. పరిశోధన కాలంలో ఒక్కరికే విద్యార్థి. ఒక్కోసారి విద్యార్థి ప్రవర్తన అనుభవరాహిత్యంతో కూడి ఉండి అనాలోచితంగా పర్యవేక్షకునిలో తనను ధిక్కరిస్తున్నాడన్న భావం కలగడానికి దోహదం చేస్తుంది. అలాంటి భావాలు పొరపొచ్చాలు తలెత్తకుండా లౌక్యంగా వ్యవహరించాలి. ముఖ్యంగా విశ్వవిద్యాలయాల్లో ఏ ఒక్కడికీ అవతలివాడితో పడదు అన్నట్లుగా ఉంటుందన్న సంగతి గుర్తుంచుకోవాలి

పరిశోధకులు తమ పర్యవేక్షకునికి అందుబాటులో ఉంటూ తరచు కలుస్తువుంటే త్వరగా పూర్తిచేయాలన్న కాంక్ష ఇద్దరిలోను కలుగుతోంది. విద్యార్థికి ప్రోత్సాహం పర్యవేక్షకునికి జ్ఞాపకం ఉంటాయి. అసలు పర్యవేక్షకుడు ఎదురుపడితే గుర్తుపట్టలేని పరిశోధకుడు ఒకసారి నా తటస్థపడ్డాడు. విద్యార్థిలోని ఉత్సాహం, ఆసక్తి పర్యవేక్షకుని త్వరపెడతాయి. చాలామంది పరిశోధకులు ఇచ్చిన టైంకు రాకపోవడం,మరోరోజు రావడం,పర్యవేక్షకులు ఇతర వ్యాపకాల్లో ఉండడం,కోడు నైపుణ్యంలేక, రిజిస్ట్రార్‌లాంటి ఉన్నత స్థానాల్లో ఉండి టైం కేటాయించలేకపోవడంలాంటి ఇబ్బందులు కలుగుతాయి. కొంతమంది పరిశోధకులు ఏళ్ళూ పూళ్లూ గడిచినా పర్యవేక్షకుని కలువరు. వారు పరిశోధన చేస్తున్నారో, మానేశారో కూడా తెలియదు. అటువంటప్పుడు వార్షిక నివేదికలు పంపేటప్పుడో, అధికారులు అడిగినప్పుడో పరిశోధన కొనసాగుతుంది అని అబద్ధం రాయాల్సి వస్తుంది. అందరూ అలా రాయాలని లేదు. పరిశోధన ఠద్దుచేయమని కూడా రాయవచ్చు. గృహసమస్యలు, ఆరోగ్యసమస్యలు విరుద్యోగ సమస్యలు, నిజంగా ఉంటే పర్యవేక్షకుని కలిసి చెప్పుకోవడం సముచితం. మర్యాదపూర్వకంగానైనా కలవడానికి థీసిస్ రాయడానికీ సంబంధంలేదు కదా!

పరిశోధకుడు అధ్యాయాలు రాసి చెస్తున్నప్పుడల్లా ఏదో కొత్త సమాచారం కొత్త ఆలోచనలు తెచ్చి అశ్చర్యపరచాలని పర్యవేక్షకుడు భావిస్తాడు. పరిశోధక పర్యవేక్షక సంబంధం

పరిశోధనలో చేరిన నాటినుండి మౌఖిక పరీక్షదాకా దాదాపు మూడు నాలుగేళ్ళపాటు ఉంటుంది. ఏ పర్యవేక్షకుడు కూడా తన దగ్గర పరిశోధిస్తున్న వ్యక్తిమధ్యలో వదిలేసి వెళ్ళిపోవాలని కోరుకోడు. ఏ మాత్రం పొరపొచ్చాలు వచ్చినా మనస్పాపాలు అందోళనలు కలుగుతాయి. డిగ్రీరాకపోవడం అంత తీవ్రస్థాయికి పోకపోయినా ఎడమొహం పెడమొహంతో పర్యవేక్షకుడు ఆమోదించవచ్చు. పర్యవేక్షకులతో సరైన సయోధ్య కుదరక పరిశోధన మానేసి వేరే విశ్వవిద్యాలయంలో చేరిపోయిన సంఘటనలు కూడా లేకపోలేదు.

ఎలాంటి ప్రశ్నలు వేసుకుని ఎలా సమాధానాలు రాబట్టుకోవాలో ఎలా తీర్చిదిద్దుకోవాలో విద్యార్థి పర్యవేక్షకుని నుండి నేర్చుకొంటాడు. తన అనుభవాన్ని విద్యార్థికి పంచి ఆ ప్రత్యేక అంశానికి సంబంధించిన విజ్ఞానాన్ని పర్యవేక్షకుడు తన విద్యార్థి నుండి అందుకొంటాడు.

పర్యవేక్షకులు తమదగ్గర ఇన్ని పిహెచ్‌డిలు ఇన్ని ఎం.ఫిల్స్ వచ్చాయని సగర్వంగా చెప్పుకొంటారు కొన్నిసార్లు పదోన్నతిలో ఈ సంఖ్యకూడా పాత్రవహిస్తుందేమో అదెంతవరకు వాస్తవమో చెప్పలేం. కాని పర్యవేక్షకునికి సంఖ్యపట్ల సంతృప్తి కలగడం నిజం.

ఉమ్మడి పర్యవేక్షకత్వం :

మొదట్లో మొదట్లో ఉమ్మడి పర్యవేక్షకత్వం ఉండేది. శ్రీవేంకటేశ్వర విశ్వవిద్యాలయంలో జియన్‌రెడ్డిగారు పింగళిలక్ష్మీకాంతంగారితో : భూపతిలక్ష్మీనారాయణరావు గారితో: కోదండమహాదేవశాస్త్రితో కలసి పర్యవేక్షకత్వం వహించారు. పర్యవేక్షకుల సంఖ్య క్రమంగా పెరగడంతో ఉమ్మడి పర్యవేక్షకత్వానికి స్వస్తిచెప్పారు. తులనాత్మక అధ్యయన కేంద్రాల్లో రెండు భిన్నభాషలగ్రంథాలను పోల్చిపరిశీలిస్తున్నప్పుడు ఆ భిన్నభాషలకు చెందినవారు పర్యవేక్షకులుగా నియుక్తులవుతున్నారు. తెలుగు విశ్వవిద్యాలయంలో మున్న తులనాత్మకఅధ్యయనకేంద్రంలో ఉమ్మడి పర్యవేక్షకత్వాన్ని గమనించవచ్చు. వీటివల్ల పరిశోధనరాటుదేలుతుంది. అది హర్షించదగిందే. అయితే ఒక్కోసారి ఒకరిమీద ఒకరు తోసేసుకొని పర్యవేక్షకులిద్దరు లాంఛనప్రాయంగానే మిగిలిపోవచ్చు. ఒక పర్యవేక్షకుని నలపై మరోపర్యవేక్షకుడు కొట్టేయడంతో పరిశోధకుడు దేనిని అనుసరించాలో అర్థంగాక అయోమయంలో పడవచ్చు. పర్యవేక్షకులిరువురు పరస్పరం పడనివారైతే పరిశోధకుడు అనుభవించే మానసికాందోళనకు అంతే ఉండదు. ఒకరిచేతి మీదుగా నడిచినప్పుడు వచ్చినంత సమగ్రస్వరూపం ఇద్దరి చేతుల్లో రావడం కష్టం. అవగాహన కుదరదు పీలైనంతవరకు ఉమ్మడి పర్యవేక్షకత్వం ఉండకపోవడమే మేలేమో! భిన్నభాషలకు చెందినప్పుడు ఆ భాషకు సంబ్ధించిన వ్యక్తిని అనధికారికంగా సంప్రదించడమే సముచితమేమో!

నూతన పరిశోధనాంశాలు

ఇక అసలైన విషయం పరిశోధనాంశ నిర్ణయం. ఇది కీలకమైన ఘట్టం. పరిశోధకుల జయాపజయాలకు కీర్తిప్రతిష్ఠలకు దోహదం చేసేది ఈ ఘట్టమే. మంచి అంశం పరిశోధనకు స్ఫురించడం, చేయగలగడం అదృష్టవిశేషం. కొందరు సాహిత్యాభినివేశం ఉన్న విద్యార్థులు తమ అభిరుచిమేరకు ఎన్నుకోగలరు. ఎం.ఫిల్‌లో చేరిన చాలా మంది విద్యార్థులు సొంతంగా పరిశోధనాంశం నిర్ణయించుకోలేని స్థితిలో ఉంటారు. తమ అభిరుచి, ఇష్టాయిష్టాలు శక్తిసామర్థ్యాల మీద పరిమైన అవగాహన వారికింకా ఏర్పడి వుండదు. ఏమేమి పరిశోధనలు జరిగాయో చూడడానికి కూడా ఆ విద్యార్థులకు తగిన సూచికలు అందుబాటులో ఉండవు. వాటికోసం ఎంతో శ్రమపడాలి. ఇతర విశ్వవిద్యాలయాలమాట దేవుడెరుగు. కనీసం తాము చేరిన విశ్వవిద్యాలయంలో జరిగిన పరిశోధన వివరాలు సైతం విద్యార్థులకు అందుబాటులో ఉండవు. అప్పుడు విద్యార్థులు వెళ్ళి ఉపాధ్యాయులను అడుగుతారు. అధ్యాపకులెన్నో పరిశోధనాంశాలను రాసిపోసుకొని వీరికోసమే కాచుకొని కూర్చున్నట్లు విద్యార్థి భావిస్తాడు. అయితే ఎంతమంది పర్యవేక్షకుల వద్ద తమ విశ్వవిద్యాలయంలో జరిగిన పరిశోధనవివరాలు అందుబాటులో ఉన్నాయన్నది ప్రశ్నార్థకమే. మార్గదర్శకులకు ఈ విద్యార్థి ఇష్టాయిష్టాలమీద శక్తిసామర్థ్యాలమీద దృష్టి ఒక్కోసారి ఉంటుంది. కొత్త వారయితే అదీ ఉండదు.

సైగా ఆ వచ్చి అడుగుతున్న విద్యార్థి తొందరగా అయ్యేది చెప్పండి సార్ అని ముందే కండీషన్ పెడుతున్నాడు. అలా సులభంగా అయిపోతుందన్న భ్రమకొద్ది నవలలు, జానపదాంశాల మీద పడుతున్నారు. రెండుమూడు పరిశోధనాంశాలు అనుకొని వచ్చి ఉపాధ్యాయుని సంప్రదిస్తే వాటిల్లో ఉండే సాధక బాధకాలు చర్చించవచ్చు ఏదైనా విషయం చెప్తే ఆ పరిశోధకుని ఆర్థిక బౌద్ధిక శక్తియుక్తులకు మించింది కావచ్చు. అవసరమైన పుస్తకాలు దొరుకుతాయోలేదో తెలియదు. ఆదర్శంకోసం పరిశోధనాంశాలు చెప్పబడవు మీ అంతకు మీరే ఎన్నుకోవాలి — అని విద్యార్థుల నంటే వారు దిక్కు లేనివారవుతారు లేదా ఏదో ఒకటి తీసుకుంటారు. ఎం.ఫిల్‌లో చేరిన విద్యార్థికి తోచకపోతే ఇతరులెవరూ చెప్పకపోతే అతడి గతి ఏమిటో ఆలోచించండి. దాదాపు మూడువేల పరిశోధనాంశాలు వచ్చాక ఇంకా కొత్త అంశం మీద చేయాలంటే ఏముంటాయి? మళ్ళీ ఏదో ఒకటి అటూ ఇటూ చేసి ఇవ్వాల్సిందేకాని అందుకోసం ఇలా అడిగే విద్యార్థులకు గురువులు తమ అభిరుచిమేరకు అంశాలు చెబుతారు ఆధునికానివైతే తమ గురువుల మిత్రుల రచనల గురించి తమ పార్టీ వారిని గురించి చేయిస్తారు. ఇది తప్పని కాదు.

'ఆధునిక సాహిత్యం గురించిన పరిశోధనను మా ముందు తరం పెద్దలు నిరాకరించటం వేత మేము కాస్తముందుకు వచ్చిన తరువాత దాన్ని అంగీకరించాం. అప్పటినుండి ఆధునిక సాహిత్య విషయ పరిశోధన శరవేగాన్ని అందుకొని దూసుకొనిపోతున్నది. ఈ గాలివేగం ఎంతదాకా పోయినదంటే మా తరువాతి తరం వాళ్ళు వచ్చి మరి మా సాహిత్యం మీద రిసర్చి చేయించి కాస్త పుణ్యం కట్టుకోరాదా అనేదాక పోయింది. ఆ పని జరుగుతున్నది కూడా. ఈ పని మంచిది కాదయ్య అని నిలబడగల స్థితిలో కూడా మవంలేం. తెలుగులో పుస్తకం రాస్తే వాలు దానిమీద యూనివర్సిటీలో తెలుగుడిపార్టుమెంటులో పరిశోధన చేయ్యవమ్మ అన్న అభిప్రాయం రూఢిపడటానికి మన దోహదం ఎంత పున్నదో మనకు తెలుసు. ఆధునిక సాహిత్యంలో పరిశోధన అనే మాటకు అర్థం మన చేతులుదాటిపోతున్నది. మన సాహిత్యం మీద మనమే పరిశోధనకూడా చేయించుకొని కళ్లారా మూసుకొని ఆనందించిపోవటం మంచిదన్న అభిప్రాయం గల వాతావరణంలో మనమున్నాం' అని తెలిముంగురులు సవరించుకొంటూ ఒక దశాబ్దం కిందట కేతవరపు రామకోటి శాస్త్రిగారు హెచ్చరించారు పరిశోధన స్థిరంగా ప్రారంభమైన 1961నుండి 1987దాకా ఎన్ని జరిగాయో ఈ పదేళ్లలో అన్ని జరిగాయన్నది లెక్కలే చెబుతున్నాయి. శాస్త్రిగారి అభిప్రాయాన్ని ఖండించగలిగే స్థితిలో లేమన్నది? ఏమీ చేయలేమన్నది అనుభవంలో ఎదురవుతున్న అంశమే. ఒక మహాకవి రచనా ధోరణుల మీద ఓ రెండు మూడు పిహెచ్‌డీలు వస్తే ఔచిత్యం. కాని ప్రతికవితా సంకలనం మీద ఎం.ఫిల్ చేయించాలని పూనుకుంటే రెండు మూడేళ్ళలోనే ఒకే కవితాసంకలనాన్ని భాగాలు చేసి ఇద్దరికి కేటాయించాల్సి వస్తుంది. భవిష్యత్తులో డాక్టరేట్ గ్రంథాలే పరిశోధకాంశాలుగా పరిణమిస్తాయేమో! కేవలం చదివి వదిలిపెట్టాల్సిన ఔత్సాహిక కవితా సంకలనాలమీద నవలల మీద అతి మామూలు అంశాలమీద ఎం.ఫిల్స్, పిహెచ్‌డీలు చేయించవలసిన స్థితి ఏర్పడడానికి కారణం. పరిశోధకులు సులువుగా దాటిపోవాలనుకోవడం, పర్యవేక్షకులకు సీరియస్‌నెస్ లేకపోవడం, అనివార్యంగా పిహెచ్‌డీలు, ఎం.ఫిల్స్ చేయించాల్సి రావడం. చేసిన వాటిమీదనే చేస్తుండడానికి సైతం ఇదే మూలం. చేయవలసిన అంశాలను వదిలి పెట్టడం లోని అంతర్యంకూడా ఇదే.

కేవలం డిగ్రీ పొంది బయటపడదామనుకునే వానికి ఏదో ఒకటి కొత్తది చెప్పి కీర్తి ప్రతిష్ఠలు పొందాలనుకునేవాడికి నలుగురిలో తనదైన గుర్తింపు పొందాలనుకునేవానికి ఎంతో అంతరముంటుంది. కీర్తి ప్రతిష్ఠలు గుర్తింపుపొందాలనుకొనేవాడు పరిశోధనాంశ నిర్ణయం విషయసేకరణ విశ్లేషణ రచన పట్ల ఎంతో జాగురూకత మెలుకువ వహించక తప్పదు. కొత్త దారులు తొక్కకతప్పదు. పరిశ్రమశీలాన్ని పెంపొందించుకోక తప్పదు.

సైన్స్ రియల్ పరిశోధనాంశాలుగా ఏకరవు పెట్టిన వాటిలో ప్రాథమిక పరిశోధకులు కన్నా కొత్తగా వచ్చేయిండకపోవచ్చు. అయినప్పుడు వాటిని తీసుకోవడమే అనుమానం. అయితే ప్రాథమిక పరిశోధకులు అడపాదడపా అంటిపెట్టి ప్రతిపాదనలు చేయడం ఇటీవలి పరిణామాన్ని పరిశీలించడం మొదలు పెడితే ప్రతిభ ఉండే పరిశోధకుడు దొరుకుతాడు. దానితో తుది పేరు కాకుండా పాపులర్‌గా వినిపించే వినూత్న ఆలోచనలను విశ్లేషణను అందించిన వారవుతారు.

అన్నిటి కంటే ముఖ్యంగా ఫీల్డ్‌కు పరిశోధనను పరిచయం చేసే ధోరణి మారుతుంది. మనకే తెలియకుండా ఆ కోణంలోనే ప్రవేశిస్తుంది. మనలాంటి అరకొర ఉద్యమాలు, అవి అందించే మానవ వనరులు, మారిన పరిస్థితులు మారిన వాతావరణం ఈ మార్పులకు దోహదం కావచ్చు. ప్రాథమిక పరిశోధకులు మహా అయితే రహస్య, ధ్వన్యుత్పాదన, కార్యశీలం అన్వేషణం వరకే పరిమితమవుతారు. పరిశోధనా పద్ధతులు, శాస్త్రీయ దృక్పథం మించి ఎదిగిపోలేమనుకుంటా.

ఎప్పుడూ వ్యక్తిని అంశాన్ని గ్రూపుకట్టి అయిపోయింది అని చెప్పుకుంటే మొదటి ఎలాట అవుతుంది. తర్వాత మళ్ళా మేధావులు విడదీసి దానికైనా పీహెచ్‌డీ ఇవ్వడానికైనా ఇంకా ఏదో ఒక్కటి మిగిలే ఉంటుంది. దీని వల్ల పరిశోధకుడికి కీర్తి రావడం జరుగుతుంది. అయితే మూడుమేల సిద్ధాంత గ్రంథాలు ఎన్నిక ఎప్పుడూ వ్యక్తిని అంశాన్ని దొరికించుకోగలడం కష్టసాధ్యం. అలా మంచిది లభిస్తే పరిశోధకుడి అదృష్టం.

మొదటి తరం సిద్ధాంత గ్రంథాల్లో ప్రస్తావికంగా చెప్పిన అంశాలను గాఢంగా అధ్యయనం చేయడానికి ప్రత్యేక పరిశోధనాంశాలుగా ఎన్నుకోవచ్చు. బి.వి.కామేశ్వరరావు, ఎస్.వి.జోగారావు, పి.నారాయణరెడ్డి, ఎం.కులశేఖరరావు, వి.వేంకటసుబ్బయ్యల సిద్ధాంత గ్రంథాల్లోని అధ్యాయాలు, ఉపశీర్షికలు ప్రత్యేక సిద్ధాంత గ్రంథాలుగా రూపుదిద్దుకోవచ్చు.

ఒక అంశాన్ని చూసి మరికొన్ని అంశాలను పుట్టించవచ్చు. "వన్నెయతారతంలో సంపరిశోధనాంశమైతే తక్కువ, శ్రీనాథ పోతన కృతుల్లో ఉపమ/ రూపకం / ఉత్ప్రేక్ష పరిశోధనాంశాలుగా గ్రహించవచ్చు. గ్రామనామాల మీద జానపదగేయాల మీద మండలాల వారీగా ఎం.ఫిల్ వ్యాసాలు వచ్చినట్లు ఆ విభాగాలు పరిశీలిస్తే తెలుస్తుంది. అలా అయితే ఆంధ్రప్రదేశ్‌లో 1104 మండలాలు ఉన్నాయి. కనుక గ్రామనామాలమీద 1104 ఎం.ఫిల్ వ్యాసాలు, జానపద గేయాల మీద 1104 ఎంఫిల్ వ్యాసాలు వచ్చే పరిస్థితులు ఏర్పడిపోతున్నాయి. అట్లాగే ఒక మండలానికి చెందిన పరిశోధన ఎం.ఫిల్ అయితే ఐదేసి మండలాలకు ఒక పిహెచ్‌డి వొచ్చును అనుకొంటే గ్రామనామాల మీద మరో 221 పిహెచ్‌డి సిద్ధాంత గ్రంథాలు

జానపద గేయాల సేకరణ పరిశీలన పేరుతో మరో 221 డాక్టరేట్ గ్రంధాలు వచ్చే యాభై ఏళ్ళలో వస్తాయేమో ! కొంతమందికి డిగ్రీలు నివ్వడానికి తోడ్పడతాయి అంతే

ఈ పుస్తకం తొలి ముద్రణలో కొన్ని మాతనాంశాలను పేర్కొన్నాను. ఇంచుమించుగా ఈ పదేళ్ళకాలంలో అవన్నీ ఎక్కడో ఒకచోట పరిశోధనాంశాలుగా స్వీకరింపబడ్డాయి పర్యవేక్షకులు కొందరు వ్యక్తిగత స్థాయిలో ఎన్నో పరిశోధనాంశాలు ప్రాసిపెట్టుకొని అవకాశం వచ్చినప్పుడు; తగిన విద్యార్థులు దొరికినప్పుడు చేయిస్తున్నారుకూడా. కొన్ని పరిశోధనాంశాలకు విద్యార్థులు సరియైన న్యాయం చేయగలరా లేదా అని పర్యవేక్షకులు సంశయిస్తున్నారుకూడా

స్వాతంత్ర్య పూర్వం వెలువడిన రచయిత్రుల నవలలు అందిస్తున్న భావజాలం-మహిళాభ్యుదయ భావాలు అని ఎవరైనా గ్రహించవచ్చు. జయంతి సూరమ్మ సుదక్షిణా చరిత్ర (1906) ఎస్.స్వర్ణమ్మ ఇందిర (1915) పీరం సుభద్రాంబ జాగిలము (1918) కనుపర్తివరలక్ష్మమ్మ వసుమతి (1925) మొదలైన 58 నవలలున్నట్లు పరిశోధకులు గుర్తించారు అయితే వాటిలో ఎన్ని దొరుకుతాయన్నది పరిశోధకుని శ్రమశీలానికి నిదర్శనం. పరీక్ష. జిరాక్స్‌లు చేసుకోవడానికి వెనకంజ వేయకపోతే ఎన్ని గొప్ప పనులైన చేసి చూపవచ్చు.

చారిత్రక నవలలు రావడం మొదలుపెట్టి ఈ సంవత్సరానికి వంద ఏళ్ళు పూర్తయ్యాయి ఈ చారిత్రక నవలల్లో ఉన్న చారిత్రకతను, ఆభాసచారిత్రకతను అవి అందించే స్ఫూర్తి స్వరూపాన్ని పరిగ్గా అంచనా కట్టవలసి ఉంది.

యండమూరి, మల్లాది లాంటి పాపులర్ రచయితల నవలలు, ఆకర్షింపబడానికి సీరియస్ నవలలు అంతగా ఆకర్షించి చదివింపజేసుకోకపోవడానికి గత హేతువులను శాస్త్రీయంగా విశ్లేషించుకోవడానికి వీలుందా ? పాపులర్ నవలలు ఇంగ్లీషు నవలలకు కాపీలని ప్రసక్తంగా ఎందరో అంటుంటారు. ఏ తులనాత్మక అధ్యయనకేంద్రంవారైనా మరెవరైన పనిగట్టుకొని ఏ ఏ ఇంగ్లీషు నవలలనుండి ఏ ఏ తీరులుగా ఏ ఏ తెలుగునవలలు వచ్చాయో పరిశ్రమించవచ్చు

టేకుమళ్ళ కామేశ్వరరావు, సమ్మెట గోవర్ధన్, కె ఆర్.కె మోహన్, పురాణపండరంగనాథ్ ఎన్.ఆర్ నంది ప్రభృతుల సైన్స్‌ఫిక్షన్ కథలను పరిశోధనాంశంగా గ్రహించవచ్చు.

జిల్లాల వారిగా ప్రాంతాలవారిగా సాహిత్య చరిత్రలు-కరీంనగర్, జంటనగరాలు, కడప, కర్నూల్, గుత్తి మండలం సాహిత్య చరిత్రలు ఇప్పటికే వచ్చాయి. ఆయా విశ్వవిద్యాలయాల పరిధిలో ఉన్న జిల్లాల కవి పండితుల చరిత్రలను సేకరించవచ్చు. పరిశోధనపరిధిలో కాకుండా

కోవెల సంపత్కుమారగారు వరంగల్ జిల్లా, శ్రీ రంగాచార్యగారు నల్గొండ జిల్లా కవిపండితుల జీవిత పరిచయాలుచేశారు అయితే వీటిల్లో విషయసేకరణ, పరిచయాత్మకతకే ఎక్కువ స్థానం లభిస్తుంది

పానుగంటి సాక్షివ్యాసాలకు పేరు ప్రఖ్యాతులు లభించాయి ముదిగొండ వీరభద్రశాస్త్రిగారు పానుగంటి సాహిత్యసృష్టిని ఎంతో గొప్పగా విశ్లేషించారు. మరి పానుగంటి సాక్షివ్యాసాల ప్రభావంతో వెలువడిన రచనల మాటేమిటి? ముఖ్యంగా వప్పూరు రామాచార్యుల (జ 8-11-1886, మ 21-3-1972) వదరుబోతువ్యాసాలు గ్రంథరూపంలో వచ్చాయో లేదో తెలియదు. వారే సాధన, స్రవంతి, పినాకిని పత్రికలు నడిపారట. ఆయన రచనలన్నీ సేకరించడానికి పూనుకొంటే పెద్ద కష్టం కాకపోవచ్చు

తొలితరం వ్యాసశైలీ నిర్మాతలలో నడికుదుటి వీరరాజు (1871-1937) గా రొకరు. గ్రంథవిమర్శన, శాసన పరిశోధన వ్యాసాలు ఎన్నో రాశారు. శివ విష్ణు బ్రహ్మ వామనాది పురాణాలను వచనంలో రాశారు. ఆవాల్మీకాలైన అద్భుతేతి వృత్తాలతో 'విభ్రమతరంగిణి' పేరుతో రామకథ రాశారు. (దీనిని తన కూతుళ్ళకు అంకితమివ్వడం విశేషం.) వింతలపూడి ఎల్లన రాధామాధవం, విష్ణుమాయానాటకం, ఈదురుపల్లి భవానీ శంకరకవి ధర్మఖండం లాంటి కావ్యాలను నడికుదుటి వీరరాజు పరిష్కరించాడు. మరి ఈ మహానుభావుడి మీద పరిశోధకుల దృష్టి ఇంతవరకు ప్రసరించలేదు.

అక్కిరాజు ఉమాకాన్త విద్యాశేఖరులు పండశాసనుడైన విమర్శకాగ్రేసరుడు. సంస్కృతాంధ్రాంగ్లాల్లో తర్కమీమాంస వ్యాకరణాల్లో గొప్ప పండితుడు. కథలు నవలలు నాటకాలు రాశారు. విమర్శలు చేశారు. ఆయన భావకవిత్వాన్ని విశ్లేషించిన పద్ధతులు, పలనాటి వీరచరిత్ర కర్తృత్వ కావ్యతత్వవిశదీకరణ విధానాలు; షేక్స్పియర్ నాటకకథల అనువాదంలో ప్రతిబింబించిన తెనుగుదనం; 'వాఙ్మయ దర్శనం' సూత్రాలు ఆలంబనగాచేసుకొని పరిశోధించవచ్చు 'నాటికాలపు కవిత్వం' మీద అయన చేసిన ఆరోపణలు, దోషాద్ఘాటనలు, నేటికాలపు కవిత్వంలో ఏమేరకు ఉన్నాయో పరిశీలించవచ్చు.

ప్రాచీనాంధ్ర సాహిత్యంలోనైనా ఆధునికాంధ్ర సాహిత్యంలోనైనా హాస్యానికి చివరిమెట్టే లభించింది కాకుంటే పూర్తి హాస్యరచనలుగా పేరుపెట్టుకొని వచ్చిన గణపతి, బారిస్టర్ పార్వతీశంలాంటి నవలలు మునిమాణిక్యం, ముళ్ళపూడి లాంటి వారి రచనలు పరిశీలనకు నోచుకున్నాయి ప్రాచీనసాహిత్యంహాస్యరసోత్పాదం మీద ఆంధ్రవిశ్వవిద్యాలయంలో జరిగింది. ఆధునికాంధ్ర కవిత్వంలో హాస్యం, నాటకాల్లో హాస్యం, కథల్లో హాస్యం, నవలల్లో హాస్యం,

హాస్యనవలలు కావు.) ఇత్యాదిగా ఎందుకు పరిశోధన చేయరో అర్థంకాదు హాస్యరసప్రియత్వం కొరవడందేమో ! పరిశోధనను హాస్యప్రాయం చేయడంకన్నా హాస్యం మీద పరిశోధన చేయడం మిన్నగదా!

ఒకవైపు డిప్యూటి కలెక్టర్‌గా ఉద్యోగధర్మం నిర్వహిస్తూనే 1200 శాసనాలను పరిశోధించి వాటి విశేషాలను వెల్లడించిన మహనీయుడు జయంతి రామయ్యపంతులు. ఆస్థాన కవుల వాగ్వివాదాలకే తీర్పుచెప్పగలిగిన ధీశాలి రాయవాచకం, కవిజనాశ్రయం, విప్రనారాయణచరిత్ర లాంటి రచనలను పరిష్కరించారు సమగ్రనిఘంటు నిర్మాణానికి పాదులు వేశారు గిడుగువారి వ్యవహారభాషను వ్యతిరేకించిన గ్రాంధికభాషావాది అని ఆయనను కొట్టిపారవేయకుండా ఒక విశ్లేషణ చేయవచ్చు. వారు గ్రాంధికభాష అన్న దానికి ఒక స్థిరరూపం దాల్చిన ప్రమాణభాష అని అర్థం చెప్పుకొని వారి వాదాన్ని ఇప్పటి భాషాస్థితిగతులతో పోల్చవచ్చును.

అసలు జయంతి రామయ్య పంతులు కొక్కొండ వెంకటరత్నం. . ఇలాగ సమకాలీన సమాజ ధోరణులకు పూర్తిగా భిన్నంగా వ్యవహరించినవారు సంస్కర్తలుగా వీరాజనాలందుకుంటున్న వారికన్నా తక్కువ వారేమీకారు కాకుంటే కొత్తవ్యవస్థ ఏవిధంగా ఉంటుందోనని భయపడి ఉంటారు. కాలగమనం ఎవరికోసం ఆగేది కాదు. ఆపేదీకాదు. 'ఆధునికత్వం స్థిరమైన' ఇన్నేళ్ళ తర్వాత భాషపట్ల వారి భయాందోళనలు వారు వెలిబుచ్చిన అభిప్రాయాలు ఏమేరకు ఏ ఏ రూపాలు దాల్చాయో విశ్లేషించడానికి వీలుంటుందేమో ఆలోచించండి అంతేగాక రాబోయే నూరేళ్ళలో స్నాతకోత్తరస్థాయి (మాస్టర్ ఆఫ్ ఆర్ట్స్) విద్యార్థులు, పి.హెచ్‌డి (డాక్టర్ ఆఫ్ ఫిలాసఫీ) పండితులు పుట్టెడు తప్పుల తడకలతో పరీక్షాపత్రాలను ; సిద్ధాంత గ్రంధాలను రాస్తారని, దీనికి ఎంతో ఆదర్శంతో ఉద్యమిస్తున్న గిడుగు వారి వ్యావహారిక భాషావాదమే పరోక్ష కారణమవుతుందని ప్రస్తుతానికి తమను నిందించినా ఒక స్థిరమైన ప్రామాణికమైన భాష కోసం పోరాటం చేయడం కర్తవ్యమని ఆ మహానుభావులు తలపోశారేమో!

మన పూర్వ గ్రంధపరిష్కర్తలు అమేయమైన ప్రతిభాసంపన్నులు, వ్యుత్పన్న శీలురు సాహిత్యిక జీవనులు అని వారికి దండం పెడ్తూనే వాదంకోనమో అశక్తతవల్లనో ఆధునికకాలానికి పరిపడవనో కావ్యపరిష్కరణ వేళలో చేసిన పారాంతరాల కూట సృష్టులను పరిశీలించవచ్చు ప్రమితగ్రంధాలను తంజావూరు మదరాసు గ్రంధాలయాల్లో నున్న తాళపత్రగ్రంధాలతో పోల్చి చూడవచ్చు అయితే ఇది ఊరికె చెప్పుకోవడానికే అసలు కావ్యాలను అధ్యయనం చేసే సంప్రదాయమే అనాగరకం. అనవసరం అనుకొంటున్న తరుణంలో ఇదంతా వృధాప్రయాస తెలుగు సాహిత్య విమర్శలో 'విలుకపలుకులు' అని పరిశోధనాంశంగా గ్రహించి ఆసక్తికరంగా రాయగలమా?

భావకవిత్వోద్యమంలో బెల్లారి శ్రీనివాసమూర్తి స్థానాన్ని గూర్చి, అధ్యుదయ కవిత్వంలో వంపత్ స్థానాన్ని గురించి అధునికాంధ్ర సాహిత్య విమర్శలో డా. శ్రీపాదగోపాలకృష్ణమూర్తి స్థానాన్ని గురించి యువకులెవరైనా పరిశోధించవచ్చునని ముట్టమరాజు అశ్వత్థనారాయణ గారొకపారి సూచించారు. వివేకానందవాణిని వరుస గంభీరంగా వీడువర్గంలో ఒక ద్విపద కావ్యాన్ని చారిత్రకాధారాలతో కొండవీటి రెడ్డి రాజ్యవైభవాన్ని తెలుగు పద్యాలలో ఇంకా ఎన్నో కావ్యాలను రాసిన బెల్లారి శ్రీనివాసమూర్తి మీద అవశ్యం చేయవచ్చు.

తిరువతి వేంకటకవులు ప్రాచీన కవిత్వానికి భరతవాక్యం మీనాకు నాందీవాక్యం పలికారు. -బ్రాహ్మవివాహం చదువుకుండానే కన్యాశుల్కం రాశాడు గురజాడ-ఒక పార్వీగజల్ వినేదాక ముత్యాలసరం పుట్టించలేకపోయాడు గురజాడ-పర్యవసన ప్రక్రియలకు కందుకూరియే ఆద్యుడు-విశ్వనాథ అధునిక నాగరికతకు వ్యతిరేకి-అధునిక తెలుగు కవిత్వం అం భావకవిత్వం అధ్యుదయ కవిత్వమే-ఇలాంటి ఎన్నో చర్చనీయ వివాదపద అంశాలను గ్రహించి పునర్మూల్యాంకనం చేయవచ్చు. వనకవిత్వంలో వచ్చిన ఆత్మనివేదనం భక్తితత్వం సంప్రదాయిక భావనలను విశ్లేషించవచ్చు

విశ్వనాధమీద ముఖ్యంగా ఆయన నవలలమీద ఉన్న అపారమైన ఇంగ్లీషుప్రభావాన్ని రేఖామాత్రంగా విశ్లేషిస్తూ ఆలోచనాత్మకమైన వ్యాసాన్ని పోలాప్రగడ సత్యనారాయణమూర్తిగారు 'విశ్వనాధ పాహితి సమాలోచనం' (పుట లు 55-66)లో రాశారు. ఆంధ్రఆంగ్ల భాషల్లో అభినివేశం ఉన్న విద్యార్థులు పరిశోధించాల్సిన అమూల్యమైన అంశం ఇది. ఈ అంశంపై తగిన సామర్థ్యంతో పరిశోధన చేయగలిగితే ఆ పరిశోధకుడికి అందరిలోను గుర్తింపు, తగిన కీర్తి ప్రతిష్టలు వస్తాయి. విశ్వనాధ రాసిన 'దమయంతి స్వయంవరం' నవల చైతన్య స్రవంతి శిల్పానికి అత్యుత్తమమైన ఉదాహరణ.పరిశోధకులు విశ్లేషించుకోవచ్చు.

ఆచార్య బి రామరాజుగారి జానపద వాఙ్మయోద్ధరణ కావ్య పరిష్కరణంగురించి, అంతర్జాతీయ స్థాయిలో గుర్తింపు పొందిన ప్రసిద్ధ భాషాశాస్త్రవేత్తలు ఆచార్య భద్రిరాజు కృష్ణమూర్తిగారి భాషసేవగురించి విద్యార్థులు పరిశోధించడానికి వీలుకోవచ్చు. రాష్ట్రవేలువల ఉద్యోగం చేస్తూ కూడా మహత్తరమయిన సాహితి కృషి చేసిన వ్యక్తి ఆర్వీయస్ సుందరంగారు. సృజనాత్మకపరిశోధనాత్మక అనువాద రంగాల్లో ఆర్వీయస్ కృషికి గుర్తింపుగా ఒక ఎం.ఫిల్ చేయవచ్చు.

విక్రమదేవవర్మ (1869-1952) గారు యూరోపియన్ రచనలు చేసినవారు. హిందీ ఇంగ్లీషు ఒరియా సంస్కృతాంధ్రాలలో పండితుడు. కళాపూర్ణోదయాది ప్రబంధాలను

ఒరియాలోకి అనువదించారు. శ్రీనివాస కళ్యాణం, కుందమాల, బుద్ధచరిత్ర మొదలగు నాటకాలు రాశారు. తణుకెట్టి రామారావుగారు 'విక్రమదేవవర్మ రచనలు'ఒక సంపుటం కూడా వేశారు. ఎందరెందరో తెలుగు కవులను పోషించారు. ఆయన జీవితంసాహిత్యం మీద ఒక పరిశోధన చేయించుకోలేమా? సుమారు 20లక్షల రూపాయలదాకా విరాళమిచ్చి, 14ఏళ్ళు ప్రో-చాన్సలర్‌గా పనిచేసి స్థిరమైన పునాదులు వేసినందుకు కృతజ్ఞతగానైన ఆంధ్రవిశ్వవిద్యాలయం తెలుగుశాఖ పూనుకోవాలి ఆంధ్రవిశ్వవిద్యాలయం కళాప్రపూర్ణ డిలిట్ గౌరవాలతో, ఒక కళాశాలకు ఆయన పేరు పెట్టడంతో ఆయనను సత్కరించి ఉండవచ్చు తెలుగుశాఖకు ఇదొక అవకాశం. ఆచార్య టి.దొణప్పగారు విక్రమదేవవర్మ గురించి అనేక వివరాలతో రాసిన వ్యాసం 'తెలుగు వైతాళికులు' (పుటలు 152-172)లో చూసుకోవచ్చు. కాశీభట్ల బ్రహ్మయ్యశాస్త్రి ంజనగరం తెవ్వెరు మాళ్ళయ్య, నాగపూడి కుప్పుసామయ్య, చిలుకూరి వీరభద్రరావు, మంగిపూడి వెంకటశర్మ, జనమంచి శేషాద్రిశర్మ, మల్లంపల్లి సోమశేఖరశర్మ ఇలాగా కొన్ని పందల మంది జీవిత సాహిత్య విశేషాలను పరిశోధనాంశాలుగా గ్రహించవచ్చు. చెప్పడం సులభం కావచ్చు. పరిశోధనాంశంగా స్వీకరించాక చాలినంత సమాచారం దొరకడంలో మాత్రం ఎవరూ వూహించడలేరు. లైబ్రరీలు పరిశోధన దాహాన్ని సరిగా తీర్చడం లేదు. యాభై అరవై ఏళ్ళక్రితం వచ్చిన పుస్తకం పది వన్నెండేళ్ళ క్రితం వచ్చిన వ్యాసం కావాలన్న దొరికించుకోలేని స్థితి దాపురించింది. ఇది చాలావిచిత్రం. మధునావంతుల వారి 'ఆంధ్రరచయితలు' వేకుమళ్ళ కామేశ్వరరావు గారి 'నా వాఙ్మయమిత్రులు', కురుగంటి సీతారామయ్యగారి 'నవ్యాంధ్రసాహిత్యవీధులు', తెలుగు అకాడమీ ప్రచురించిన 'తెలుగు సాహిత్య కోశం' రెండు సంపుటాలు తిప్పేస్తే ఎన్నో మంచి మంచి అంశాలు దొరుకుతాయి. ఇప్పుడిప్పుడే పైకి వస్తున్న వర్తమాన,వర్తమాన కవి పండిత రచయితల మీద, ఆధునికధోరణుల మీద ఎం ఫిల్, పి హెచ్ డి లు చేసి చేతులు దులిపేసుకోవడం తగదు వీటిని గురించి భవిష్యత్తులో ఎట్లాగు చేస్తారు తెలుగు జాతి సాహిత్య సామాజిక అభ్యుదయాలకు నిస్వార్థంగా తమ జీవితాన్ని ధారపోసిన మహనీయుల జీవిత రచనావిశేషాలను 'వనిగట్టుకొని' రికార్డ్ చేయకపోతే భవిష్యత్తులో అసలేమీ దొరకపు మన తరానికి కృతఘ్నతా దోషం అంటుకుంటుంది. వారిమీద పరిశోధన చేస్తే సమాజానికి ఏం ఉపయోగం అన్న వెర్రిప్రశ్న వేయవచ్చు ఇప్పుడు చేస్తున్న అన్ని పరిశోధనలు సమాజ స్వరూపాన్ని ఏదో మార్చేస్తున్నట్లు

పరిశోధన వికాసం

విశ్వవిద్యాలయాల్లో ఎం ఫిల్, పి.హెచ్.డి. డిగ్రీల నిమిత్తం చేసే వ్యాసంగానికి పరిశోధన అన్న రూఢి ఏర్పడింది. మద్రాసు విశ్వవిద్యాలయంలో చిలుకూరి నారాయణరావు గారు

మొదటిసారిగా తెలుగుకు సంబంధించి డాక్టరేట్ గ్రహించారు. ఇది 1930లో జరిగిన ముచ్చట. అంటే విశ్వవిద్యాలయాల్లో తెలుగుమీద పరిశోధన మొదలై నేటికి అరవై ఏడేళ్ళు అయింది 1945లో కె వి ఆర్ నరసింహంగారు ఆంధ్ర విశ్వవిద్యాలయంలో డాక్టరేట్ పొందారు ఆ రోజుల్లో నరసింహం మాస్టారు డాక్టరేట్ పొందారని ఎంతో గొప్పగా చెప్పుకునేవారట మరో పదకొండేళ్ళు గడిచాక 1956లో ఆంధ్రవిశ్వవిద్యాలయం మరో ఇరువురు విద్వాంసులను డాక్టర్లను చేసింది వారు కొత్తపల్లి వీరభద్రరావుగారు, తంగిరాల నారాయణశాస్త్రిగారు. ఉస్మానియా విశ్వవిద్యాలయం తెలుగుశాఖ నుండి ప్రథమడాక్టర్‌గా చిరకీర్తితులైన వారు బి రామరాజుగారు 1956లో జానపదగేయ సాహిత్యంమీద పరిశోధించి యావద్భారతదేశంలోనే ప్రప్రథమ జానపద పరిశోధకులుగా గణుతికెక్కారు. మరో సంవత్సరానికి అంటే 1957లో దివాకర్ల వేంకటావధానిగారు ఉస్మానియా నుండి ,ఎస్ వి. జోగారావుగారు ఆంధ్రనుండి డాక్టర్లయ్యారు 1958లో మద్రాస్ నుండి జి.వి కృష్ణారావుగారు, 1960లో వల్లాదుర్గయ్యగారు కేతవరపు రామకోటిశాస్త్రిగారు ఉస్మానియా నుండి పిహెచ్‌డీలు గ్రహించారు. తెలుగులో పరిశోధన మొదలైన 1930నుండి 1960దాకా మూడు దశాబ్దాల్లో మద్రాసు నుండి ఇరువురు ఆంధ్రనుండి నలుగురు ఉస్మానియా నుండి నలుగురు డాక్టరేట్లు పొందారన్నమాట.

పరిశోధన విశ్వవిద్యాలయాల్లో పదోన్నతిలో భాగంగా, విద్యుక్తధర్మంగాను మారింది స్థిరమైంది 1961 నుండి అని లెక్కవేసుకుంటే ఈ మూడున్నర దశాబ్దాల కాలంలో ఎం.ఫిల్, పిహెచ్‌డీలు 2700 దాకా వచ్చాయి. 1956నుండి 1971ల మధ్యకాలంలో ఎన్ని వచ్చాయో 1972-86 మధ్య అంతకు రెట్టింపు సిద్ధాంతగ్రంధాలు వచ్చాయి. 1987వరకు మొత్తం 1156 పరిశోధనలు లెక్కతేలాయి. ఈ దశాబ్దంకాలంలో ఒకటిన్నర రెట్లు పెరిగినట్లు ఈ పుస్తకం సాక్ష్యమిస్తుంది ఇది బలుపు కావచ్చు వాపు కావచ్చు. ఈ ప్రస్థానంలో ఎన్నెన్నో మలుపులు, మెరుపులు, ఉత్థానపతనాలు, ఆశలు నిరాశలు అన్నీ కలగాపులగంగా కనిపిస్తాయి. అత్యద్భుతమైన పరిశోధన గ్రంధాలు వచ్చాయి. పేలవమైనవి వచ్చాయి. ఒక ప్రక్రియ ఆవిర్భావ వికాసాలకు అద్దం పట్టిన రచనలు, ఒక యుగకర్తలాంటి కవి దార్శనికదృష్టినీ ప్రతిభామహత్వాలనూ విశ్లేషించి చూపిన గ్రంధాలు వచ్చాయి. ఒక సిద్ధాంత ప్రతిపాదనం గమ్యంగా సాగిన రచనలు వచ్చాయి. భాషాపరిణామ విశేషాలను బేరీజువేసిన రచనలు వెలువడ్డాయి. హాస్టల్‌లో తిండి తినడం కోసం రాసినవీ ఉన్నాయి. ఏదో నెత్తిమీద మన్ను బరువు దింపుకొందామనే రచనలు ఉన్నాయి ఏమాత్రం అవసరంలేని అంశాలమీద పిహెచ్‌డీలు వచ్చాయి. నిందలు, ప్రశంసలు సత్కారాలు, ధిక్కారాలు తెలుగు పరిశోధన చరిత్రను మిశ్రమ్మంగా వరించాయి మంచి ఫలితాలతో మనం పేచీ పడవలసిన అవసరంలేదు. మళ్ళపట్టి మన్నస్తారా ప్రతిష్ఠించడానికి మనవారికి వోరు కూడా రాకపోవచ్చు (రాయకూడదు) నాసిరకం పరిశోధనలమీద

AC No. 7037

కత్తిదూయడానికి సర్వులు అత్యుత్సాహంగా ముందుంటారు. ఈ పరిశోధనల్లో చోటు చేసుకొన్న బలహీనతల మూలంగా పరిశోధనవల్ల తెలుగు విమర్శక లోకానికి జరిగిన వికాసం, కలిగిన వెలుగు సైతం మరుగున పడిపోయే స్థితి ఏర్పడింది.

పరిశోధనవల్ల జరిగిన మంచి పరిణామాలను మంచి ఫలితాలను ముందుగమనిద్దాం.

సాధారణంగా అవసరం పడితే తప్ప చదవడానికి వీలుకోని భాషాశాస్త్ర వ్యాకరణ ఛందోలంకారాది శాస్త్రాల పరిశీలన, అన్వయం పరిశోధన వల్లనే సాధ్యమైంది. ప్రబంధ భాషమీద రావిభారతిగారు శ్రీనాథుని భాషమీద వేటి అనంతరామశాస్త్రి - పియల్ శ్రీనివాసరెడ్డి గారలు, శాసనభాషకు, వివిధ కావ్యాలకు పరిశోధకులు రాసిన వర్ణనాత్మక వ్యాకరణాలు, అమరేశం రాజేశ్వరశర్మ బొడ్డపల్లి పురుషోత్తంగార్ల వ్యాకరణ పరిశోధనలు కె. సర్వోత్తమరావు సంగనభట్ల నరసయ్య ఎన్.ఎస్.రాజు గార్ల ఛందఃపరిశోధనల్లు, వీరగాథలమీద తంగిరాల వారి గ్రంథం, జానపదగేయాలకు అలంకారశాస్త్రసమన్వయం చేసి మాపిన రుక్ముద్దిన్ గారి సిద్ధాంతగ్రంథం, ఎంతో శ్రమతో విషయసేకరణ చేసి క్రోడీకరించి రూపొందించిన కసిరెడ్డి గారి పాడుపు కథల సిద్ధాంత గ్రంధం మొదలైన వన్నీ పరిశోధన డిగ్రీ ఒకటి చేయవలసి రావడం వల్ల వచ్చినవే తప్ప ఆ రచయితలు స్వతంత్రంగా వాటిని అలా శ్రమకోర్చి రాస్తారని భావించలేం ఈ నాటికీ ఆ రంగాలలో ఆ పుస్తకాలు ప్రామాణికంగా పాఠకులకు ఉపయోగపడుతున్నాయి

యుగద్రష్టలైన కవుల ప్రతిభామహత్వాలను అనితరసాధ్యంగా విశ్లేషించి మాపిన గ్రంధాలు విశ్వవిద్యాలయాల్లోనే వచ్చాయి. కేతవరపు రామకోటిశాస్త్రి గారి తిక్కన కావ్యశిల్పం, జి వి.సుబ్రహ్మణ్యంగారి మార్కండేయ పురాణం, తుమ్మపూడి కోటేశ్వరరావుగారి ఆముక్తమాల్యద ధూళిపాళ శ్రీరామమూర్తి పోతనభాగవతానుశీలనం, వివియల్ నరసింహారావు నన్నయ అక్షర రమ్యతలాంటివి ఒజ్జబంతులై విలిచాయి. పరిశోధన అనే ప్రేరణే లేకపోతే వీరెవ్వరు ఈ అంశాల మీద ఇంత విస్తృతస్థాయిలో గ్రంధాలు వ్రాసేవారు కారేమో. ఏ కవిత్వమో, వర్తమాన కవుల మీదనో రాసుకునేవారేమో.

ఆధునికాంధ్ర కవిత్వ మహాంభోరాశిని మధించి తీసిన సారస్వత నవామృతము పి నారాయణరెడ్డిగారి సిద్ధాంతగ్రంథం. ఈ పుస్తకాన్ని వారురాయకపోయిన జ్ఞానపీఠం వచ్చేది కాని యూనివర్శిటీలో డాక్టర్ తర్వాత ప్రొఫెసర్ ఆ తర్వాత వైస్‌ఛానల్సర్ కాలేకపోయేవారు "పట్టముతో పాటు పదికాలముల పాటు నిలుచు గ్రంథము రచించుటకు వీలు" కల్పించినది ఉస్మానియా విశ్వవిద్యాలయాధికారులే. వేటికీ ఆధునికాంధ్ర కవిత్వాన్ని అధ్యయనం చేయడానికి ప్రథమస్మరణీయమైనది వారి గ్రంధమే. పదోన్నతికే అయినా పౌరుషంతో రాయబడిన గ్రంధమది డాక్టరేట్ అన్నమెట్టు ఎక్కాల్సిన అవసరమేలేకపోతే నారాయణరెడ్డిగారు మరోరెండు

కవితాసంకలనాలు వేసుకునేవారు. కాని సిద్ధాంతగ్రంథరచనం జోలికి వెళ్ళకపోయేవారు. మూడు ముద్రణలు వేసినా తర్వాతి వివరాలు చేర్చకపోవడానికి కారణం మౌలికంగా కవిత్వం, వక్తృత్వం తన రంగాలు తప్ప పరిశోధన, విమర్శలు కావనుకోవడమే వేమో ! తనను గురించి కూడా తానే రాసుకోవలసి రావడం కూడా ఒక కారణం కావచ్చు. సి. నారాయణరెడ్డి గారు పరిశోధన విమర్శ తమ వృత్తిగా స్వీకరించి ఉంటే తెలుగువారికి స్పష్టత, సంయమనం అవగాహన కలిగిన పరిశోధకుడు విమర్శకుడు లభించి ఉండేవాడు.

ఆచ్చగే ఎస్వీరామారావు, వేల్చేరు నారాయణరావు, వెన్నెకేశవరెడ్డి, ఎన్.గోపి, ముత్తేవరేంద్ర, యశోదారెడ్డి, సంపత్కుమార, కేతువిశ్వనాథరెడ్డి కె.మలయవాసిని ఎల్లూరి శివారెడ్డి ఎస్వీసత్యనారాయణ మొదలైన వారి గ్రంథాలెన్నింటినో పేర్కొనవచ్చు. వారెవ్వరు తమ సిద్ధాంత గ్రంథాలస్థాయిలో మరో గ్రంథాన్ని రాయలేదు. ఈ పేర్లు ఊరికే ఉదాహరణకోసం చెప్పుకొన్నవే. మాటికి తొంభై మంది విద్వాంసులు తమ పరిశోధన గ్రంథం స్థాయిలో మరో పుస్తకం రాయకపోవడం; సిద్ధాంతగ్రంధరచనకు వెచ్చించినంత కాలం, శ్రమ, వ్యయం మరోరచనకు కేటాయించకపోవడమే పరిశోధన ప్రాముఖ్యాన్ని, ప్రాధాన్యాన్ని తెలుపుతుంది. పైన పేర్కొన్న వన్నీ వెనుకటివే. ఇప్పటివాళ్ళ సంగతేమిటి? అనవచ్చు. ఇప్పటి వారుసైతం ఎన్నో మంచి గ్రంథాలు రాయకపోలేదు. "ప్రజానాట్యమండలి ప్రదర్శనకళలు" పై పరిశోధించిన డా. చింతా సత్యనారాయణ విషయసేకరణకోసం ఎంతో శ్రమపడ్డాడు. ప్రజానాట్యమండలి 1943లో మొదలైంది. కాని ఏరోజున మొదలైందో గుర్తించడానికి ఎన్నో పాట్లు పడవలసివచ్చింది.

శ్రీమతి వి రాజేశ్వరిగారు తెలుగునవలల్లో వరకట్న సమస్య చిత్రణ(1990)ను గురించి పరిశోధిస్తూ వరకట్న సమస్యను సాంఘికశాస్త్ర పరిధ్యంలో చక్కగా విశ్లేషించారు. పట్టికలు, టేబుళ్ళు, ప్రోఫార్టులతో గణాంకశాస్త్రపద్ధతులను తొలిసారిగా ప్రయోగించి సహస్రముఖాలుగా వికృతరూపంగా దాల్చిన వరకట్న సమస్యను మనముందుంచారు.

తెలుగు సినిమా పాటల మీద, చరిత్ర కైఫీయత్తులమీద, నవలలమీద ఇత్యాద్యనేకాంశాల మీద విశ్వవిద్యాలయాల్లో వచ్చిన గ్రంథాలతో పోలిస్తే బయటవచ్చిన గ్రంథాలు చాలా తక్కువ. గోపీచంద్ కథల మీద, నవలలమీద బుచ్చిబాబు మీద మంచి గ్రంథాలు యూనివర్సిటీలలోనే పరిశోధనలో భాగంగా వచ్చాయి. ఇక జానపదం, గ్రామనామాలు, భాషాశాస్త్రం విశ్వవిద్యాలయాలను ఆసరాగా చేసుకొని వృద్ధిపొందుతున్నవే. విశ్వవిద్యాలయాల్లో జానపదం మీద 235పై చిలుకు ఎం ఫిల్, పిహెచ్‌డిలు వచ్చినట్లు దాఖలా ఉంది మరి విశ్వవిద్యాలయం వెలువల జానపద సాహిత్యాన్ని పరిశీలిస్తు ఎన్ని గ్రంథాలు వచ్చాయి?

శ్రీకాకుళ ఉద్యమసాహిత్యం, భక్తికవులు- సామాజిక విశ్లేషణ (1993-94); భారతీయ వ్యాఖ్యాన సంప్రదాయం - తెలుగులో వ్యాఖ్యానాలు (1990); తెలుగులో మృచ్ఛకటికం

(1991), తెలుగు సినిమా పాట (1991), ఆధునిక తెలుగు సాహిత్యంలో అధిక్షేప ధోరణులు (1992), తెలుగులో వచన్యనిఘంటువులు (1993), తెలుగులో యాత్రా చరిత్రలు(1990) తెలంగాణాలో సాహితీ సాంస్కృతిక చైతన్యం- పత్రికలపాత్ర (1996), జానపదబిక్షుక గాయకులు(1996); భావకవిత్వంలో స్త్రీ (1987); కవయిత్రుల కవిత్వంలో స్త్రీ మనోభావాలు (1990), కాకతీయ యుగ సాహిత్యంలో స్త్రీల సామాజిక స్థితి గతులు(1996), తెలుగు సాహిత్యంపై శరత్ ప్రభావం (1990); విశ్వనాధ నవలలు-మానవ సంబంధాలు (1994), ఆధునిక కవిత్వం వస్తువు రూప పరిణామం (1992); అభ్యుదయ కవిత్వంలో స్త్రీ (1989), తెలుగు కవిత్వంలో భావచిత్రాలు (1996); అభ్యుదయ కవిత్వంలో మధ్యతరగతి జీవితచిత్రణ (1982); ఆధునిక తెలుగు కవిత్వంలో "నేను" (1990)

ఇలాంటి మంచి మంచి అంశాలు ఎన్నుకొని చక్కగా రాసిన సిద్ధాంత గ్రంధాలను లెక్కకుమించి పేర్కొనవచ్చు.

మరో పార్శ్వం

ఇక సిద్ధాంత గ్రంథాలు ఆశించిన స్థాయిలో ఉండడంలేదని పలువురు ఆందోళన వెలిబుచ్చుతున్నారు పత్రికల్లో సూటివ్యాఖ్యలు; వ్యంగ్యరచనలు చేస్తున్నారు. ఈ ప్రమాణాల పతనంలో వ్యక్తి గత దోషాలు, వ్యవస్థాగత దోషాలు, సామాజిక దోషాలు ఎన్నెన్నో ఉన్నాయి. నేడు పరిశోధకుల పరిస్థితి, పర్యవేక్షకుల స్థితి 'పోబో నీళ్ళకున్ పలుచనై ..' అన్నట్లు నానాటికి దిగజారుతుంది. పూర్వపు ప్రతిభాపాండిత్యాలు, శ్రద్ధాభక్తులు కనుమరుగైపోయాయి. పరిశోధకుల స్థాయి పర్యవేక్షకులస్థాయి రెండూ దిగజారుతున్నాయి.

ప్రమాణాలకోసం పరితపించడం మూర్ఖత్వమనీ ప్రయోజనాలు సాధించడమే మనిషి లక్ష్యం అనీ వేగంగా ముందుకు దూసుకుపోతుంది యువతరం అయితే ఈ కొరవ ఈ వేగం విద్యాసముపార్జనం పట్ల రచనాభ్యాసంపట్ల మేపవలసిన అవసరం ఎంతైనా ఉంది. చేకూరి రామారావు గారన్నట్లు కష్టపడడానికి ఇష్టంలేని ఒక తరం తయారయింది రకరకాల విద్యేతరప్రభావాలతో సామాజిక కారణాలతో ' సిద్ధాంత వ్యాసరచనకు మార్గదర్శక సూత్రాలు' నిర్వచించే, నిర్ణయించే స్థానాలలోకి వచ్చికూర్చుంటున్నారు. అలా వచ్చాకయినా దృష్టిని స్థాయి పెంచుకొనే వైపు ప్రసరించవేసుకోకపోవడం గమనార్హం. విశ్లేషణ అన్వయసామర్థ్యం మాటదేవుడెరుగు. పుట్టెడు వాక్యనిర్మాణ దోషాలతో, అక్షరదోషాలతో అనన్యయంగా రాసేసి డిగ్రీలు తెచ్చుకొన్న పరిశోధకులూఉన్నారు ఆ పరిశోధకులే పర్యవేక్షకులుగా పరిణమించి మార్గదర్శనంచేస్తున్నారు. ఒక ముద్రిత సిద్ధాంత వ్యాసం వాక్యనిర్మాణ దోషంతో మొదలవుతుంది. ఆ పరిశోధకుని పర్యవేక్షకుడు గొప్పవాడే. పరిశోధకుడు ఆ తర్వాత పర్యవేక్షకుడయ్యాడు కూడా రాసింది

ఒకపారి పరిమాసుకుందాం అనే ఓపిక లేకపోవడం, వేర్చుకోవాలన్న ఆసక్తి లేకపోవడం. ఏమి రాసినా ఎట్లారాసిన డిగ్రీవస్తుందన్న నిర్లక్ష్యం అంతే.

ఉమ్మాసకులొక్కరే వెడిపోయారు దేశమంతా బాగుందన్నట్లు అభాండాలు వేయడం పబుకాదు. ఈ స్థితి తెలుగుళాళకే పరిమితమూ కాదు. ఎ.వున్నారావుగారొకసారి చెప్పిన మాటలు స్మరించుకొందాం. 'ఈ ప్రమాణాలు పడిపోవడం అనే ఆవేదన కేవలం ఈ తరం వారిదే కాదు. దాదాపు అన్ని తరాలవారూ కొందరు ఈ భావనకు గురైనట్లు తెలుస్తుంది. మాకు బోధించిన వారు తమ తరంవారి అభినివేశాలూ శ్రమశీలాలూ తమ విద్యార్థులలో లేవని విమర్శించేవారు. అయితే వారి ఆచార్యులూ వారిని అదేవిధంగా అనలేదని చెప్పలేం. కాగా ఈ ప్రమాణాల పతనమో, రాహిత్యమో ఇలాంటివి ఏమాడు తప్పనిసి అని గ్రహించాలి. కాకపోతే నేడు మారిన సాంఘిక పరిస్థితుల వల్ల చదువరుల సంఖ్య బాగా (పాతకాలంతో పోల్చిస్తే) పెరిగిన కారణాన ఆ పెరుగుదల ప్రమాణానికి అనుగుణంగా ఈ పతనాల ప్రమాణమూ పెరిగి ఉండవచ్చు. అది అనివార్యంగదామరి.... అమానకరమైన పరిస్థితుల్లో మన చదువుల్నీ మన పరిశోధనల్నీ ఉంచుకోవడం విషాదకరమైన పరిణామమే. ఆ పరిణామానికి ప్రత్యక్షంగానో పరోక్షంగానో మనమూ; కొంతవరకు మన పూర్వులూ బాధ్యులే ! కాని వాస్తవమేమిటంటే ఈ పరిణామం ఈ దేశాన ఏ ఒక్క విభాగానికో, యూనివర్శిటీకో పరిమితమై లేదు. తెలియవచ్చినంతవరకు పరిశీలిస్తే.

జాతి శీలంలోనే ఏదో వెలితి ఏర్పడినపుడు దాని ప్రభావం ఆ జాతి అన్ని వర్యల్లోనూ ప్రస్ఫుటంగా ప్రతిఫలించక తప్పదు. ఆ వెలితి ఒక విద్యారంగానికే ఇక్కడ పరిమితమనలేము. అది పరిపాలనా వ్యాపార వాణిజ్య అది వివిధజాతి జీవన ప్రక్రియలకూ వ్యాపించే ఉంది. కాగా భాగీరథీ గంగతో పాటు భారతీయ జీవనగంగను కూడా (ముఖ్యంగా విద్యాధికుల) ప్రక్షాళన చేయవలసిన అవసరం వుచ్చంగా ఉంది. అప్పుడు గాని అన్నిటి మాలిన్యాలతో పాటు విద్యారంగ మాలిన్యమూ తొలగిపోదు.[1]

ఈ రోజు సౌకర్యాలు ఎంతగా పెరిగినా మన పూర్వులు సాధించిన పాండితీ ప్రాభవాలను మించి సాధించుకోగలిగిన పరిస్థితులులేవు. ఈ తరానికి బహుముఖీనకత్వం ఎక్కువ. పైపెచ్చు సంఘంలో అంతటాపెరిగిన వాణీపూజ కన్నా లక్ష్మీపూజ మీద మనసు. అవసరాలు పెరిగిపోతున్నాయి. ఒక గంటసేపు అదెంత మంచి సిద్ధాంతగ్రంథమైనా పరే చదవడం కన్నా ఆ గంటసేపు ఏదో పనిచేసుకొనో ఏ యూనివర్శిటీపేపర్లు దిద్దో నాలుగు రూకలు సంపాదించుకోవడం ఎక్కువప్రయోజనదాయకం. పర్యవేక్షకులు దైనందిన కార్యభారంతో

---

1. పల్లవగ్రాహి పాండిత్యం (వ్యాసం) తెలుగు పరిశోధన 4వ సంచిక 1988.

వర్యవేక్షకులు సైతం దానిని గురించి అంతగా వట్టించుకోవడం లేదనిపిస్తుంది. పిహెచ్ డి లో పర్యవేక్షకుడు లభిస్తే ప్రవేశం దొరుకుతుంది విద్యార్థులు ఎం.ఫిల్ తొందరగా ముగించేసుకోపోవచ్చునని, దానికి అన్లై చేసి మెరిట్ ప్రకారం ప్రవేశం లభించక ఎవరో ఒక వర్యవేక్షకుని దగ్గర సీటు ఖాళీగా ఉందేమో వెతికి ఎవరో ఒక వర్యవేక్షకుని దగ్గర సీటు సంపాదించుకునే వరిస్థితులున్నాయి. ఇవ్వటి సామాజిక వరిస్థితులు విద్యార్థుల్ని లక్యరహితమైన వనికి ఎలా నెట్టేస్తున్నాయో తెలుసుకొనడానికి ఉదాహరణ అని రాచపాళెం చంద్రశేఖరరెడ్డి గారి అభిప్రాయం వాస్తవికమైంది.1 విభేదించాల్సిన అవసరం అయితే ఆహోరాత్రాలు కష్టవడి చదివి అత్యధిక మార్కులు సంపాదించుకొన్నవాడు చదువుకోవడానికి తిరస్కరింవబడడం ప్రజాస్వామ్యంలో ప్రగతి వాదలక్షణంగా భాసిస్తున్నవ్పుడు విద్యార్థులు వక్కదారులు తొక్కడంలో వింతేమీలేదు. సహజవరిణామమే. ఎం.ఫిల్ ప్రవేశవరీక్ష ద్వార అవకాశం పొందలేకపోయిన వలుకుబడిగలిగిన విద్యార్థులు ఎక్కడో అక్కడ ఎట్లాగోఅట్లా తంటాలు వడి పిహెచ్ డి లో సీటు సంపాదించుకొంటారు.

ఆశయాలు ఎప్పుడూ ఆదర్శవంతమైనవే. వరిశోధన లో 'శిక్షణ'ఇవ్వాలన్న ఆదర్శంలో ఎవరూపేచీపెట్టుకోరు. కాని అసలు శిక్షణ అన్నది ఎవరికివారు అనుభవంతో నేర్చుకోవలసిన, పొందవలసిన మానసిక వ్యాపారం. వంటలపుస్తకం చదివినంతమాత్రాన, బట్టీయం వట్టినంతమాత్రాన వంట చేయడంకాని వంటరుచి ఆస్వాదించడం కాని సాధ్యం కానట్లే వరిశోధనవద్ధతులనేవి, శిక్షణ ఇవ్వడం అనేది ఎప్పుడూ స్థూలమైందే. ఎవరికివారు విశేషవరిశ్రమతో తత్సంబంధమైన దృష్టితో అనుభవంలోకి తెచ్చుకోవలసిందే. అందువల్లనే కాబోలు. ఎం ఫిల్ క్లాసులు నామమాత్రమవుతున్నాయి. టైంటేబిల్లో వీరియడ్స్ లెక్క చూపుకోవడానికి మాత్రమే వనికి వచ్చేవి అవుతున్నాయి లేదా ఎం.ఎ లో చెప్పిన అంశాలనే తిరిగి చెప్పేవి అవుతున్నాయి ఈ స్థితి అంతరించి అన్ని విశ్వవిద్యాలయాల తెలుగు శాఖల్లో ఎం.ఫిల్ క్లాసులకు చెప్పే సిలబస్‌లను సమన్వయిస్తు కొత్తది ప్రయోజనాత్మకమైనది తయారుచేసుకోలసిన అవసరం కనిపిస్తుంది కనీసం ఆ విద్యార్థులకు భిన్నభిన్నమైన రిఫరెన్స్ గ్రంధాల వరిచయం కలిగించాలి స్వామి కణ్ణపిళ్ల ఐ వీ.ఎస్. అనే మహానుభావుడు క్రీ శ ఒకటో శతాబ్ది నుండి 2000 దాకా ఒక 'ఎఫిమరీస్' తయారుచేశాడు. దానిలో క్రీస్తుశకం, విక్రమశకంహిజ్రీ, ఫసలీ శాలివాహనశకం మొదలైనవాటికి సమానమైన తేదీలు, వారాలు, తిథులు ప్రదర్శించారు కవుల, శాసనాల, రాజుల కాల నిర్ణయాలుచేయడంలో వెనుకటి వరిశోధకులందరూ ఈ వుస్తకాన్ని అమితంగా వాడుకొన్నారు మరి నేటి వరిశోధక విద్యార్థులెంతమందికి ఈ వుస్తకం తెలుసు? కాశీనాధుని నాగేశ్వరరావుగారి ముద్రితాముద్రిత గ్రంథవాఙ్మయసూచిక 1933దాక ప్రమరితమైన గ్రంధాలను ప్రక్రియలవారీగా వుటలు, సంవత్సరం, ప్రమరించిన సంస్థ ఇత్యాదివివరాలెన్నిం టినో అందిస్తుంది.

సాహిత్య వరిశోధన వుట 81 (ఆంధ్ర విశ్వవిద్యాలయం తెలుగు శాఖ ప్రమరించిన సైక్లోస్టైల్ ప్ర

ఏ ప్రభుత్వ సంస్థకు పట్టని ఈ పుస్తకాన్ని ఇటీవలె ప్రాచీపబ్లికేషన్స్‌వారు పునర్ముద్రించారు. మరి ఈ గ్రంథాన్ని చూసిన వారెంత మంది? వర్ణనరత్నాకరం, ఆంధ్ర క్షత్రియ రత్నాకరం, తంజావూరు, మద్రాసు గ్రంథాలయాల కేటలాగులు, విజ్ఞానసర్వస్వ సంపుటాలు లాంటి ఆకరగ్రంథాలతో విద్యార్థులు పరిచయం చేసుకోగలగాలి. ఎం.ఫిల్ క్లాసులు నిర్వహిస్తున్న అధ్యాపకులు పరిచయం చేయడం సముచితం.

అట్లాగే కొన్ని సిద్ధాంత గ్రంథాల ప్రణాళికలను తరగతిగదిలో విద్యార్థుల చేత సమీక్షింపజేయాలి కనీస వర్షంలో ఆ పరిశోధకులు చేస్తున్న అంశాల మీద ఎం.ఫిల్ తరగతిలో చర్చలు నిర్వహించవచ్చు. సాధారణంగా పన్నెండుమంది విద్యార్థులు ఎం ఫిల్‌లో చేరుతారు. మరి ఆ పన్నెండు అంశాలమీద రెండేసి పిరియడ్స్ చొప్పున 24 పీరియడ్స్ సామూహిక చర్చాకార్యక్రమం పెట్టుకోవడంలో పెద్దగా శ్రమపడవలసిందేమీ ఉండదు.

ఏకాంశనిష్ఠంగా ఎం ఫిల్ సాగితే బహుముఖాలుగా పిహెచ్ డీ సాగడం గమనించవచ్చు ఎం ఫిల్‌లో తీసుకొన్న అంశానికి కొనసాగింపుగా పిహెచ్ డిలో అంశాన్ని తీసుకోవాలని యు జి సి నిర్దేశం కూడా ఉంది. ఆ విధంగా కొంతమంది పరిశోధకులు పరిశోధనాంశాలను గ్రహించారుకూడా. పి సుబ్బాచారిగారు జానపదవిజ్ఞానంలో రుంజలు (1989) అని ఒక ఆశ్రితకులసాహిత్యాన్ని ఎం ఫిల్‌లో విశ్లేషించి దాదాపుపాతికఆశ్రిత కుల సాహిత్య సంస్కృతులను పిహెచ్ డిలో విశ్లేషించారు. వి శాంతకుమారిగారు వన్నియభారతంలో సంబోధనలు అనే అంశం మీద ఎం ఫిల్ చేసి మహాభారతంలో సంబోధనలు అని అంశాన్ని పిహెచ్.డికి గైకొన్నారు. పి.హెచ్. వరప్రసాద్‌గారు శ్రీకాకుళాంధ్ర జిల్లా క్షేత్ర మాహాత్మ్యాల మీద ఎం.ఫిల్, ఉత్తరాంధ్ర జిల్లాల క్షేత్ర మాహాత్మ్యాల మీద పిహెచ్ డి చేశారు. కె. నాగజ్యోతిగారు ప్రాచీనాంధ్ర వాఙ్మయంలో సత్యభామ రూపురేఖా విలాసాలను వైశిష్ట్యాలను ఎం.ఫిల్ లో విశదీకరించి, పిహెచ్‌డీలో ప్రాచీనాంధ్ర సాహిత్యంలో శ్రీకృష్ణుని అష్టమహిషులను గురించి విశ్లేషించారు. ఇది ఒక పద్ధతి. ఎం ఫిల్‌లో చేసిన ఏకాంశ వివేచనం వల్ల పిహెచ్‌డి లో విస్తృత వివేచనానికి తగిన శక్తియుక్తులు సామర్థ్యం కలుగుతాయనీ ఇది ఒక సమగ్రత్వానికీ, పరిణితికీ దారితీస్తుందని విశ్వసించవచ్చు. అయితే అన్నిశాఖలా సాహిత్యానికి ఇది కుదురుతుందని చెప్పలేం. ఒకేవ్యక్తి ఒకే అంశానికి సంబంధించి ఎంఫిల్‌కు పిహెచ్‌డికి పూనుకుంటే చాలినంత విషయం ఉంటుందా? అన్నది ఒక్కొసారి సందేహాస్పదం. కె బి లక్ష్మిగారు అత్రేయసినీగీతాల మీద ఎం.ఫిల్ పిహెచ్ డి చేశారు. అత్రేయ సినీగీతాలమీద ఎం ఫిల్ చేసి నాటకాదిరచనలన్నింటిని కలిపి పిహెచ్‌డి చేసినా బాగుండేదేమో! ఇక అట్లాగే వార్ల చిరంజీవి రచనలమీద మరొకరు ఎంఫిల్ పిహెచ్‌డి చేశారు. 'తెలుగుపూలు' చక్కని బాలలపద్యాలు, 'భాగ్యనగరం' నాటకం వార్లచిరంజీవి ప్రముఖ రచనలు కాగా మరో మూడు చిన్నరచనలున్నాయి. అవన్నీ సాధారణరచనలే. ఏదో ఒక దానికి పరిపోయేవే

తప్ప రెండింటికి చాలనివి. అట్లే తెలుగు కృషీవలుని జీవనంలోని జాతియాలు సామెతలు; తిరుమల తిరుపతి దేవస్థానం శాసనాలు అట్లాంటివే. ఈ అంశాలలో ఎం.ఫిల్ పుస్తకం అంతా పరోక్షంగా; కొంత ప్రత్యక్షంగా పిహెచ్ డి గ్రంథంలోకి రాకతప్పనిసరి పరిస్థితి ఏర్పడుతుంది. ఇది పునరుక్తే కాదా?

మరికొందరు తెలివైన విద్యార్థులుంటారు ఎం ఫిల్‌కు ప్రాచీన సాహిత్యం పిహెచ్ డీ కి ఆధునికం గ్రహించవచ్చు. లేదా నవలలమీద ఎం ఫిల్ చేస్తే జానపద సాహిత్యం మీద పిహెచ్ డి చేయవచ్చు. మొత్తం మీద రెండు భిన్నమైన అంశాలు తీసుకొంటారు ఈ డిగ్రీల ప్రయోజనం అంతా పదివే అవకాశం పొందడమే నమకొంటే ఈ విద్యార్థులకురెండు విభిన్నమైన అంశాలతో సన్నిహిత పరిచయం ఏర్పడుతుందని సంతోషించవచ్చు. తెలుగులో ప్రతివిమర్శపేరు మీద ఎం.ఫిల్ చేసిన అమృతశర్మగారు శ్రీకాకుళాంధ్రక్షేత్రమాహాత్మ్యల మీద డాక్టరేట్ చేశారు. గజ్జెలమల్లారెడ్డి రచనలమీద ఎం.ఫిల్ చేసిన పాద్దుటూరి ఎల్లారెడ్డిగారు ఏమాత్రం సంబంధంలేని తెలంగాణాయక్షగాన వాజ్మయం మీద పిహెచ్ డి చేశారు. రంగాజమ్మ భాషమీద ఎం.ఫిల్ చేసిన ముక్తేవి భారతిగారు చిలకమర్తి నవలలమీద పిహెచ్.డి చేశారు.

ఒకే అంశాన్ని ఎం.ఫిల్ నుండి కొనసాగింపుగా పిహెచ్ డి చేస్తున్నట్లయితే రెండు శీర్షికల్లో వస్తు విస్తృతి సూచనం విధిగా చేయడం సముచితం. అవశ్యకం. చాలా పరిశోధనగ్రంధాల అంశాలను గమనిస్తే ఈ పద్ధతి గోచరిస్తుంది. కాని కొంతమంది దీనిని పాటించని దృష్టాంతాలు కూడా లేకపోలేదు.

కొన్ని పరిశోధనాంశాలు ఎం ఫిల్ అవుతాయా? పిహెచ్ డి అవుతాయా అనేది తేల్చడం చాలా కష్టం. ఇందులో కాలప్రభావం పర్యవేక్షకుల మనఃస్థితి పాత్రవహిస్తుంది. ఒకటి రెండు దశాబ్దాల క్రితం వరకు పెద్ద పెద్ద అంశాలనుకొనేవిసైతం ఎం.ఫిల్ కు ఇచ్చేవారు. ఇటీవల పిహెచ్.డి అంశాలలో ఔదార్యం కనిపిస్తుంది. (ఒక అంశం ఎం ఫిల్ అయిన పిహెచ్ డి అయిన నష్టం ఏమీ వాటిల్లదు. డిగ్రీ ఏదైనొచక్కగా రాసి అందరి మన్ననలందుకొంటేనే తృప్తి) మహాభారతంలో ద్రౌపది కుంతి మాద్రి ఉత్తర గాంధారి లాంటి స్త్రీపాత్రల మీద విడివిడిగా ఎం ఫిల్, పిహెచ్ డిలు వచ్చాయి. అలాంటి పరిస్థితుల్లో 'మహాభారతంలో ప్రముఖ స్త్రీ పాత్ర చిత్రణ' పేరుతో ఎం ఫిల్ ఎలా చేస్తాం? ఈ అంశం రెండు మూడు పిహెచ్.డీల తో సమానం కాదా అని ప్రశ్నించుకోవచ్చు. కాని ఇది 1978లో అంటే రెండు దశాబ్దాలకు ముందు సైన పేర్కొన్న పాత్రలమీద విడివిడిగా పరిశోధనలు జరగకముందు వచ్చిందని గమనించాలి అమెరికన్ విశ్వవిద్యాలయాల్లో సమర్పించిన వ్యాసం పరీక్షలకు నచ్చకపోతే ఎం.ఫిల్ ఇస్తారట అంటే పెద్ద డిగ్రీ ఇచ్చే పరిస్థితుల్లో చిన్న డిగ్రీ ఇవ్వడమన్న మాట. భారతదేశంలో ఈ పద్ధతిలేదు. ఉంటే తెలుగులో పిహెచ్.డి సిద్ధాంత గ్రంథాలు చాలా వాటికి ఎం ఫిల్ ఇవ్వాల్సి

వచ్చేదేమో! అయితే కొన్ని ఎం ఫిల్ గ్రంథాలు పిహెచ్ డీ వచ్చినికి ఆర్హమైనస్థాయిలో రాయబడ్డవి. వై. రామకృష్ణారావు గారు 'ఆధునికాంధ్ర సాహిత్యంలో చైతన్య స్రవంతి' అనే అంశాన్ని ఎం.ఫిలకు గ్రహించి ఎంతో విజ్ఞతతో చక్కగా రాసి ప్రమరించారుకూడా. ఈ మధ్య ఎం.ఫిల్‌లో సీటు వచ్చిన విద్యార్థులు దాన్ని పూర్తిచేయకుండానే పిహెచ్.డీలోకి అదేఅంశంతో నేరుగా ప్రవేశిస్తున్న సందర్భాలు కూడా కనిపిస్తున్నాయి. వై రామకృష్ణారావు గారు తన గ్రంథాన్ని ఎం ఫిల్‌కు సమర్పించకుండా పిహెచ్ డిలో ఎట్లో అట్లా ప్రవేశం పొంది దాన్నే సమర్పించి ఉంటే డాక్టరయ్యేవాడు. కాని ఇది 1979నాటి మాట కావడంతో అలాంటి ఆలోచనలు రాలేదు. కాంప్రభావం, లొక్యాలు ఇంకా బలవని కాలం అనుకోవాలేమో! అట్లాగే మరికొన్ని పిహెచ్.డికి ఆర్హమైన ఎం.ఫిల్ వ్యాసాలు నాడు నేడు ఉండవచ్చు.

ఒక చేతితో మోయగలిగేది ఎం ఫిల్ రెండుచేతులతో మోసేది పిహెచ్.డి. సాధారణంగా 150-250 పుటలమధ్య ఎం ఫిల్ వ్యాసాలు వస్తున్నాయి. పిహెచ్ డి నాలుగువందల పుటలు దాటుతున్నాయి. పుటలు పరిశోధకుని శక్తి అనక్తులమీద పరిశోధనాంశం విస్తృతి మీద ఆధారపడి ఉంటాయి. 'నాగర్‌కర్నూల్ తాలూకా గ్రామాలు', అనే ఎం ఫిల్ పుస్తకంలో 700 పుటలు ఉంటే ఇరివెంటి కృష్ణమూర్తిగారి 'కవినమయాల' పిహెచ్.డి 176పుటల్లో (ఉపోద్ఘాతం 5,వ్యాసం 151, అనుబంధాలు20పుటలు) ఉంది. ఎం ఫిల్ 18నెలల లోపున ముగిస్తే పిహెచ్‌డి మూడు ఐదేళ్ళ మధ్యలో ముగుస్తుంది. స్వల్ప కాల పరిమితి ఎం.ఫిల్‌కు పిహెచ్.డికి ఉన్నతేడాలలో ఒకటి. ఈ విధంగా ఎం ఫిల్ పిహెచ్.డికి భూమికగా శిక్షణ ఇచ్చే వ్యవస్థారూపంగా అమల్లోకి వచ్చింది. మళ్ళీ ఇప్పుడు ఎం ఫిల్‌ను తొలగించాలన్న ఒక ఆలోచనకూడా తొంగిచూస్తుంది. ఎం.ఫిల్‌కులాగానే పిహెచ్.డికి సైతం ప్రవేశపరీక్ష పెట్టే పద్ధతికి కొన్నిచోట్ల సన్నాహాలు జరుగుతున్నాయి.

పరీక్షకులు

సిద్ధాంత గ్రంధరచనం ముగిసి విశ్వవిద్యాలయానికి సమర్పించాక ఈ పర్వం మొదలవుతుంది. పర్యవేక్షకుడు కొంతమంది పేర్లు సూచిస్తాడు. ఎం.ఫిల్ అయితే ఒకరికి పిహెచ్ డీ అయితే ముగ్గురికి పంపిస్తారు. గతంలో పరీక్షకులు తాము గ్రంథాన్ని చదివి నివేదిక రాసుకొని విశ్వవిద్యాలయానికి వచ్చి స్వయంగా విద్యార్థిని పరీక్షించేవారు. కొన్ని విషయాలు నివేదికలో పొందుపరచకుండా వ్యక్తిగతంగా చెప్పేవారు. విద్యార్థులు పవరించుకొనేవారు. సాధారణంగా తిరస్కరించడం అనేది ఉండదు. ఈ తిరస్కరించడమనేదే లేనప్పుడు పరీక్షకులకు ప్రథమశ్రేణి దారిభత్యాలు ఇచ్చి రప్పించడమెందుకు అని చాలా విశ్వవిద్యాలయాలు ఈ పద్ధతిని మానుకొన్నాయి.

సిద్ధాంత నిబంధనలకు పరీక్షకులుగా వ్యవహరించే పెద్దలు మొగమాటాలను విడిచిపెట్టాలి ప్రమాణాల విషయంలో ఉన్నతస్థాయి విషయంలో రాజీపడడం మానుకోవాలి ఈనాడు చాలావిశ్వవిద్యాలయాలు మౌఖిక పరీక్షలను (Viva-Voce) ఎత్తివేసాయి దీనికి వారు చూపుతున్న కారణం-చూస్తే అది మనకు గౌరవప్రదమయినది కానేకాదు ఈ దుర్లక్షణం తక్షణం తొలగించుకోవాలి. మేధావి వర్గంలో నిజాయితీనిద్రలేపాలి లేకపోతే పరిశోధన అంతా వట్టిబూటకం అని యావత్సమాజము తిరస్కరించే రోజొత్తరలోనే వస్తుంది ఈ ప్రమాదాన్ని వారించి ఉన్నత ప్రమాణాల పరిరక్షణకుమనం పునరంకితం కావాలి అని రాజీ ఎరుగని పరిశోధకులు ఆచార్య టి దొణప్ప గారు హెచ్చరించారు ఆమె శిష్యురాలిగా నేను వారికి పీహెచ్.డి మౌఖిక పరీక్షలకోసం రావడం మూలానా మొదటితరం ఆచార్యులు అందరికీ తెలిశారు. తెలుగుశాఖల్లో పునరుక్తులు నివారింపబడకపోయినా ఒకరకమైన సయోధ్య ఏర్పడింది ఇప్పుడు రాకపోకలు తగ్గిపోవడంతో ఏ విశ్వవిద్యాలయంలో ఎవరున్నారో, వారి అభిరుచులు వారి పరిశోధనలేమిటో తెలియనిస్థితి ఏర్పడింది. అసలు సీనియర్ ప్రొఫెసర్సే తెలియనపుడు ఇక తక్కినవారి సంగతి చెప్పాలా?

స్వయంగా వచ్చేపద్ధతి ఎత్తేయడంతో ఇప్పుడు ఇతర విశ్వవిద్యాలయాలవారు కేవలం నివేదిక పంపిస్తారు. మౌఖిక పరీక్షలో కొన్ని ప్రశ్నలడగమని సూచిస్తారు. స్థానిక విశ్వవిద్యాలయంలో తెలుగుశాఖ అధ్యక్షుడు, బోర్డ్ ఆఫ్ స్టడీస్ చైర్మన్ ఇంకా ఇద్దరుసభ్యులు కలిసి ఒక కమిటీగా ఏర్పడి ఈ మౌఖిక పరీక్ష తంతు నిర్వహిస్తారు. ఆ సమావేశంలో కూర్చొనేదాకా సభ్యులకు ఒక్కోసారి పరిశోధకుడు, పరిశోధనాంశం తెలియనిస్థితి ఉంటుంది అంటే చదివినవారు అడిగినా; అడిగేవారు చదివినా విద్యార్థి చిక్కుల్లో పడతాడన్న భావం ఏదైనా ఉందా అని లీలగా అనిపించకమానదు. ప్రశ్నలడిగే కమిటీ సభ్యులు తిరస్కరిస్తే డిగ్రీ ఆపేశక్తి ఈ కమిటీకి ఉందాలేదా అన్నది చర్చనీయాంశం

ఇక పరీక్షకులు తాము పరీక్షిస్తున్న గ్రంథానికి సంబంధించిన ఇతర పుస్తకాలను ఒక గంటసేపైనా తెప్పిస్తారా? అన్నది కూడా సంశయమే సాధారణంగారెండు పుటల నివేదిక రాస్తారు. పావుపేజి సిద్ధాంత గ్రంథం పేరు పర్యవేక్షక పరిశోధక విశ్వవిద్యాలయనామత్రయం ఆక్రమిస్తుంది. తర్వాత అధ్యాలయాలపేర్లనడ్డంగా రాయడం కొన్ని అక్షర దోషాలను మరికొన్ని వాక్యనిర్మాణ దోషాలను ఇంకోరెండు మూడు ఇతర అంశాలను పేర్కొని పరిశోధకునికి పర్యవేక్షకునికి అభినందనలు తెల్పడంతో ముగుస్తుంది. ఇది పరీక్షకులను తక్కువ పరచడం కాదు. ఇంకా సీరియస్‌నెస్ రావాలన్నదే. ఈ వేగమయజీవితంలో ఎప్పుడూ రకరకాలపనుల్లో తలమునకలుగా ఉండే పరీక్షకులు తమకు అవసరంలేని ఒక సిద్ధాంత గ్రంథాన్ని నాలుగయిదు గంటలపాటు ఎందుకోసం చదవాలి అని ప్రశ్నికూడా ఉత్పన్నం కాకమానదు.నిజమే పరీక్షించడం

ఒక గౌరవప్రదమైన అవకాశంగా భావిస్తున్నారే తప్పిస్తే అన్యంకాదు. విద్యార్థికి మరింతలోతుగా నిశితంగా పరిశీలించి నివేదికరాస్తే శ్రేయోదాయకం, ఉత్తేజదాయకం. పరీక్షకులకు పర్యవేక్షకులకు మధ్యనున్న స్నేహసంబంధాల వలన, మొహమాటాలవలన చాలా పరిశోధనలు గట్టెక్కుతున్నాయి పరీక్షకులు వ్యక్తిగత చర్చల్లో తమ అసంతృప్తిని స్పష్టంగా వెల్లడిస్తుంటారు కూడా

పరీక్షకులు పంపిన నివేదికలన్నీ పరీక్షల విభాగంలో బూజుకొట్టుకొని పోతుంటాయి 'కాన్ఫిడెన్షియల్' అని వాటిని దాచాల్సిన అవసరమేమిలేదు విద్యార్థులకు ప్రయోజనం సిద్ధించింది. ప్రతితెలుగు శాఖలో ఓ రెండు వందల పిహెచ్ డీలు మరోరెండు వందల ఎం ఫిల్ వ్యాసాలు వచ్చాయి. ఈ నివేదికలన్నింటిని కలిపి చక్కగా బైండింగ్ చేయించి తెలుగుశాఖల్లో భద్రపరచడం మంచిది ఔత్సాహికులెవరైనా ఉంటే వాటిని విశ్లేషించే అవకాశం కలుగుతుంది

ఇంకా ఎమేమో రాయాలన్న ఉబలాటం ఉంది కాని ఇప్పటికే సుదీర్ఘమైపోయింది ఏది ఏమైనా బలహీనతలని తొలగించుకుంటూ తెలుగు పరిశోధన ప్రగతి పథంలో సాగాలని అభిలషించడం మన ధర్మం. అందుకు కొంతలో కొంతైనా పాటు పడడం మన కర్తవ్యం తమసోమా జ్యోతిర్గమయ

-నిత్యానందరావు

అనుక్రమణిక

1.	కవిత్రయం	.....	1
2	శివకవులు	.....	14
3	తిక్కన యుగ కవులు	.....	16
4.	శ్రీనాథయుగ కవులు	.....	20
5.	తాళ్ళపాక కవులు	.....	27
6	ప్రబంధ యుగ కవులు	.....	32
7	దక్షిణాంధ్రయుగకవులు	.....	41
8	సంస్థానయుగ కవులు	.....	45
9	వేమన	.....	53
10	వీరబ్రహ్మం	... .	54
11	వాగ్గేయకారులు	.....	54
12.	విశిష్టవ్యక్తి వరంపర	.....	57-88
1	కందుకూరి వీరేశలింగం	.....	57
2	గురజాడ అప్పారావు	.....	59
3	శ్రీపాద కృష్ణమూర్తి శాస్త్రి	.....	61
4.	తిరుపతి వేంకటకవులు	.....	62
5.	వసురాయకవి	.....	63
6	వేటూరి ప్రభాకరశాస్త్రి	.....	63
7	పింగళి లక్ష్మీకాంతం	.....	63
8.	త్రిపురనేని రామస్వామి	.....	64
9.	వేంకట సార్వభౌమ్వరకవులు	.....	64
10.	ఉన్నవ లక్ష్మీనారాయణ	.....	65
11	నరసింహత్రయం	.....	66
	(పానుగంటి, చిలకమర్తి,మునిమాణిక్యం)		
12	రాయప్రోలు సుబ్బారావు	. ...	67

13. విశ్వనాథ సత్యనారాయణ 68
14. గుర్రం జాషువా 75
15. గుడిపాటి వెంకటచలం 77
16. అడివి బాపిరాజు 78
17. దేవులపల్లి కృష్ణశాస్త్రి 79
18. గోపీచంద్ 79
19. కొడవటిగంటి కుటుంబరావు 80
20. భావిశాస్త్రి 81
21. శ్రీశ్రీ 82
22. తుమ్మల సీతారామమూర్తి 83
23. జంధ్యాల పావయ్యశాస్త్రి 83
24. పుట్టపర్తి నారాయణాచార్యులు 84
25. బోయిభీమన్న 85
26. దాశరథి 85
27. వానమామలై సోదరులు 86
28. సి. నారాయణరెడ్డి 86
29. గుంటూరు శేషేంద్రశర్మ 88
13. సామూహిక కవిపరంపర 89-95
1. భావకవులు 89
2. చారిత్రక కావ్య కవులు 91
3. అభ్యుదయ కవులు 93
4. దిగంబర విప్లవ కవులు 95
14. తెలుగు వెలుగులు 96
15. ఆధునికాంధ్ర కవిత్వంలో వివిధాంశాలు 109
16. కొన్ని ఇతర కావ్యాలు-వచన కవితా సంకలనాలు 117
17. నవల 121
18. కథానిక 132
19 నాటకం 139

!0. జానపద విజ్ఞానం 145-163

1. గేయ పరిశీలనం 145

2. జానపద కథలు 152

3. సామెతలు-జాతీయాలు 154

4. గిరిజన విజ్ఞానం 156

5. కులవిజ్ఞానం 157

6. గ్రామదేవతలు ... 158

7. జాతరలు 159

8 పౌరాణికాలు 159

9 ప్రదర్శన కళలు 160

10. యక్షగానాలు 161

11. ఇతరాలు 162

21 వ్యాకరణం-భాష 164

22. ఛందస్సు-అలంకారశాస్త్రం 170

23. శాసనాలు-చరిత్ర-కైఫీయత్తులు 172

24. గ్రామ నామాలు 175

25 ఇండ్లపేర్లు-వ్యక్తులపేర్లు 178

26. పత్రికా రంగం 179

27 క్షేత్ర మాహాత్మ్యాలు 183

28. ఇతివృత్త పరిశీలనం 185

29. సినిమా పాటలు 188

30. పేరడి-అధిక్షేపం-కార్టూన్ 189

31. అవధానం 190

32. హరికథ(కు)లు 190

33. రామాయణ భారత సంబంధులు 191

34. విమర్శ 192

35. క్రైస్తవ సాహిత్యం 193

36. స్మృతి సాహిత్యం 194

37. కొన్ని వచన రచనలు 195
38. అనువాద వివేచనం 196
39. తెలుగులో వివిధాంశాలు 197
40. తులనాత్మక పరిశోధనలు 207-216
1. ఉస్మానియా విశ్వవిద్యాలయం హిందీ శాఖ 207
2. ఆంధ్ర విశ్వవిద్యాలయం హిందీ శాఖ..... 209
3. శ్రీవేంకటేశ్వర హిందీ శాఖ ... 215
4. హైదరాబాద్ (కేంద్రీయ) విశ్వవిద్యాలయం హిందీశాఖ.... 217
5. కేంద్రీయ హిందీ సంస్థ-ఆగ్రా 219
6. ఇతర హిందీ శాఖలు 220
7. తులనాత్మక అధ్యయన కేంద్రం-తెలుగువిశ్వవిద్యాలయం ... 222
41. LINGUISTICS
1. Osman a University Lingu st cs Department
2 భాషాభివృద్ధి పీఠం-తెలుగు విశ్వవిద్యాలయం
3 Centra Institute of Eng sh & Fore gn Languages Hyd.
4 Other Departments of Linguist cs
5. Abroad
నామసూచి
మరికొన్ని

1. కవిత్రయం

(కవిత్రయం రచనలపై మొత్తం - 155 పరిశోధన వ్యాసాలు వెలువడ్డాయి. మహాభారతంలో ప్రకృతి వర్ణనలు, శిల్పం మొదలైన అంశాల గురించి చేసిన పరిశోధనలను 'సాహిత్య సంబంధులు' గానుఁ కృత్తులు, ధ్వని, అలంకారాలు, క్రియలు మొదలైన వాటిని గురించి చేసిన పరిశోధనలను 'శాస్త్ర సంబంధులు' గానుఁ భీష్ముడు ద్రౌపది మొదలైన పాత్రలను గురించి చేసిన వాటిని 'పాత్రచిత్రణలు' గానూ ఇతర భాషలతో పోల్చి చూచిన వాటిని 'తులనాత్మక పరిశోధనలు' గాను భార తేతర కావ్యాలను 'ఇతర కావ్యాలు' గాను విభజించడం జరిగింది)

సంఖ్య	పరిశోధనాంశం	పరిశోధకుడు	పర్యవేక్షకుడు	సం	విశ్వ విద్యాలయం
	సాహిత్య సంబంధులు				
1	ప్రాఙ్నన్నయయుగము నన్నయభారతము	దివాకర్ల వేంకటావధానిఖండవల్లి లక్ష్మీరంజనం		1957	ఉస్మానియా★
2.	మహాభారతము-విజ్ఞానసర్వస్వము	ఎం. చంద్రశేఖరశర్మ	బి రామరాజు	1979	ఉస్మానియా★
3.	మహాభారతము ఉపాఖ్యానతత్త్వము	పి.వెంకటరాజా	కె.వి ఆర్ నరసింహం	1975	ఆంధ్ర★
4.	ఆంధ్రభారతము-ఔపదేశిక ప్రతిపత్తి	ఎన్ గోపాలకృష్ణమూర్తి	ఎస్ వి.బోగారావు	1980	ఆంధ్ర ★
5.	కవిత్రయమహాభారతములో వర్ణనలు ✓	వి వి శోభాసుందరి	టి.నిర్మల	1989	నాగార్జున★
6.	*ఆంధ్రమహాభారతములో ప్రకృతి వర్ణనలు	ఎమ్ రంగాచార్యులు	కె.గోపాలకృష్ణారావు	1979	ఉస్మానియా★

* కలవి ఎం.ఫిల్ గా, తక్కినవి పి హెచ్‌డిలు గా ; ★ కలవి ముద్రితాలుగా గమనించవలెను.

7.	ఆంధ్రమహాభారతము-ధర్మస్వరూపము	ఎ ఇందిరారాణి	జె.హేమలత	1983	శ్రీవేంకటేశ్వర
8.	ఆంధ్రమహాభారతము-ధర్మతత్వము	డి విద్యేశ్వరి	నాయని కృష్ణకుమారి	1996	ఉస్మానియా
9.	ఆంధ్రమహాభారతము-సూక్తి రత్నాకరము	జి సురేశ్‌బాబు	ఎల్ బి శంకర్రావు	1990	మద్రాసు★
10.	ఆంధ్రమహాభారతములో వరాలు-శాపాలు ఒకపరిశీలన	డి జయరామిరెడ్డి	కె సర్వోత్తమరావు	1990	శ్రీవేంకటేశ్వర★
11.	*ఆంధ్రమహాభారతంలో వర్ణాంతర వివాహాలు	జి హైమవతీదేవి	ఎస్ అక్కిరెడ్డి	1989	మద్రాసు
12.	*ఆంధ్రమహాభారతంలో స్నేహపూరిత విధానం	ఎం లలితకుమారి	బొడ్డువల్లి పురుషోత్తం	1990	నాగార్జున
13.	*భారతంలో అధిక్షేపం	వి ఉత్తన్న	ఎస్టీడీ చంద్రశేఖర్	1996	శ్రీవేంకటేశ్వర
14.	ఆంధ్రమహాభారతమునందలి వచనములలో కావ్యాంశములు	వి సత్యనారాయణ	ఎం కులశేఖరరావు	1987	ఉస్మానియా★
15.	నన్నయ అక్షర రమ్యత	వి.వి.ఎల్. నరసింహారావు	జి.ఎన్.రెడ్డి	1974	శ్రీవేంకటేశ్వర★
16.	*నన్నయ ప్రకృతి వర్ణనల పరిశీలన	వి.వి శోభాసుందరి	టి నిర్మల	1981	నాగార్జున
17.	నన్నయ సూక్తి నిధిత్వము	ఎస్. చంద్రమౌళిశర్మ	ఎస్. గంగప్ప	1988	నాగార్జున
18.	*నన్నయ భారతంలోఉపాఖ్యానాలు	ఎన్.నిర్మలాదేవి	ఎ.రాజేశ్వరశర్మ	1975	ఉస్మానియా
19.	*నన్నయ భారత రచనలో నాటకీయత	జె భారతి	జి వి.సుబ్రహ్మణ్యం	1994	హైదరాబాదు
20.	*నన్నయ నలోపాఖ్యాన విశిష్టత	వై.సుబ్బలక్ష్మి	కె.మలయవాసిని	1985	ఆంధ్ర

21.	*నన్నయ భారతం-ఉపదేశాంశం	ఎం.సావిత్రి	వి సీతాకళ్యాణి	1978	ఉస్మానియా
22.	*సభాపర్వం-పరిశీలన	వసంతలక్ష్మి	గంధం అప్పారావు	1977	మద్రాసు
23.	*నన్నయ సభాపర్వం-అనుశీలన	పి.సీతామహాలక్ష్మి	ఎం.సుబ్బారెడ్డి	1989	శ్రీ వేంకటేశ్వర
24.	*అరణ్యపర్వం-పరిశీలన	వి శేషగిరిరావు	గంధం అప్పారావు	1980	మద్రాసు
25.	ఎఱ్ఱన అరణ్యపర్వ శేషము	ఓగేటి అమృతరామశాస్త్రి	బి రామరాజు	1984	ఉస్మానియా★
26	తిక్కన కావ్యశిల్పం తత్త్వ దర్శనం	కె వి. రామకోటిశాస్త్రి	బి రామరాజు	1960	ఉస్మానియా★
27	తిక్కన భారత దర్శనం	ఎన్ రామకృష్ణమాచార్యులు	కె సుబ్బరామప్ప	1963	మైసూరు★
28.	తిక్కన భారతంలోని ఉపాఖ్యానాలు ఒక పరిశీలన	టి రామప్రసాదరెడ్డి	జె ప్రతాపరెడ్డి	1993	శ్రీవేంకటేశ్వర★
29.	*తిక్కన వచన ప్రయోగపరిశీలన (విరాటోద్యోగ పర్వములు)	వై జయచంద్ర	ఆర్ శ్రీహరి	1994	హైదరాబాదు
30.	*విరాటపర్వం-ఒక పరిశీలన	ఎం.గిరిజ	గంధం అప్పారావు	1978	మద్రాసు
31.	విరాటపర్వం-నాటకీయశిల్పం	జి.మంగమ్మ	టి కోటేశ్వరరావు	1982	శ్రీకృష్ణదేవరాయ★
32.	తిక్కన ఉద్యోగ పర్వపరామర్శ(ఎం.ఏ థీసిస్)	జి.సూర్యనారాయణ	పింగళి లక్ష్మీకాంతం	1936	ఆంధ్ర
33.	*తిక్కన ఉద్యోగపర్వం పరిశీలన	ఎన్ ఎస్ జయశ్రీ	గంధం అప్పారావు	1977	మద్రాసు

చూడుడు 1. క్రీ88

34.	*తిక్కన ఉద్యోగపర్వం-రాజనీతి	పి లలిత కుమారి	వి.సీతాకళ్యాణి	1979	ఉస్మానియా
35.	*భీష్మపర్వం-పరిశీలన	హెచ్.జి.హరి	గంధం అప్పారావు	1978	మద్రాసు
36.	*ద్రోణపర్వం-పరిశీలన	ఎ.మురళీధరరావు	గంధం అప్పారావు	1978	మద్రాసు
37.	*కర్ణపర్వం పరిశీలన	జి.సుగుణ	గంధం అప్పారావు	1979	మద్రాసు
38.	శాంతిపర్వం సమగ్రానుశీలనం	జి సాయిప్రసాదరావు	పి.రమణయ్య	1992	తెలుగు
39.	శాంతి పర్వము	సుబ్రహ్మణ్యం	డి చిన్నికృష్ణయ్య	1993	మద్రాసు
40.	*ఆశ్రమవాస పర్వం-అధ్యయనం	జి ఎస్ ప్రసాదరావు	గంధం అప్పారావు	1982	మద్రాసు

శాస్త్రసంబంధులు

41.	ఆంధ్రమహాభారతం ఛందఃశిల్పం	పాటిబండ మాధవశర్మ	దివాకర్ల వేంకటావధాని	1964	ఉస్మానియా★
42.	మహాభారతం ధ్వనిదర్శనం	ఎస్ రఘునాథశర్మ	కె.మహాదేవశాస్త్రి	1975	అనంతపురం★
43.	శ్రీమదాంధ్రమహాభారత శిల్ప కళాదర్శనం	ఎస్ సత్యనారాయణ	ఎల్ చక్రధరరావు	1984	ఆంధ్ర★
44.	ఆంధ్రమహాభారతంలో సంబోధనలు	ఎ శాంతకుమారి	ఎస్.ఆక్కిరెడ్డి	1989	మద్రాసు
45.	మహాభారతంలోని వ్యక్తినామాలు-భాషా సామాజిక పరిశీలన	వై సోమసుందరనాయుడు	కె సర్వోత్తమరావు	1990	శ్రీవేంకటేశ్వర
46.	భారతరాజనీతి పదకోశం	పి.ఓబులేసు	టి కోటేశ్వరరావు	1994	శ్రీకృష్ణదేవరాయ

47.	ఆంధ్రమహాభారతం అలంకార సమీక్ష	ఎస్ లక్ష్మీనరసింహారావు	ఎస్.రఘునాధశర్మ	1978	అనంతపురం★
48	మహాభారతం శైలీశాస్త్రము	చేరెడ్డి మస్తాన్‌రెడ్డి	బొడ్డపల్లి పురుషోత్తం	1986	నాగార్జున★
49.	ఆంధ్రభారతంలో కృత్తులు తద్ధితాలు	కె ఎ సింగరాచార్య	నాయని కృష్ణకుమారి	1985	ఉస్మానియా★
50.	కవిత్రయమహాభారతంలో రసనిర్ణయం	డి రామాంజనేయశర్మ	జి వి సుబ్రహ్మణ్యం	1994	హైదరాబాదు
51.	మహాభారతంలో కరుణరసం	జి హరిహరనాథ్	బి రామరాజు	1980	ఉస్మానియా★
52	*కవిత్రయమహాభారతము-హాస్యరసపోషణ	కె వి వి లక్ష్మి	ఏ రామచంద్ర	1987	మద్రాసు
53	*మహాభారతంలో రసాభాసము	టి జి కృష్ణారావు	వేదుల సుబ్రహ్మణ్యశాస్త్రి	1987	ఆంధ్ర
54	మహాభారతంలో విద్యావిధానం	ఆర్.మల్లేశుడు	జి నాగయ్య	1987	శ్రీ వేంకటేశ్వర
55.	*భారతకాలం నాటి విద్యావిధానం	ఎం.సరస్వతీదేవి	ఎస్. శమంతకమణి	1990	మద్రాసు
56.	*నన్నయ భారతం-సంస్కృతప్రయోగాలు	జి దామోదరనాయుడు	జి ఎన్ రెడ్డి	1977	శ్రీ వేంకటేశ్వర
57.	నన్నయ భారతం -పూర్వమీమాంస	సాళ్వకృష్ణమూర్తి	స్వతంత్రం	1986	మద్రాసు
58.	*నన్నయ అలంకారశిల్పం	ఎ.వెంకటరామిరెడ్డి	జి వి.సుబ్రహ్మణ్యం	1982	హైదరాబాదు
59.	నన్నయ భారతంలో ఉపమ	బి రుక్మిణి	సి.నారాయణరెడ్డి	1978	ఉస్మానియా★
60.	నన్నయ పదప్రయోగసిద్ధి	జి సీతమ్మ	కసిరెడ్డి వెంకటరెడ్డి	1992	ఉస్మానియా
51	*నన్నయ భారతంలో సంబోధనలు	ఎ శాంతకుమారి	ఎస్ అక్కిరెడ్డి	1982	మద్రాసు

62.	వన్నయ ప్రయోగాలు-వర్ణనాత్మక విశ్లేషణ (ఆంగ్లంలో)	కె.నాగభూషణరావు	భద్రిరాజు కృష్ణమూర్తి & కె.మహాదేవశాస్త్రి	1965	శ్రీవేంకటేశ్వర
63.	*ఎఱ్ఱన అరణ్యపర్వశేషము-నామవిజ్ఞానం	హెచ్.అనిందిత	పి.మనోజ	1983	మద్రాసు
64.	*ఎఱ్ఱన అరణ్యపర్వశేషము క్రియారూప విజ్ఞానం	ఎ.సరళ	పి.ఉమ	1983	మద్రాసు
65.	A study of Telugu compounds(Tikkana)	జాస్తి సూర్యనారాయణ	భద్రిరాజుకృష్ణమూర్తి & బి లక్ష్మీనారాయణరావు	1964	శ్రీవేంకటేశ్వర★
66.	తిక్కన క్రియారూప విజ్ఞానం	జి.సుబ్రహ్మణ్యం	కె.మహాదేవశాస్త్రి	1983	శ్రీ వేంకటేశ్వర
67.	తిక్కన నామరూపవిజ్ఞానం - వర్ణనాత్మక విశ్లేషణ	ఎం.సీత	కె మహాదేవశాస్త్రి	1980	శ్రీ వేంకటేశ్వర
68	*ఉద్యోగపర్వం - వాక్యాలయ	పి.ఎల్.ఎన్.ప్రసాద్	ముకురాల రామారెడ్డి	1981	ఉస్మానియా
69.	తిక్కనభారతం - రసపోషణ	ఎ.కమలాదేవి	పి.సుబ్రహ్మణ్యశాస్త్రి	1978	ఆంధ్ర★
70.	ఆంధ్రమహాభారతములో రసపోషణము	ఎల్లూరి శివారెడ్డి	పి.నారాయణరెడ్డి	1982	ఉస్మానియా★
71.	*తిక్కన పద్యరచనలో అర్థగుణాల ప్రాధాన్యం- ఒక పరిశీలన	ఎం.సుబ్రహ్మణ్య శర్మ	జి.వి.సుబ్రహ్మణ్యం	1989	హైదరాబాదు
	పాత్ర చిత్రణలు:				
72.	మహాభారతం-మానవ స్వభావ చిత్రణ	ఎ.వెంకటసుబ్బయ్య	దివాకర్ల వేంకటావధాని	1971	ఉస్మానియా★

73.	మహాభారతంలో స్త్రీ మనస్తత్వ చిత్రణ	ఎ.విజయలక్ష్మి	వేదుల సుబ్రహ్మణ్యశాస్త్రి	1997	ఆంధ్ర
74.	*మహాభారతం-ప్రముఖ స్త్రీ పాత్రచిత్రణ	జె. వెంకటరమణప్ప	ఎస్.రఘునాథశర్మ	1978	అనంతపురం★
75.	*నన్నయ భారతంలో ఆప్రధానస్త్రీపాత్రలు	పి.శశిరేఖ	వి.రామచంద్ర	1989	మద్రాసు
76.	*నన్నయభారతంలో ఆప్రధానపురుషపాత్రలు	ఎస్.సంధ్య	వి.రామచంద్ర	1985	మద్రాసు
77.	*మహాభాతతంలో సత్యవతి పాత్ర చిత్రణ	పి.యశోదేవి	జి.కృపాచారి	1991	నాగార్జున
78.	ఆంధ్రమహాభారతంలో భీష్మపాత్ర	పి.శేషగిరిరావు	గంధం అప్పారావు	1986	మద్రాసు
79.	కవిత్రయ భారతం -భీష్మునిపాత్ర	కె.అమ్మిరెడ్డి	కె. ఇనాక్	1996	శ్రీకృష్ణదేవరాయ
80.	కవిత్రయ భారతంలో ధృతరాష్ట్రుని వైవాహికజీవితం	జి.రామారావు	ఎస్.గంగప్ప	1984	నాగార్జున★
81.	*ఆంధ్రమహాభారతంలో ధృతరాష్ట్రుని పాత్ర పరిశీలన	డి.రంగారెడ్డి	జి.నాగయ్య	1989	శ్రీ వేంకటేశ్వర
82.	*కవిత్రయ భారతంలో గాంధారి	సి.హెచ్.కళావతి	టి.నిర్మల	1987	నాగార్జున
83.	*ఆంధ్రమహాభారతంలో విదురుడు	ఎం.శివరామప్రసాద్	గంధం అప్పారావు	1985	మద్రాసు
84.	ఆంధ్రమహాభారతము-విదురపాత్ర చిత్రణము	ఎస్.వెంకటేశులు	పి. ఉమ	1993	మద్రాసు
85.	*ఆంధ్రమహాభారతము-సంజయునిపాత్ర	ఎం.హేమలత	వి.రామచంద్ర	1986	మద్రాసు
86	*కవిత్రయ భారతములో కుంతీదేవి పాత్ర	ఎ.వీరాచారి	వి.రామచంద్ర	1987	మద్రాసు

